# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499





ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 3 | సంచిక : 94 | గురువారం 3-04 -2025 | పేజీలు : 12 | వెల-6




# గంటలో రిజిస్ట్రేషన్

2లో

**రోజంతా వేచి ఉండాల్సిన అవసరం లేదు**

**డాక్యుమెంట్ల రిజిస్ట్రేషన్‌కు స్లాట్ బుకింగ్**

**ప్రయోగాత్మకంగా జిల్లా కేంద్రంలో రేపటి నుంచి అమలు**

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రిజిస్ట్రేషన్ శాఖలో అనేక మార్పులు చేస్తోంది. పాతకాలం నాటి విధానాలకు చెల్లుచీటీ ఇస్తోంది. ఆస్తుల రిజిస్ట్రేషన్ కోసం క్రయవిక్రయదారులు కార్యాలయాల వద్ద పడిగాపులు పడకుండా వెసులుబాటు ఉన్న సమయంలో వెళ్లి గంట వ్యవధిలో పనిచేసుకొని తిరిగి వచ్చే విధంగా స్లాట్ సిస్టంను అమల్లోకి తీసుకొస్తోంది. తొలుత ఏప్రిల్ 1 నుంచి అని





# ఎన్నాళ్లీ నిరీక్షణ!

2లో

గతంలో టీడీపీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన టిడ్కో గృహ సముదాయాలు నేడు అసౌకర్యాల చెరలో చిక్కుకుపోయాయి. వైసీపీ ప్రభుత్వం ఈ భవనాలకు రంగులు అయితే మార్చిందిగానీ నివాస గృహాల యజమానులకు అవసరమైన కనీస సౌకర్యాలపై దృష్టి సారించకపోవడంతో ప్రస్తుతం ఆయా టిడ్కో గృహాల్లో నివశిస్తున్న నివాసితులు నిరంతరం కష్టాలతోనే జీవనం గడుపుతున్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా పరిధిలో అమలాపురంలో 2017లో టిడ్కో గృహాల సముదాయానికి అప్పటి సీఎం చంద్రబాబు శ్రీకారం చుట్టారు. అయితే నిర్మాణంలో జాప్యం వల్ల లబ్ధిదారులు ఎంపికైనప్పటికీ వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత వాటిని లబ్ధిదారులకైతే అందించారుగానీ అక్కడ కనీస సౌకర్యాల కల్పన చేపట్టలేదు. అమలాపురం పట్టణానికి తొమ్మిది కిలోమీటర్ల దూరంలో ఉన్న అల్లవరం మండలం బోడసకుర్రు శివారు దేవర్లంక బ్లోఅవుట్ సైట్ సమీపాన 2017లో 1632 టిడ్కో గృహాలను నిర్మించి వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత

**బొమ్మూరులోని టిడ్కో గృహ సముదాయం**

**ప్రభుత్వమొస్తే కష్టాలు తీర్చేస్తామని ఎన్నికల హామీ**


**వచ్చి పది నెలలు దాటినా అడుగు ముందుకు పడని వైనం**

**జూన్ 12 నాటికి ఇళ్లు అప్పగించాలని తాజా లక్ష్యం**

**మౌలిక సదుపాయాలు లేకుండా ఎలా ఉండేదని లబ్ధిదారుల ప్రశ్న**

**ఉన్న ఫ్లాట్లూ అస్తవ్యస్తం.. తాగునీరే లేని దుస్థితి**

**నేడు విజయవాడలో రాష్ట్రస్థాయి టిడ్కో సమావేశం**



# 'ఆసరా'కు నిరీక్షణ

2లో

**- మూడేళ్లుగా కొత్త పెన్షన్ల మంజూరు లేదు**

**- వేల సంఖ్యలో దరఖాస్తుల పెండింగ్**

ఆసరా పెన్షన్ల కోసం అర్హులైన లబ్ధిదారులు కళ్లలో వత్తులు వేసుకుని నిరీక్షిస్తున్నారు. 2022 జూలై నుంచి ఆసరా పెన్షన్ల సైట్ ఓపెన్ చేయక పోవడంతో అర్హులైన అనేక మంది మున్సిపాలిటీలు, తహసీల్దార్ కార్యాలయాలు,



2లో

# సీబీజీ ప్లాంట్లతో వలసలకు చెక్

రాష్ట్రంలో ఐదేళ్ల కాలంలో 20 లక్షల మందికి ఉద్యోగాల కల్పనే తన ఏకైక లక్ష్యమని, అందుకోసం అధికారంలోకి వచ్చిన తొలిరోజు నుంచే కృషి ప్రారంభించానని రాష్ట్ర మానవ వనరులశాఖ, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ చెప్పారు. గడిచిన ఎనిమిది మాసాల కాలంలో రాష్ట్రానికి రూ. 8 లక్షల కోట్ల పెట్టుబడులు, తద్వారా 5 లక్షల ఉద్యోగాల కల్పనకు సంబంధించి ఒప్పందాలు వివిధ సంస్థలతో జరిగాయన్నారు. ప్రకాశం జిల్లా కనిగిరి నియోజకవర్గంలోని పీసీపల్లి మండలం దివాకరపల్లి వద్ద రిలయన్స్ సంస్థ ఏర్పాటు చేస్తున్న ఇంటిగ్రేటెడ్ కంప్రెస్డ్ బయోగ్యాస(సీబీజీ) ప్లాంట్‌కు బుధవారం మంత్రి లోకేశ్ శంకుస్థాపన చేశారు. అనంతరం జరిగిన సభలో ఆయన మాట్లాడారు. "యువగళం పాదయాత్రలో

**కనిగిరిని ఆ ప్లాంట్ల హబ్‌గా మారుస్తాం**

**రాష్ట్రంలో 65 వేల కోట్లతో 500 ప్లాంట్లు**

**వాటి ద్వారా 2.50 లక్షల మందికి ఉద్యోగాలు**

**మొత్తం 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యం**

**వైసీపీ పాలనలో పరిశ్రమలను వెళ్లగొట్టారు**


**అభివృద్ధిపై ఇప్పటికీ తప్పుడు ప్రచారం చేస్తున్నారు**

**మానుకోకపోతే రెడ్ బుక్‌లోకి ఎక్కిస్తా: లోకేశ్**

**రిలయన్స్ సీబీజీ ప్లాంట్‌కు భూమిపూజ**

# సీఎం చంద్రబాబు చిత్ర కళ

ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు సోషల్ మీడియాలో ఆసక్తికర వీడియో పంచుకున్నారు. అమరావతి కాన్సెప్ట్ తో ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చిత్ర పటానికి చంద్రబాబు రంగులు అద్దడం ఆ వీడియోలో చూడొచ్చు. " ఇవాళ పెయింటింగ్ వేసేందుకు ప్రయత్నించాను. కళకు ఎంతో ఓపిక కావాలి. వారి ఊహలను ఎంతో అందంగా చిత్రీకరించి జీవం పోసే కళాకారుల పట్ల నాకు అమిత గౌరవం ఉంది" అని చంద్రబాబు పేర్కొన్నారు.



**ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేర్చుతాం**

**సీబీజీ ప్లాంట్ నాంది మాత్రమే..**

2లో

**ఒంగోలు మహానాడుతో పార్టీకి ఊపు**

**జిల్లాలో యువగళం ఓ ప్రభంజనం**

**ఎదురుగాలిలోనూ నలుగురిని గెలిపించిన చరిత్ర జిల్లాది**

**ప్రభుత్వ ప్రాజెక్టుల ప్రాధాన్యతలో వెలిగొండ**

**కనిగిరిలో ట్రిపుల్ ఐటీ.. ఆగస్టులో రైల్వే లైను ప్రారంభం**

**పశ్చిమప్రాంతంలో భారీగా బయోగ్యాస్ ప్లాంట్లు**

**మంత్రులు రవి, స్వామిలకు ప్రశంసలు**

**జిల్లాపై ప్రత్యేక అభిమానాన్ని ప్రదర్శించిన లోకేష్**

**ఘనంగా రిలయన్స్ సీబీజీ ప్లాంట్‌కు భూమిపూజ**

**కొండ ప్రాంతానికి తరలివచ్చిన జనసందోహం**

# ప్రకాశం నాకు ప్రత్యేకం



# ప్రకాశం నాకు ప్రత్యేకం

కనిగిరి నియోజకవర్గంలో బుధవారం పండుగ వాతావరణం నెలకొంది. పీసీపల్లి మండలం దివాకరపల్లి వద్ద రిలయన్స్ సంస్థ ఏర్పాటు చేయనున్న ఇంటిగ్రేటెడ్ కంప్రెస్డ్ బయోగ్యాస్(సీబీజీ) ప్లాంట్‌కు మంత్రి లోకేష్ శంకుస్థాపన చేశారు. ఆ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ జిల్లా అభివృద్ధికి సంబంధించి యువగళం పాదయాత్రలో తాను ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేర్చుతామని స్పష్టం చేశారు. తెలుగుదేశం పార్టీకి వ్యతిరేక గాలిలో కూడా నలుగురు ఎమ్మెల్యేలను ఈ జిల్లాలో గెలిపించారని గుర్తుచేశారు. 2020-22లో ఒంగోలులో జరిగిన మహానాడు రాష్ట్ర రాజకీయ మలుపునకు నాంది అయిందని తెలిపారు. ఆ తర్వాత యువగళం పాదయాత్ర ఒక ప్రభంజనంలా నిర్వహించి జిల్లా ప్రజలు పార్టీకి మరింత ఉత్సాహాన్ని తెచ్చారన్నారు. గత ఎన్నికల్లో పది స్థానాల్లో టీడీపీ అభ్యర్థులను గెలిపించి మంచి విజయాన్ని ఇచ్చారని పేర్కొన్నారు. ఇవేమీ తాను మర్చిపోనని అందుకే గతంలో ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేర్చేందుకు పలికామన్నారు. ఈ బయోగ్యాస్ ప్లాంట్ నిర్మాణానికి తోడ్పాటు ఇచ్చిన ఎమ్మెల్యే ఉగ్ర మరో 50వేల ఎకరాల భూమిని కౌలుకు ఇచ్చేందుకు సిద్ధమని ప్రకటించినందున మరో 50 ప్లాంట్లు కనిగిరి నియోజకవర్గంలో ఏర్పాటు చేస్తామని ప్రకటించారు.

**వెలిగొండను పూర్తిచేస్తాం**

ప్రకాశం, అనంతపురం, కడప జిల్లాల్లో ఐదు లక్షల ఎకరాల బీడు భూములను పారిశ్రామికంగా వినియో గంలోకి తేవాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు లోకేష్ తెలిపారు. సభికుల నుంచి వెలిగొండ నినాదాలు రావడంతో ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తున్న ప్రాజెక్టుల్లో వెలిగొండ ఉన్నదన్నారు. దాన్ని కచ్చితంగా పూర్తిచేస్తామన్నారు. ఎమ్మెల్యే ఉగ్ర అడగటంతో కనిగిరి నుంచి పామూరు వరకు రైల్వేలైన్ నిర్మాణ పనుల కోసం ప్రభుత్వం నుంచి ఇవ్వాల్సిన రూ.12.30 కోట్లు ఈ నెలలో విడుదల చేస్తున్నారని తెలిపారు. ఆగస్టు నాటికి పనులు పూర్తిచేసి రైల్వేలైన్‌ను ప్రారంభిస్తామని స్పష్టం చేశారు. డాక్టర్ ఉగ్ర అడిగిన ప్రకారం కనిగిరి నియోజకవర్గంలో ట్రిపుల్‌ఐటీ నిర్మాణానికి త్వరలో శంకుస్థాపన చేస్తానని ప్రకటించారు. యువగళం పాదయాత్రలో జిల్లాలోని అన్ని ప్రాంతాల్లో ఇచ్చిన హామీల జాబితా తన వద్ద ఉందన్న ఆయన.. ఒకదాని వెంట ఒకటి అన్నింటినీ అమలు చేసి ఉమ్మడి ప్రకాశం జిల్లా ప్రజల రుణం తీర్చుకుంటానని ప్రకటించారు.

**నాయకులపైన ప్రేమానురాగాలు** జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, శ్రేణుల పట్ల మంత్రి లోకేష్ ప్రేమానురాగాలు ప్రదర్శించారు. అటు హెలిప్యాడ్ వద్ద, ఇటు బహిరంగసభ వేదిక వద్ద డాక్టర్ ఉగ్రనరసింహారెడ్డి పలుమార్లు ఆలింగనం చేసుకొని ఆయన పట్ల ఉన్న అభిమానాన్ని బహిరంగపర్చారు. డాక్టర్ ఉగ్ర కుటుంబ సభ్యులతో కూడా ప్రత్యేకంగా కొంతసేపు ముచ్చటించారు. మంత్రులు గొట్టిపాటి రవికుమార్‌ను 'పవర్' మంత్రి అంటూ కొనియాడారు. మనకందరికీ స్వామిలాంటి వారు మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి అని కితాబిచ్చారు. ఇక హెలిప్యాడ్ నుంచి వేదిక వద్దకు వాహనంలో వెళ్లాల్సి ఉన్నా కాలినడకనే వెళ్లడం, రావడం చేసిన లోకేష్ మధ్యలో ఉన్న నాయకులు, కార్యకర్తలు, ప్రజలను పలకరించేందుకు ఆసక్తి చూపారు. కరచాలనం కూడా చేశారు.

కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖుల్లో రిలయన్స్ సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ప్రసాద్, సీఈవో త్రిపాఠి, రెండు తెలుగు రాష్ట్రాల బాధ్యతలు చూసే మాధవరావులకు ప్రాధాన్యం ఇచ్చి నాయకులందరికీ పరిచయం చేశారు. మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్యను ప్రత్యేకంగా ఆలింగనం చేసుకొని గౌరవించారు. మరో ఇద్దరు చైర్మన్లు అయిన బాలాజీ, దినకర్‌లు పాల్గొన్నారు. ఎమ్మెల్సీ శ్రీకాంత్‌ను అరే అంటూ పలకరించడం విశేషం. కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యేలు అశోక్‌రెడ్డి, బీఎన్ విజయ్‌కుమార్, కొండయ్య, నాగేశ్వరరావు, పార్టీ ఇన్‌చార్జిలు ఎరిక్షన్‌బాబు, గొట్టిపాటి లక్ష్మి, మాజీ ఎమ్మెల్యే గరటయ్య, మాజీ ఎంపీపీ వీరయ్య తదితరులను పేరుపేరునా పలుకరించారు. కనిగిరి ఎమ్మెల్యే ఉగ్ర పరిచయం చేయగా ఆ నియోజకవర్గంలోని నాయకులందరికీ కరచాలనం చేసి పలుకరించారు.

**వలసల నివారణకు పాదయాత్రలోనే నిర?యం**

యువగళంలో భాగంగా కనిగిరి నియోజకవర్గంలో పర్యటించినప్పుడే ప్రజల వలసల నివారణకు అనువైన అభివృద్ధి కార్యక్రమాలు అమలుచేయాలని నిర?యించుకున్నట్లు లోకేష్ తెలిపారు. ప్రతిరోజూ పాదయాత్ర ముగిసిన తర్వాత ముఖ్య నాయకులందరం సమీక్ష చేసుకుంటామని... ఆ సందర్భంగా డాక్టర్ ఉగ్ర నియోజకవర్గ దుస్థితిని, ప్రజల వలసల గురించి ఆవేదన వ్యక్తం చేశారని తెలిపారు. రిలయన్స్ సంస్థతో బయోగ్యాస్ ప్లాంట్‌పై ఒప్పందం జరగ్గానే మంత్రి రవికుమార్ నేను మాట్లాడుకొని కనిగిరికి ప్రాధాన్యత ఇవ్వాలని నిర?యించుకున్నట్లు తెలిపారు.

**కొండ ప్రాంతంలో భారీ సభ** అది మారుమూల కొండ ప్రాంతం. కనీసం మేతకోసం పశువులు కూడా సంచరించడం అరుదు. రోడ్డుమార్గం కూడా లేని అలాంటి ప్రాంతంలో రిలయన్స్ సంస్థ బయోగ్యాస్ ప్లాంట్ ఏర్పాటుకు భూమిని ప్రభుత్వం కేటాయించింది. అక్కడ భూమిని చదును చేసే బాధ్యత రిలయన్స్ సంస్థది. రహదారి, విద్యుత్, నీటి సౌకర్యం కల్పించడం ప్రభుత్వం బాధ్యత. అలాంటి ప్రాంతంలో శంకుస్థాపన కార్యక్రమానికి వారం క్రితం నిర?యం జరిగింది. బుధవారానికి ఆ ప్రాంతం మొత్తం వేలమందితో కళకళలాడింది.

అందరినీ సమన్వయం చేసుకొని కార్యక్రమం ప్రాధాన్యతను వివరించి జనాన్ని కదిలించడంలో ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర సఫలీకృతులు కావడం వలనే అది జరిగింది. మంత్రి లోకేష్ ఉదయం 9.30కు వస్తాను 12 గంటలకు తిరిగి వెళ్తానని ఎమ్మెల్యే ఉగ్రకు తొలుత చెప్పారు. ఉదయం 9.52 గంటలకు లోకేష్ అక్కడకు రాగా 9 గంటలకే 12వేల మందికిపైగా ప్రజలు చేరారు. 11 గంటలకు సభ ప్రారంభమయ్యే సమయానికి ఆవరణలోనూ, బయట కలిపి 18 నుంచి 19 వేల మంది ఉన్నట్లు నిఘా విభాగం నిర్ధారించారు. ఆ జన సందోహాన్ని గమనించిన లోకేష్ అమితోత్సాహంతో ఉగ్రను ఒకటికి పదిసార్లు అభినందించారు. ఇదంతా జరగటానికి కారణం కనిగిరి ప్రాంతానికి ఒక పరిశ్రమ రావ డమే. అత్యధికంగా పీసీపల్లి మండల వాసులు ప్రతి గ్రామం నుంచి తరలిరాగా నియోజకవర్గంలోని ఇతర ప్రాంతాల నుంచి ప్రజలు రావడం విశేషం

# ఎన్నాళ్లీ నిరీక్షణ.!

వాటిని లబ్ధిదారులకు 1576 గృహాలను అందించారు. వాటిలో ఇంకా 56 గృహాల ను అర్హులకు అందించాల్సి ఉంది. అయితే ప్రస్తుతం 550 కుటుంబాలు మాత్రమే నివాసం ఉంటుండగా వెయ్యికి పైగా గృహాలు తాళాలు వేసుకుని వెళ్లిపోయారు. ఇక సెకండ్ ఫేజ్‌లో 962 ఇళ్లు నిర్మించాల్సి ఉన్నప్పటికీ ఆ ప్రతిపాదనను ప్రభుత్వం దాదాపు విరమించుకున్నట్టే. ఇక్కడ మంచినీటి సమస్యతో డ్రైనేజీ సమస్య ఉంది. తాగునీరు లేకపోవడంతో అక్కడ నివాసం ఉండేందుకు ఎవరూ వెళ్లడం లేదు. పదిరోజులకోసారి బోడసకుర్రు టిడ్కో గృహాలకు మున్సిపల్ వాటరు ట్యాంకరు ద్వారా నీళ్లు పంపిస్తున్నా రు. జనసేన నుంచి ఒక ట్యాంకరు ద్వారా నీళ్లు అందిస్తున్నారు. ప్రస్తుతం ఉంటున్న వారికి టిడ్కో గృహాల వద్దే రేషన్‌ను తీసుకునే సదుపాయం కల్పించినా పెన్షన్లు మాత్రం అమలాపురం పట్టణంలో వారి వారి వార్డులకు వెళ్లి 1వ తేదీన తీసుకోవాల్సిందే.

**కొవ్వూరులో అసౌకర్యాల చెరలో టిడ్కో ఇళ్లు**

గతంలో టీడీపీ ప్రభుత్వం చేపట్టిన టిడ్కో గృహాలు ఇప్పటికీ లబ్ధిదారులకు అందని ద్రాక్షగానే ఉన్నాయి. మెరుగైన వసతులతో ఈ గృహా ల నిర్మాణం దాదాపు పూర్తయినప్పటికీ త ర్వాత అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం కక్షసాధింపుగా వాటిని పక్కనపెట్టేసింది. దీంతో ఆ భవనాల చుట్టూ పిచ్చి మొక్కలు మొలిచి అధ్వానంగా మారింది. కొవ్వూరు మునిసిపాలిటీ పరిధిలోని పెదతాళ్లపుంతలోని ఎన్టీఆర్ నగర్‌లో 2018లో రూ.31.27 కోట్ల వ్యయంతో 480 గృహాల నిర్మాణం చేపట్టారు. వాటిలో 300 చదర పు అడుగుల సింగిల్ బెడ్‌రూమ్ గృహాలు 240, 430 చదరపు అడుగుల డబుల్ బెడ్‌రూమ్ గృహాలు 240 నిర్మాణం చేపట్టారు. టీడీపీ ప్రభుత్వ హయాంలోనే దాదాపు గృహ నిర్మాణాలు పూర్తికాగా, తాగునీరు, రోడ్లు, విద్యుత్, డ్రైనేజీల నిర్మాణం జరగా ల్సి ఉంది. ఇటీవల అసెంబ్లీ సమావేశాల్లో కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరా వు ఈ విషయాన్ని ప్రస్తావిస్తూ లబ్ధిదారు లు ఇళ్లలోకి వెళ్లకుండానే బ్యాంకు వాయిదాలు కట్టుకోవాల్సిన వస్తోందన్నారు. తక్ష ణం వాటిని లబ్ధిదారులు అప్పగించాలని కోరారు. కాగా కొవ్వూరు మునిసిపల్ కమిషనర్ టి.నాగేంద్రకుమార్ మాట్లాడుతూ జూన్ 12 నాటికి మౌలిక సదుపాయాలు కల్పించి లబ్ధిదారులకు అప్పగిస్తామన్నారు.

**కాకినాడలోనూ అంతే..**

కాకినాడ పర్లోవపేటలో టిడ్కో గృహ సము దాయం ఉంది. ఇక్కడ తొలిఫేజ్‌లో 1152ఇళ్లు నిర్మించగా వాటిని లబ్ధిదారులకు అప్పగించా రు. రెండో ఫేజ్‌లో 800 ఫ్లాట్లు నిర్మించగా లబ్ధిదారులకు అందించలేదు. టీడీపీ ప్రభుత్వ హయాంలో వీటి నిర్మాణం జరిగినా ఆ తర్వా త అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం వీటిపట్ల పూర్తి నిర్లక్ష్యం వహించింది. దీంతో ఇప్పటివరకు తాగునీటి పైప్‌లైన్లు, అంతర్గత రోడ్లు, డ్రెయిన్లు వంటి సదుపాయాలు పూర్తి స్థాయిలో కల్పించలేదు. ఈ సముదాయం లోని వాటర్ సంప్ పరిసరాలు అపరిశుభ్రంగా మారగా, సీవేజ్ వాటర్ డ్రెయిన్ దెబ్బ తింది. ఇక ఏ వస్తువు కావాలన్నా దూర ప్రాంతానికి వెళ్లి తెచ్చుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. దీనికితోడు మహిళా మార్ట్ భవనం నిర్మాణం మధ్యలో నిలిచిపోయింది.

**వాలుతిమ్మాపురంలో ఎదురుచూపులే..**

పెద్దాపురం వాలుతిమ్మాపురంలో నిర్మించిన టిడ్కో భవనాలు రెండో విడత కోసం లబ్ధిదారులు ఎదురు చూస్తున్నారు. మొదటి విడతలో 1724 ఇళ్లను అప్పట్లో టీడీపీ ప్రభుత్వం లబ్ధిదారులకు అందించింది. రెండో విడతలో 1672 ఇళ్లను నిర్మించింది. ఈలోపు వైసీపీ ప్రభుత్వం రావడంతో టిడ్కో ఇళ్లను పట్టించుకోలేదు. దీంతో రెండో విడతలో నిర్మించిన టిడ్కో ఇళ్లలో మౌలిక సదుపాయాల కల్పనపై అధికారులు దృష్టి సారించలేదు. 500 ఇళ్లకు వైరింగ్ చేయాల్సి ఉంది.

**నిడదవోలులో మోక్షం ఎప్పుడో..**

అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం నిడదవోలు పట్టణంలోని తీరుగూడెంలో 1152 మంది లబ్ధిదారులను ఎంపిక చేసి టిడ్కో గృహాల నిర్మాణం చేపట్టింది. తుది దశలో ఉండగా ఎన్నికలు రావడం, తర్వాత వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ఈ ప్రాజెక్టు మూలనపడింది. వైసీపీ ఐదేళ్లూ పట్టించుకోకపోవడంతో ఒక్క అడుగూ ముందుకు పడలేదు. తిరిగి చంద్రబాబు సీఎం అయితే తమకు ఇళ్లు దక్కుతాయని లబ్ధిదారులు ఎదురుచూశారు. కొత్త ప్రభుత్వం వచ్చి పది నెలలైనా ఇళ్ల నిర్మాణం పూర్తి చేయడం, మౌలిక సదుపాయాల విషయంలో ఎలాంటి ప్రగతి లేదు. దీంతో లబ్ధిదారులంతా తీవ్ర నిరుత్సాహంలో ఉన్నారు.

**బొమ్మూరులో బాగు ఏదీ**

రాజమహేంద్రవరం సిటీ, రూరల్ ప్రాం తాల్లో 2014-19 మధ్య పేదవాని సొంతింటి కలను నిజంచేస్తూ బొమ్మూరులో అప్పటి సీఎం చంద్రబాబు ప్రభుత్వం టిడ్కో గృహాల నిర్మాణాలను చేపట్టి 99 శాతం పూర్తి చేసింది. తర్వాత అధికారంలోకి వచ్చిన వైసీపీ ఈ గృహాలకు కనీస మౌలిక సదుపాయాలు కల్పించి లబ్ధిదారులకు అందించలేకపోయింది. దాంతో ఐదేళ్ల పాటు 6,304 మంది లబ్ధిదారులు టిడ్కో గృహాల కోసం ఎదురుచూశారు. రిజిస్ట్రేషన్లు పూర్తి చేసుకున్న వరకైనా తమ ఇళ్లను అప్పగించాలని వేడుకుంటూనే ఉన్నారు. చివర్లో మాత్రం వైసీపీ రంగులు ఆ భవనాలకు వేసి హడావుడి చేసింది. కానీ ఎలాంటి మౌలిక వసతులు కల్పించలేదు. ఈలోపు ప్రభుత్వం మారింది. చంద్రబాబు సీఎం అయ్యారు. తమ కష్టాలు తొలగినట్టేనని లబ్ధిదారులు సంతోషపడ్డారు. కానీ అధికారంలోకి పది నెలలు కావొస్తున్నా ఇప్పటికీ అప్పగించలేదు. మౌలిక సదుపాయా లను పూర్తిస్థాయిలో ఏర్పాటుచేయలేదు. ప్రస్తు తం బొమ్మూరులో ఉన్న టిడ్కో ఇళ్లలో సెప్టిక్ ట్యాంకుల కనెక్టింగ్ చేయాల్సి ఉంది. అలానే తొర్రేడులో ఉన్న టిడ్కో గృహాల వద్ద రహదారులు డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపర్చాల్సి ఉంది

# సీబీజీ ప్లాంట్లతో వలసలకు చెక్

భాగంగా జి.డి.నెల్లూరు నియోజకవర్గంలోని ఓ గ్రామం వద్ద రోడ్డుపక్కన బొండాలు అమ్ముతున్న మహిళ సమస్యలను విన్నాను. తాగుబోతు భర్త చనిపోతే బొండాలు వేసి అమ్ముతూ ఇద్దరు బిడ్డలను చదివిస్తోంది. తన బిడ్డల లాంటి వారికి ఉద్యోగాలు కల్పించాలని కోరింది. యువతకు ఉద్యోగాల కల్పనపై దృష్టిపెట్టాలని ఆ రోజే నిర?యించుకున్నాను. ఎన్నికల మేనిఫెస్టోలో 20 లక్షల ఉద్యోగాల కల్పన ప్రధానాంశంగా పెట్టాలని చంద్రబాబును కోరాను. ప్రభుత్వం ఏర్పడిన తొలిరోజు నుంచే ఉద్యోగాల కల్పన కోసం పని ప్రారంభించాను. పెట్టుబడుల కోసం అనేక ప్రాంతాలకు వెళ్లాను.

**రిలయన్స్ చూపు రాష్ట్రం వైపు** ధీరూభాయ్ అంబానీ కాలం నుంచి సీఎం చంద్రబాబుకు మంచి సంబంధాలు ఉన్నాయి. ఆ కారణంతోనే రాష్ట్రం వైపు రిలయన్స్ సంస్థ చూస్తోంది. ఈక్రమంలోనే సీబీజీ ప్లాంట్ల ఏర్పాటు ద్వారా భారీగా పెట్టుబడులు పెట్టేందుకు ఆ సంస్థ ముందుకు వచ్చింది. వారి సూచన ప్రకారం రాష్ట్రంలో నూతన ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ (ఐస్) పాలసీ తీసుకువచ్చాం. రూ. 65 వేల కోట్ల పెట్టుబడులతో 500 సీబీజీ ప్లాంట్ల ఏర్పాటుకు రిలయన్స్ ఒప్పందం చేసుకుంది. వీటి ద్వారా 2.50 లక్షల ఉద్యోగాలు వస్తాయి. ప్లాంట్లు ఏర్పాటు చేసే ప్రాంతంలో బీడు భూములను వారికి లీజుకు ఇస్తే ప్రభుత్వ భూములకు రూ. 15 వేలు, ప్రైవేటు భూములకు రూ. 30 వేలు కౌలు చెల్లించి సైపర్ గడ్డి పెంచుతారు. దాని ద్వారా గ్యాస్ ఉత్పత్తి చేస్తారు. రైతులు గడ్డి పెంచి ఇస్తే వారు కొనుగోలు చేస్తారు. రాష్ట్రంలో 500 ప్లాంట్ల కోసం 5 లక్షల ఎకరాలు అవసరం.

**ప్రకాశం, కడప, అనంతలకు ప్రాధాన్యం** ప్రకాశం, కడప, అనంతపురం జిల్లాల్లో సీబీజీ ప్లాంట్ల ఏర్పాటుకు ప్రాధాన్యం ఇస్తున్నాం. తొలి ప్లాంట్‌ను అత్యంత వెనుకబడిన కనిగిరి ప్రాంతంలో ఏర్పాటు చేస్తున్నాం. తొలుత జిల్లాలో నాలుగు ప్లాంట్లు అనుకున్నాం. ఇక్కడి పరిస్థితులను బట్టి 50 వేల ఎకరాలు సమకూర్చుతామని స్థానిక ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి సభాముఖంగా చెప్పారు. అలా అయితే ఒక్క కనిగిరి ప్రాంతంలోనే 50 ప్లాంట్లను ఏర్పాటు చేసి ఈ ప్రాంతాన్ని సీబీజీ ప్లాంట్ హబ్‌గా మార్చుతాం. దీని వల్ల ఉపాధి పెరిగి రైతులకు లాభం చేకూరి వలసలు నివారణ అవుతాయి. కొందరు ప్లాంట్లపై తప్పుడు ప్రచారం చేస్తున్నారు. గతంలో 2014-19 మధ్య ఎంతో కష్టపడి అనేక కంపెనీలను రాష్ట్రానికి తెస్తే ఆ తర్వాత వైసీపీ పాలకులు పలు కంపెనీలను రాష్ట్రం నుంచి పారదోలారు. ఇప్పటికీ అభివృద్ధి పనులు, పారిశ్రామిక రంగంపై తప్పుడు ప్రచారాలు చేస్తున్నారు. అలాంటి ప్రచారాలు మానుకోకపోతే వారిని రెడ్‌బుక్‌లోకి ఎక్కిస్తా.

**మన బ్రాండ్ సీబీఎన్..** ఐదేళ్లలో 20లక్షల ఉద్యోగాల కల్పన అంటే మాటలా.. ఎలా సాధ్యం, ఏమిటి నీ ధైర్యం అని అనేకమంది నన్ను అడిగారు. తెలంగాణకు హైదరాబాద్, తమిళనాడుకు చెన్నై, కరా?టకకు బెంగళూరు ఉంటే మా ఆంధ్రకు చంద్రబాబు (సీబీఎన్) ఉన్నారు. అదే మా బ్రాండ్, అదే మా ధైర్యం అని వారందరికీ సమాధానమిచ్చా. ఆ బ్రాండ్‌ను చూసే అనేక కంపెనీలు రాష్ట్రంలో పెట్టుబడులకు వస్తున్నాయి. వాటిలో రిలయన్స్, ఎన్‌టీసీఈ, టీసీఎస్, టాటా పవర్, మిట్టల్ స్టీల్ వంటి దిగ్గజ కంపెనీలున్నాయి. రాష్ట్రంలో రిలయన్స్ సంస్థ సీబీజీ ప్లాంట్ల ఏర్పాటు చేయడం అంటే సీబీఎన్ పీ4 విధానానికి నాంది వంటిది. వీటి ఏర్పాటు ద్వారా బీడు భూములను వినియోగంలోకి తీసుకురావడం, దాని వల్ల రైతులకు లీజు రూపంలో డబ్బు రావడం, స్థానికంగా యువతకు ఉద్యోగాలు రావడం ద్వారా పేద కుటుంబాలు ఆర్థికంగా ఎదుగుతాయి.

**త్వరలోనే కనిగిరిలో ట్రిపుల్ ఐటీ** ప్రకాశం జిల్లా పట్ల నాకు ప్రత్యేక అభిమానం ఉంది. యువగళం పాదయాత్రకు అపూర్వ స్పందన జిల్లాలో లభించింది. అత్యంత వెనుకబడిన ప్రాంతాలు అధికంగా ఉండటంతో ఈ జిల్లా అభివృద్ధిపై ప్రత్యేక దృష్టితో పనిచేస్తున్నాం. త్వరలో కనిగిరిలో ట్రిపుల్ ఐటీ నిర్మాణానికి శంకుస్థాపన చేస్తాం. వెలిగొండను కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత ప్రాజెక్టుగా చేర్చింది. దాని నిర్మాణం పూర్తిచేసి చివరి ఎకరాకు కూడా నీరు ఇస్తాం. తాగునీటి ఇక్కట్లను తీర్చుతాం. కేంద్ర భాగస్వామ్యంతో చేపట్టిన జలజీవన్ మిషన్ పనులు సరిగా చేయకుండా గత వైసీపీ ప్రభుత్వం నిధులు దోపిడీ చేస్తే అన్న పవన్ కల్యాణ్ కేంద్రంతో మాట్లాడి ఆ పథకం గడువును పొడిగించేలా చేశారు. ఆ పథకం ద్వారా ఇంటింటికి కుళాయితో నీరు ఇస్తాం" అని లోకేశ్ చెప్పారు.

**50 వేల ఎకరాలు సమకూర్చుతా: ఎమ్మెల్యే ఉగ్ర** కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి సభకు అధ్యక్షత వహించి మాట్లాడారు. ఉపాధి లేక కనిగిరి ప్రాంతవాసులు వలసలు వెళ్తున్నారని చెప్పారు. నీరు లేక, పంటలు పండక రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సీబీజీ ప్లాంట్‌కు తమ నియోజకవర్గంలో రైతులను ఒప్పించి 50 వేల ఎకరాలు సమకూర్చే బాధ్యత తాను తీసుకుంటానని, వీలైనన్ని ఎక్కువ ప్లాంట్లను ఈ ప్రాంతంలో ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మంత్రులు గొట్టిపాటి రవికుమార్, డాక్టర్ స్వామి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్, కలెక్టర్ తమీమ్ అన్సారియా, రిలయన్స్ డైరెక్టర్ పీఎసఎం ప్రసాద్, ఆ సంస్థ ప్రతినిధులు మాధవరావు, హెచ్‌కె త్రిపాఠిలతో పాటు ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. తొలుత ప్లాంట్‌కు భూమిపూజ చేసి అనంతరం.. ఆ ప్లాంట్ ఎలా ఉంటుంది?, ఎలా పని చేస్తుంది?, గడ్డిపెంపకం, గ్యాస్ వినియోగం తదితర అంశాలపై డెమోను మంత్రి లోకేశ్ తిలకించారు.

# గంటలో రిజిస్ట్రేషన్

చెప్పినప్పటికీ సాంకేతిక కారణాల వలన ఈనెల 4 నుంచి ఈ విధానం అమలులోకి వస్తోంది. కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత సబ్‌రిజిస్ట్రార్లకు పాతకాలంలో ఉన్న స్టేజీలను తొలగించింది. అధికారులు, ప్రజలకు ఎలాంటి తారతమ్యం లేకుండా మార్పులు చేసింది. అంతేకాకుండా రిజిస్ట్రేషన్ కార్యాలయానికి వెళ్లేవారు కూర్చునేందుకు కుర్చీలు ఏర్పాటు చేసి వారికి మంచినీళ్లు, టీ, కాఫీలు ఇవ్వాలని ఆదేశాలు జారీ చేశారు. అదేక్రమంలో స్లాట్ బుకింగ్ విధానం వలన సమయం వృథాకాకుండా ఉంటుంది. శుక్రవారం నుంచి కొత్త విధానం అమలులోకి తీసుకొస్తు న్నారు. ప్రయోగాత్మకంగా జిల్లా కేంద్రంలోని ఒంగోలు రిజిస్ట్రార్ కార్యాలయంలో స్లాట్ బుకింగ్‌ను అమలు చేయనున్నారు.

**78 స్లాట్లు అందుబాటులో..** ప్రయోగాత్మకంగా జిల్లా కేంద్రమైన ఒంగోలులోని స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ కార్యాలయంలో శుక్రవారం నుంచి స్లాట్ బుకింగ్ విధానం అమల్లోకి తెస్తున్నారు. ఈ విధానంలో.. అవసరమైన వారు తమ దస్తావేజులను ఆన్‌లైన్ ద్వారా అప్‌లోడ్ చేయాలి. ఆ తర్వాత స్లాట్‌ను బుక్ చేసుకోవాలి. ఆ సమయంలో కార్యాలయానికి వెళ్లాలి. అక్కడ వారి దస్తావేజులను సబ్‌రిజిస్ట్రార్ పరిశీలించి రిజిస్ట్రేషన్ చేస్తారు. అందుకు సంబంధించి వేలిముద్రలను, సంతకాలను కార్యాలయ సిబ్బంది సేకరిస్తారు. దీంతో సమయం వృథాకాకుండా కేవలం గంటలోనే ప్రక్రియ పూర్తవుతుంది. ఒంగోలు కార్యాలయంలో 78 స్లాట్లు అందుబాటులో ఉంటాయి. అక్కడ ఇద్దరు సబ్‌రిజిస్ట్రార్‌లు ఉంటారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు స్లాట్లు అందుబాటులో ఉంటాయి. ఒక గంటలో ఆరు దస్తావేజులు రిజిస్ట్రేషన్ చేసే విధంగా చర్యలు తీసుకున్నారు.

**బుకింగ్ ఇలా..** రిజిస్ట్రేషన్ చేసుకోవాలనుకునే వారు ఆన్‌లైన్‌లో తమ దస్తావేజును అప్‌లోడ్ చేయాలి. దీంతో అప్లికేషన్ నంబరు వస్తుంది. ఆ నంబరును నమోదు చేసి స్లాట్ బుకింగ్ చేసుకోవాలి. కేటాయించిన స్లాట్ టైమ్‌లో సంబంధిత క్రయవిక్రయదారులు కార్యాలయంలో అందుబాటులో ఉండాలి. అలా చేస్తే ఒక గంట వ్యవధిలో రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు.

**అవగాహన కల్పించాం**

**కె.శ్రీనివాసరావు, సబ్ రిజిస్ట్రార్, ఒంగోలు ఆర్వో కార్యాలయం** స్లాట్ బుకింగ్ విధానంపై ఇప్పటికే ప్రజలకు, మీసేవ కేంద్రాలు, ఆన్‌లైన్ సెంటర్‌ల నిర్వాహకులకు అవగాహన కల్పించాం. ఒంగోలు రిజిస్ట్రార్ కార్యాలయంలో రోజూ 78 స్లాట్లు అందుబాటులో ఉంటాయి. ఇంకా ఏరోజు నుంచి స్లాట్లు అందుబాటులో ఉంటాయనేది ఆదేశాలు రావాల్సి ఉంది. ఒంగోలు రిజిస్ట్రేషన్ కార్యాలయంలో మాత్రమే ప్రయోగాత్మకంగా ఈ విధానం అమల్లోకి వస్తోంది

# 'ఆసరా'కు నిరీక్షణ

గ్రామపంచాయతీల చుట్టూ ప్రదక్షిణ చేస్తున్నారు. గత ప్రభుత్వం 57 ఏళ్ల వయసుపె వారికి పెన్షన్లు మంజూరు చేస్తామని ప్రకటించడంతో చాలా మంది పెన్షన్లపై ఆశలు పెట్టుకున్నారు. అర్హులైన అనేక మంది దరఖాస్తు చేసుకున్నారు. వాటిని అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి లబ్దిదారులను ఎంపిక చేశారు. సంబధిత వెబ్‌సైట్ ఓపెన్ కాక పోవడంతో వారందరికి పెన్షన్ అంద లేదు.

**ఫ పెరగని పెన్షన్లు** కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన ఆసరా పెన్షన్లను పెంచి చేయూత పథకాన్ని అమల్లోకి తెస్తామని ప్రకటించింది. అర్హులైన వారందరికీ కొత్త పెన్షన్లను మంజూరు చేస్తామని హామీ ఇచ్చింది. 2023 డిసెంబరులో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటి వరకు పెన్షన్ల విషయాన్ని ఊసెత్త లేదు. గత ఏడాది, ఈ యేడాది బడ్జెట్‌లో పెన్షన్లకు సంబంధించిన బడ్జెట్ కేటాయింపులు పెంచలేదు. దీంతో పెన్షనర్ల ఆశలు అడియాశలయ్యాయి. మూడేళ్లుగా కొత్తగా పెన్షన్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారితోపాటు ప్రస్తుతం ఆసరా పథకం ద్వారా పించన్లు పొందుతున్న వారు కూడా పెన్షన్ల మొత్తాన్ని పెంచక పోవడంతో తీవ్ర నిరాశకు లోనవుతున్నారు. కరీంనగర్ కార్పొరేషన్ పరిధిలోని దాదాపు 6వేల మంది ఆసరా పెన్షన్లకు అర్హులుగా పేర్కొంటూ లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ పూర్తి చేసినా పింఛన్ మంజూరు చేయలేదు. దీనితో వారంతా మున్సిపల్ కార్యాలయం చుట్టూ, అధికారులు, ప్రజాప్రతినిధుల చుట్టూ తిరుగుతున్నారు. ఇప్పటికే పెన్షన్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారిలో చాలా మంది చనిపోగా, ప్రస్తుతం ఆసరా పింఛన్లు పొందుతున్న వారిలో కూడా కొంత మంది వారి ఆశలు నెరవేరకుండానే కళ్లు మూశారు. 2022 జూలై నుంచి ఆసరా పెన్షన్లు పొందుతున్న లబ్ధిదారుడు మృతిచెందితే వారి కుటుంబసభ్యుల్లో ఒకరికి పింఛన్ మంజూరు చేస్తున్నారు. పెన్షన్ల మొత్తాన్ని పెంచుతామని ప్రకటించిన సీఎం రేవంత్‌రెడ్డి వెంటనే తమకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని లబ్ధిదారులు కోరుతున్నారు. అర్హులైన వారందరికి కొత్త పించన్లు మంజూరు చేయాలని దరఖాస్తుదారులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

# రైల్లో దొంగలు పడ్డారు!

అర్ధరాత్రి కావస్తోంది! చండీగఢ్-మదురై సూపర్‌ఫాస్ట్ రైలు పరుగులు తీస్తోంది. కొందరు ప్రయాణికులు అప్పటికే నిద్రలోకి జారుకున్నారు. మరికొందరు.. నిద్రపోవడానికి సిద్ధమవుతున్నారు. అంతలోనే.. రైలు ఒక్కసారిగా ఆగింది. క్షణాల్లోనే దోపిడీ దొంగలు చెలరేగిపోయారు. హల్‌చల్ చేశారు! ప్రయాణికులు ఎదురు తిరగడంతో పరారయ్యారు. మంగళవారం అర్ధరాత్రి నెల్లూరు జిల్లా అల్లూరు రోడ్ స్టేషన్ సమీపంలో సినిమా ఫక్కీలో జరిగిన సంఘటన ఇది. పోలీసులు, ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం... అల్లూరు రోడ్డు స్టేషన్‌కు కిలోమీటరు దూరంలో... ఎగువ మార్గం హోం సిగ్నల్ వద్ద రైళ్లను ఆపి దోచుకునేందుకు దొంగలు మాస్టర్ ప్లాన్ వేశారు. దీనికోసం ఏకంగా సిగ్నల్ పని చేయకుండా సాంకేతిక సమస్యను సృష్టించారు. రైలు పట్టాల కట్‌పాయింట్ వద్ద నాణేలు పెట్టి రైలు సిగ్నల్ వ్యవస్థను డ్రాప్ చేశారు. అలాగే... సమీపంలో ఉండే సిగ్నల్ బోర్డులో వైర్లను కత్తిరించి సిగ్నల్‌ను హ్యాక్ చేశారు. మంగళవారం రాత్రి 11.10 గంటల ప్రాంతంతో హౌరా నుంచి బెంగళూరు వెళ్లే సూపర్ ఫాస్ట్ (12863) రైలును ఇలా ఆపేందుకు ప్రయత్నించారు. అప్పటికే... రైలు చాలా వేగంగా ప్రయాణిస్తోంది. సిగ్నల్ చూసి లోకో పైలట్ బ్రేకులు వేసినప్పటికీ... మూడు నిమిషాల తర్వాత అది అల్లూరు రోడ్డు స్టేషన్‌లో ఆగింది. 11.29 గంటలకు గ్రీన్ సిగ్నల్ పడటంతో హౌరా-బెంగళూరు ఎక్స్‌ప్రెస్ ముందుకు కదిలింది. దీంతో దొంగల తొలిప్రయత్నం విఫలమైంది.

**ఈసారి మరో రైలు...** దొంగలు సిగ్నల్ ట్యాంపర్ చేసిన అదే మార్గంలో... 40 నిమిషాల తర్వాత చండీగఢ్ - మధురై సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ (20494) వచ్చింది. 11.50 గంటల ప్రాంతంలో లోకో పైలట్ ఎల్లో సిగ్నల్‌ను గమనించి వెంటనే బ్రేకులు వేశారు. అంతకుముందు స్టేషన్‌లోనే స్లీపర్ కోచ్‌లలోకి ఇద్దరు దొంగలు ప్రయాణికుల్లాగా ఎక్కారు. మరో ముగ్గురు దొంగలు కింద ఉండి... సిగ్నల్ ట్యాంపర్ చేశారు. రైలు ఆగగానే... కింద ఉన్న దొంగలు లోపలికి ఎక్కారు. అప్పటికే లోపలున్న వాళ్లతో కలిసి ఎస్4, ఎస్5 కోచ్‌లలోని ప్రయాణికులపైనబడి... నగలు దోచుకునేందుకు ప్రయత్నించారు. రెండు బంగారు గొలుసులు, హ్యాండ్ బ్యాగ్‌లు లాక్కున్నారు. ప్రయాణికులు భయంతో కేకలు వేశారు. ఇతర బోగీల్లో ఉన్న ప్రయాణికులూ అప్రమత్తమయ్యారు. మూకుమ్మడిగా దొంగలపైకి తిరగబడ్డారు. ఈ పరిణామం ఊహించని దొంగలు... రైల్లోంచి దిగి పరుగులు తీశారు. అయినా వదలకుండా వెంటబడుతున్న ప్రయాణికులపై రాళ్లు రువ్వుతూ పారిపోయారు. మొత్తంగా 20 నిమిషాలపాటు ఈ బీభత్సం కొనసాగింది. దోపిడీ సమాచారం అందుకున్న రైల్వే పోలీసులు, ఆర్పీఎఫ్, ఇతర శాఖల అధికారులు, సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకు వివరాలు సేకరించారు. అప్పటికే రైళ్ల రాకపోకలు ఆలస్యం అవుతుండటంతో బాధితులు తమ గమ్యస్థానాల్లో ఫిర్యాదు చేస్తామని చెప్పారు. సొత్తు కోల్పోయిన ప్రయాణికులు పాండిచ్చేరి స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. తన మెడలోని పది గ్రాముల బంగారు గొలుసు, రూ.2500 నగదు, రెండు సెల్‌ఫోన్లు దోచుకుపోయినట్లు చండీగఢ్ నుంచి మధురైకి కుటుంబ సభ్యులతో కలిసి వెళ్తున్న రమ్య అనే మహిళ ఫిర్యాదు చేశారు. అలాగే... తన దగ్గరి నుంచి 20 గ్రాముల బంగారు గొలుసు దోచుకున్నట్లు మరో మహిళ పేర్కొన్నారు. తన బ్యాగ్ పోయినట్లు ఇంకొకరు ఫిర్యాదు చేశారు.

**సీసీ కెమెరాల్లో 'దొంగలు'** ఉత్తరాది రాష్ట్రాలకు చెందిన ముఠాలు ఇలాంటి దోపిడీకి పాల్పడతాయని పోలీసులు తెలిపారు. దోపిడీ చేయాలనుకున్న రైళ్లను, ప్రాంతాన్ని ముందే ఎంచుకుని, తమ వాహనాలను అక్కడే పెట్టుకుంటారు. కొందరు ప్రయాణికుల రూపంలో రైలు ఎక్కుతారు. మరికొందరు 'స్పాట్'లో ఉండి సిగ్నల్ ట్యాంపరింగ్‌కు పాల్పడతారు. రైలు ఆగగానే అందినకాడికి దోచుకుని వాహనాల్లో పారిపోతారు. అల్లూరు రోడ్డు స్టేషన్ వద్ద రైల్వే అధికారులు ఏర్పాటు చేసిన ఒక బాక్స్‌లోని సీసీ కెమెరాల్లో ఇద్దరు దొంగల కదలికలు రికార్డయినట్లు తెలుస్తోంది. దొంగల ముఠా పక్కాప్లాన్ ప్రకారం దోపిడీకి పాల్పడినట్లు నెల్లూరు జీఆర్పీ డీఎస్పీ మురళీధర్ తెలిపారు. రైల్వేశాఖ ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల ఫుటేజీలు, ఇతర సాంకేతిక ఆధారాలను పరిశీలిస్తున్నామని, పూర్తిస్థాయిలో దర్యాప్తు ప్రారంభించామని చెప్పారు. రైల్వే పోలీసులు, ఆర్పీఎఫ్ బలగాలు రంగంలోకి దిగాయన్నారు. కాగా.. అల్లూరు రోడ్డు వద్ద గతంలోనూ రెండుసార్లు సిగ్నల్ ట్యాంపరింగ్ చేసి రైళ్లలో దోపిడీ యత్నానికి దుండగులు పాల్పడ్డారు

# తప్పిపోయిన పిల్లలను తల్లిదండ్రులకు అప్పగించిన కర్నూలు టు టౌన్ పోలీసులు.



**తక్షణమే స్పందించి పిల్లలను తల్లిదండ్రులకు అప్పగించిన ... కర్నూలు టు టౌన్ సిఐ నాగరాజా రావు, పోలీసు సిబ్బందిని అభినందించిన... కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ ఐపియస్**

**కర్నూలు పల్లె వెలుగు**.... కర్నూలు , వీనస్ కాలనీకి చెందిన బాలజీ నివాస్ అపార్ట్ మెంట్ లో 6 సంవత్సరాల నుండి పి. ప్రభుదాస్ వాచ్ మెన్ గా పని చేస్తునన్నాడు. స్వంత గ్రామం లొద్ది పల్లె గ్రామం, ఓర్వకల్లు మండలం. అతని భార్య మాధవి అక్కడే పని చేస్తూ జీవనం సాగిస్తున్నారు. వారికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. 1) పి. ప్రశాంతి ( 10) 6వ తరగతి, 2) పి .ప్రదీప్ (9) 3వ తరగతి, ఏపీ పొల్యూషన్ బోర్డ్ దగ్గర గవర్నమెంట్ హై స్కూల్ లో చదువుచున్నారు.

రాత్రి అన్నం తినిపించిన తర్వాత పిల్లలు ఆడుకుంటూ బయటకు వెళ్ళి తప్పిపోయారు. అక్కడ రాత్రి చీకటి గా ఉండడంతో పక్కనే తెలిసిన బంధువులు ఉన్న సాయిసదన్ అపార్ట్ మెంట్ థర్డ్ ఫ్లోర్ కి వెళ్ళారు.బంధువులు లేకపోయే సరికి చీకటి పడడంతో అపార్ట్ మెంట్ నుండి కిందికి రాలేక అక్కడే ఉండిపోయారు. తల్లిదండ్రులు ఇద్దరు పిల్లలు తప్పిపోయారని కర్నూలు టు టౌన్ పోలీసులకు సమాచారం అందించారు. కర్నూలు వెంకటరమణకాలనీలో విజిబుల్ పోలీసింగ్ నిర్వహిస్తున్న కర్నూలు టు టౌన్ సిఐ నాగరాజారావు కు ఈ విషయాన్ని తెలియజేశారు. చిన్నారులు సరదాగా ఆడుకుంటూ వెళ్లి ఇంటికి తిరిగి రాలేని స్థితిలో తప్పిపోయినట్లు పోలీసులు తెలుసుకుని చిన్నారులను ఆ తల్లిదండ్రులకు అప్పగించారు. చిన్నారులను అప్పగించడంతో తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలియజేశారు. తప్పిపోయిన పిల్లల సమాచారం అందుకున్న తక్షణమే స్పందించి వారి తల్లిదండ్రులకు అప్పగించడంలో చొరవ చూపిన కర్నూలు టు టౌన్ సిఐ నాగరాజా రావు మరియు పోలీసు సిబ్బందిని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ ప్రత్యేకంగా అభినందించారు.



# వేసవి కాలంలో పశువులు,మూగ జీవాల దాహార్తి తీర్చేందుకు 300 పశువుల నీటి తొట్టెల నిర్మాణం







## జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

**కర్నూలు పల్లె వెలుగు**....వేసవి కాలంలో పశు వులు,మూగ జీవాల దాహార్తి తీర్చేందుకు 300 పశువుల నీటి తొట్టెలను నిర్మించడం జరుగుతోందని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా తెలిపారు.బుధవారం కర్నూలు మండలం దిన్నెదేవరపాడు గ్రామ శివార్లలో పశువుల నీటి తొట్టె నిర్మాణానికి జిల్లా కలెక్టర్, కోడుమూరు ఎమ్మెల్యే భూమి పూజ నిర్వహించారు.. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వేసవి కాలంలో గ్రామాల్లో పశువులు, గొర్రెలు,మేకలు తదితర మూగ జీవాలకు తాగునీటి కోసం ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా నీటి తొట్టె లను నిర్మించడం జరుగుతోందని, ఇందులో భాగంగా జిల్లాలో 300 నీటి తొట్టెల నిర్మాణాలు చేపడుతున్నామని తెలిపారు..ఒక్కొక్క నీటి తొట్టె కు 34 వేల రూపాయలు ఖర్చు అవుతుందన్నారు. ఉపాధి హామీ నిధులతో వీటిని నిర్మించడం జరుగుతోందని, ఏప్రిల్ 10 వ తేది లోపు వీటి నిర్మాణాలను పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని, తద్వారా వేసవిలో వీటిని సంపూర?ంగా వినియోగించేందుకు అవకాశం ఉంటుందని జిల్లా కలెక్టర్ డ్వామా పిడిని ఆదేశించారు. కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం కింద సీసీ రోడ్లు, నీటి సంరక్షణ పనులతో పాటు వేసవి కాలంలో మూగజీవాలకు తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా పశువుల దాహం తీర్చడానికి ప్రభుత్వం నీటి తొట్టె లను ఏర్పాటు చేయడం సంతోషకరమని పేర్కొన్నారు.. కార్యక్రమంలో డ్వామా పిడి వెంకట రమణయ్య, కర్నూల్ రూరల్ తహసిల్దార్ రమేష్ తదితరులు పాల్గొన్నారు..

## బి.సీ వెల్ఫేర్ ఆఫీసర్ . వెంకట లక్ష్మమ్మ అవినీతి ఆరోపణల పై విచారణకు జాయింట్ కలెక్టర్ నోటీసుజారి

**కర్నూలు పల్లె వెలుగు**...వివరాల్లోకి వెళ్ళితే గత బి.సీ వెలేౕర్ అధికారిని ఒకొక్క హాస్టల్ వార్డెన్ దగ్గర ఒక్కో విద్యార్థికి ముప్పై రూపాయలు ముక్కు పిండి వసూలు చేశారని, మరల ఒక్కో విద్యార్థి నుండి యాభై రూపాయలు డిమాండ్ చేయడం వలన హాస్టల్ వార్డెన్స్ ఇవ్వనందుకు గాను దాదాపు పన్నెండు మందిని అకారణంగా సస్పెండ్ చేశారు, అంతే కాకుండా ఔట్ సోర్సింగ్ వారిని ఉద్యోగం నుండి తొలగించినారని,దాదాపు కర్నూలు జిల్లా వ్యాప్తంగా 9000 మంది విద్యార్థుల కడుపు కొట్టి అవినీతికి పాల్పడి అక్రమంగా కోట్ల రూపాయలు సంపాదించినారని కుల సంఘాల, విద్యార్థి సంఘాల నాయకులు ధర్నాలు చేసిన విషయమై ఆధారాలతో వి. మురళిధర రెడ్డి కలెక్టర్ కి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కలెక్టర్ జాయింట్ కలెక్టర్ ని విచారణ అధికారినిగా నియమించిన విషయం తెలిసిందే, బి.సీ వెలేౕర్ అధికారిని పై చేసిన పలు ఆరోపణల విషయమై విచారణ చేయుటకు జాయింట్ కలెక్టర్ గత బి.సీ వెలేౕర్ అధికారిని ని తేది: 08.04.2025 సాయంత్రం 4.00 గంటలకు విచారణ అధికారిని జాయింట్ కలెక్టర్ ముందు హాజరు కాగలరని నోటీసులో పేర్కొన్నారని ఫిర్యాదుదారుడు వి. మురళిధరరెడ్డి ఓ ప్రకటనలో పేర్కొటూ అలాగే బాధితులు ఎవరైనా ఉంటే ఆధారాలతో జాయింట్ కలెక్టర్ ముందు తేది: 08.04.2025 సాయంత్రం 4.00 గంటలకు హాజరై ఇవ్వవలసినదిగా కోరడమైనది.

## తొలిసారి జిల్లాకు విచ్చేసిన ప్రత్యేక అధికారి కె. ఆమ్రపాలి కి కలెక్టర్ వెట్రిసెల్వి సాదర స్వాగతం

**ఏలూరు చీఫ్ బ్యూరో , ఏప్రిల్, 2 :పల్లె వెలుగు** ఏలూరు జిల్లాలో ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల అమలుపై పర్యవేక్షణకు రాష్ట్ర ప్రభుత్వంచే నియమించబడిన అనంతరం తొలిసారిగా జిల్లాకు విచ్చేసిన ప్రత్యేక అధికారి కె. ఆమ్రపాలి కి జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి బుధవారం పూలమొక్కను అందించి సాదరంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జిల్లాలో అమలు జరుగుతున్న వివిధ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను గురించి కలెక్టర్ కె. వెట్రిసెల్వి ని ప్రత్యేక అధికారి ఆమ్రపాలి అడిగి తెలుసుకున్నారు. జిల్లాను వ్యవసాయపరంగానే కాక పారిశ్రామికంగా రాష్ట్రస్థాయిలో అభివృద్ధిపథంలో నిలిపేందుకు తీసుకోవలసిన చర్యలపై జిల్లా అధికారి మరియు ప్రత్యేక అధికారి కలిసి చర్చించారు. జిల్లాలో పర్యాటకాభివృద్ధికి అనువైన అంశాలు, కొల్లేరు, పాపికొండలు, పోలవరం ప్రాజెక్ట్ ప్రాంతాలలో పర్యాటకంగా ఆకర్షణీయంగా తీర్చిదిద్దేందుకు తీసుకోవలసిన చర్యలపై కలెక్టర్ వెట్రిసెల్వి తో ఆమ్రపాలి చర్చించారు.



## వార్షిక అప్పులు మరియు జీవనోపాదుల ప్రణాళిక తయారీపై శిక్షణ తరగతులు

**అమరాపురం పల్లె వెలుగు ఏప్రిల్ 02:** మండల కేంద్రంలోని హేమా మండల సమైక్య కార్యాలయం నందు ఏపిఎం ముత్యాలప్ప ఆధ్వర్యంలో ఆలదపల్లి, బసవనపల్లి, హల్కూరు గ్రామపంచాయతీల వివోఏలు మరియు ఆని మేటర్లకు వార్షిక అప్పులు మరియు జీవనోపాదుల ప్రణాళిక తయారీల పై మండల స్థాయి శిక్షణ తరగతులు 2025-26 సం"కుగాను స్వయం సహాయక సంఘాలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో సీసీలు లక్ష్మీ నరసప్ప, వీరేష్, నాగరాజు, భాస్కర్, గోపాల్ ఉన్నారు.

## స్వాతి హోమ్ అప్లైయన్స్ మొబైల్స్ షోరూం ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్సీ రాక

**అమరాపురం పల్లె వెలుగు. ఏప్రిల్ 02:** మండల కేంద్రంలోని స్థానిక అయ్యప్ప స్వామి దేవస్థానం కాంప్లెక్స్ నందు స్వాతి హోం అప్లయన్స్ మరియు మొబైల్స్ మెగా షోరూం ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా మడకశిర నియోజకవర్గం రథసారతులు శాసనసభ్యులు, టీటీడీ పాలకమండలి సభ్యులు ఎమ్మెస్ రాజు, మాజీ శాసనమండలి సభ్యులు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మడకశిర నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ గుండుమల తిప్పేస్వామి ఏప్రిల్ 04 శుక్రవారం ఉదయం 8 గంటల నుండి తొమ్మిది గంటల సమయంలో ప్రారంభమవు కార్యక్రమానికి హాజరవుతున్నట్లు నిర్వాహకుడు అన్నపూర?మ్మ చంద్రప్పలు ఓ ప్రకటనలో తెలిపారు. వారు మాట్లాడుతూ మండలంలోని ప్రజలు ఇతర మండలానికి వచ్చే ప్రజానీకం స్వాతి హోం అప్లయన్స్ మరియు మొబైల్స్ మెగా షో రూమ్ పై ఆదరణ చూపించాలని, అలానే ప్రారంభోత్సవ కార్యక్రమానికి అందరూ ఆహ్వానితులే అని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి అమరాపురం మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు బంధుమిత్రులు శ్రేయోభిలాషులు అందరూ హాజరవ్వాలని నిర్వాహకుడు చంద్రప్ప ప్రత్యేకంగా కోరారు.




## స్వయం సహాయక సంఘాల ఉత్పత్తులఅమ్మి గిన్నిస్ వరల్డ్ రికార్డు సాధించడం అభినందనీయం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

**భీమవరం: చీఫ్ బ్యూరో ఏప్రిల్ 2, పల్లె వెలుగు** రాష్ట్రవ్యాప్తంగా 1.5 లక్షల స్వయం సహాయక సంఘాల ఉత్పత్తులను ఓ.ఎన్.డి.సి ప్లాట్‌ఫారమ్ ద్వారా అమ్మి గిన్నిస్ వరల్డ్ రికార్డ్ ను సాధించడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. బుధవారం కలెక్టరేట్ ఛాంబర్ నందు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ని జిల్లా మెప్మా అధికారులు కలిసి గిన్నిస్ బుక్ రికార్డ్స్ మరియు వరల్డ్ రికార్డ్స్ సర్టిఫికెట్లను చూపించడం జరిగింది. రాష్ట్రవ్యాప్తంగా మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు తయారుచేసిన ఉత్పత్తులను ఓ.ఎన్.డి.సి వేదికగా ఒకే రోజు 1.50 లక్షల ఆర్డర్లను పొందినందుకు గుర్తింపుగా గిన్నిస్ రికార్డును ఆ సంస్థ ప్రతినిధులు అందజేయడం జరిగిందని, దీనిలో జిల్లా ఎస్.హెచ్.జి ల భాగస్వామ్యం 6,500 గా ఉందని మెప్మా అధికారులు జిల్లా కలెక్టర్ కు వివరించారు. జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ ఓఎన్డిసి అమ్మకాలలో జిల్లా భాగస్వామ్యం పెద్ద మొత్తంలో పెరగాలని సూచించారు.

ఈ సందర్భంలో మెప్మా జిల్లా లైవ్లీహుడ్స్ స్పెషలిస్ట్ సిహెచ్ నాని బాబు, జిల్లా ఐబి గ్రంధి పార్వతి, జిల్లా ఈ మార్కెట్ స్పెషలిస్ట్ సిహెచ్ మోహన్ వున్నారు.



## గుత్తి మండలాన్ని కరవండంగా ప్రకటించాలి :నిర్మల (సీ. పీ. ఎం.)

**గుత్తి అనంతపురం జిల్లా ఏప్రిల్ 2 పల్లె వెలుగు** గుత్తి మండలాన్ని కరవు మండలం గా ప్రకటించాలని సీ పీ ఎం. నాయకులు బుధవారం గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం కు విన్నపం చేసుకున్నారు. సీ పీ ఎం మండల కార్యదర్శి నిర్మల ఆధ్వర్యంలో కార్యకర్తలు,

నాయకులు తిలోని టీ డి పీ కార్యాలయంలో బుధవారం ఎమ్మెల్యేని కలిశారు. మండలంలోని అతివృష్టి,అనావృష్టి కారణంగా రైతులు సాగు చేసిన పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయని, కాబట్టి గుత్తి నీ కరువు మండలం ప్రకటించాలని డిమాండ్ చేశారు.



## గౌరవనీయులైన ఆళ్ళగడ్డ శాసనసభ్యురాలు భూమా అఖిల ప్రియ కు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు :

### మాజీ జడ్పీటీసీ యామ గురప్ప:



**సిరివెళ్ల పల్లె వెలుగు** ప్రత్యక్ష రాజకీయాల్లో ఎంతో మంది ప్రజల మనసులను గెలుచుకుని రాయలసీమ చరిత్రలో చెరగని ముద్ర వేసుకున్న భూమా దంపతుల ముద్దు బిడ్డ గౌరవనీయులైన ఆళ్ళగడ్డ శాసనసభ్యురాలు భూమా అఖిల ప్రియ కు జన్మదినం సందర్భంగా శిరివెళ్ళ మాజీ జడ్పీటీసీ యామ గురప్ప మరియు తెలుగుదేశం పార్టీ యువ నాయకులు యామా శ్రీకాంత్ అఖిలమ్మ కు పుష్పగుచ్చం అందించి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసారు. ఆ దేవాది దేవుళ్ళ , ఆళ్ళగడ్డ ప్రజల ఆశీస్సులతో మా ప్రియతమ నేత భూమా అఖిల ప్రియ ఆరోగ్యంగా ఉండి మరిన్ని ఉన్నత పదవులు అవరోధించాలని మనసారా కోరుకుంటూ మరొక్క సారి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలుపుకుంటూ మీ , మాజీ జడ్పీటీసీ యామ గురప్ప , టీడీపీ యువ నేత యామ శ్రీకాంత్.

## విధి కుక్కల వీర విహారామ్ ... భయం,భయం తో జన సంచారం



**అనంతపురం (అర్బన్) ఏప్రిల్ 2 పల్లె వెలుగు** కాలు బయట పెట్టాలంటే భయం. ముఖ్యంగా రాత్రిపూట. ఎందుకంటే గ్రామ సింహాలు ఏది ఎప్పుడు దాడి చేస్తుందో తెలియదు. ఈ పరిస్థితి అనంతపురం నగరంలోని రామచంద్ర నగర్, ఎర్ర నేల కొట్టాలా, అశోక్ నగర్, హెచ్ఎసి కాలనీ, కమలానగర్ ఒకచోట ఏంటి అంత లెక్కనైతే ఇదే సమస్య. అదే కుక్కలు బెడద. కొంతమంది కుక్కలు కాటు వల్ల ఆస్పత్రి పాలు అవుతున్నారు. కానీ మున్సిపాలిటీ

వాళ్ళు ఏ మాత్రం పట్టించుకోకుండా నిమ్మకు నీరెత్తినట్లు, వాళ్లకి ఏం పట్టనట్లు ప్రవర్తిస్తున్నారు. ఇంకా ఎవరైనా మున్సిపాలిటీ ఆఫీసులో ఫిర్యాదు చేస్తే కంటి తుడుపు చర్యగా తాత్కాలిక చర్యలు తీసుకుంటారు. ఏదో ఒక పెద్ద సంఘటన జరిగితే గాని కఠిన చర్యలు చేసుకోరు. ఇకనైనా మున్సిపాల్ అధికారులు ఏదో ఒక దురెటన జరగక ముందే తగిన చర్యలు తీసుకుంటారని ఆశిద్దాం.

## సచివాలయం ద్వారా అందిస్తున్న సేవలను పెండింగ్ లేకుండా పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా



**కర్నూలు పల్లె వెలుగు** ...సచివాలయం ద్వారా అందిస్తున్న సేవలను పెండింగ్ లేకుండా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా సచివాలయం సిబ్బందిని ఆదేశించారు..

బుధవారం నగరంలోని బి.క్యాంప్ లో. 56 వ వార్డు సచివాలయాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.. ఈ సందర్భంగా కలెక్టర్ ముందుగా సచివాలయం సిబ్బంది హాజరు పట్టికను పరిశీలిస్తూ సిబ్బంది హాజరు తో పాటు వారు నిర్వర్తిస్తున్న విధుల గురించి అడిగి తెలుసుకున్నారు... అనంతరం సేవలకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు.. సచివాలయం ద్వారా అందిస్తున్న సేవలను త్వరితగతిన అందించాలని, సిబ్బంది సకాలంలో విధులకు హాజరు కావాలని కలెక్టర్ ఆదేశించారు.. ప్రజలకు చిత్తశుద్ధితో సేవలు అందించాలని కలెక్టర్ సిబ్బందికి సూచించారు..

## బీఎల్‌వోలు నిబద్ధతతో పనిచేయాలి

### కర్నూలు నియోజకవర్గ ఎన్నికల ఆర్వో, కమిషనర్ యస్.రవీంద్ర బాబు





**కర్నూలు పల్లె వెలుగు** ..ఎన్నికల విధులను నిబద్ధతతో పనిచేయాలని కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు బీఎల్‌వోలకు సూచించారు. బుధవారం స్థానిక ఎస్బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో బీఎల్‌వోలకు వార్షిక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్వో మాట్లాడుతూ.. ఫాం 6, 7, 8 లను నింపటంపై పూర్తి అవగాహనతో ఉండాలని, పోలింగ్ కేంద్రాల వద్ద సౌకర్యాలు అవసరమనుకుంటే తమ దృష్టికి తీసుకొని రావాలన్నారు. హ్యాండ్‌బుక్‌ను చదివి ఎన్నికల విధులు, నిబంధనలు, చట్టాలపై అవగాహన పెంచుకోవాలని బీఎల్వోకు కమిషనర్ సూచించారు. కార్యక్రమంలో ఎన్నికల అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి, తహశీల్దార్ వెంకటలక్ష్మి, సూపరింటెండెంట్లు మంజూరు భాష క్రిస్టోఫర్, డిప్యూటీ తహసిల్దార్ ధనుంజయ, ఆర్ఐలు భార్గవ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# 340సి జాతీయ రహదారి నిర్మాణ పనులను పూర్తి చేస్తాం








## -జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియాలి

నంద్యాల ప్రతినిధి. ఏప్రిల్ 02 .పల్లె వెలుగు ):ఎన్‌హెచ్‌ఏఐ చేపడుతున్న 340–సి జాతీయ రహదారుల నిర్మాణంలో తలెత్తిన భూ సేకరణ, ఇతర సమస్యలను వెంటనే పరిష్కరించి పెండింగ్ లో ఉన్న రహదారి నిర్మాణ పనులు పూర్తి చేస్తామని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అన్నారు. బుధవారం పాములపాడు మండలం రుద్రవరం, జూటూరు గ్రామాల మీదుగా వెళ్లే 340సి జాతీయ రహదారుల పనులలో తలెత్తిన అడ్డంకులపై జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా, జాయింట్ కలెక్టర్ సి. విష? చరణ్ లతో కలిసి రహదారి నిర్మాణ పనులు పూర్తయ్యేందుకు అడ్డంకిగా ఉన్న స్ట్రక్చర్లను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయి పరిశీలన నిర్వహించి సంబంధిత అధికారులతో వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలిసిన మీడియా విలేకరులతో జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ కర్నూలు నుండి ఆత్మకూరు 340–సి జాతీయ రహదారి నిర్మాణ పనులు వచ్చిన అడ్డంకులను తొలగించి రహదారి నిర్మాణ పనులను వెంటనే పూర్తి చేస్తామన్నారు. పాములపాడు మండలం చెలిమెల్ల గ్రామ సమీపంలో రహదారి నిర్మాణ పనులకు అడ్డంకిగా ఉన్న 600 మీటర్ల పరిధిలో వున్న నిర్మాణాలు, ఇతర భూ సేకరణ సమస్యలను వెంటనే పరిష్కరించి రహదారి నిర్మాణ పనులు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు. జాతీయ రహదారుల పనులు పూర్తయితే ప్రధానంగా ప్రయాణికులకు, ఎగుమతి దిగుమతులకు సంబంధించి మార్కెటింగ్ రవాణా ఏర్పడి జిల్లా అభివృద్ధికి దోహదం పడుతుందన్నారు. రెండవ విడతలో ప్రారంభమయ్యే ఆత్మకూరు నుండి దోర్నాల వరకు చేపట్టే రహదారి పనులకు స్టేక్ హోల్డర్లతో సమావేశం నిర్వహించి సంబంధిత డిపిఆర్ లను కేంద్ర ప్రభుత్వానికి సమర్పించడం జరిగిందన్నారు. ప్రతిపాదనలు మంజూరు అయ్యేలోగా మొదటి విడత జాతీయ రహదారి నిర్మాణ పనులు పూర్తి కావాలన్నారు. రహదారి నిర్మాణ పనులకు వేగవంతంగా పూర్తి అయ్యేందుకు భూ యజమానులు సహకరించారని కలెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు.

# సమిష్టి కృషితో గ్రామాల అభివృద్ధి





## -రైతులపొలాలకు రస్తాలు ఏర్పాటు చేస్తాం.
## -కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి
## -ఎమ్మెల్యే గిత్త జయసూర్య

కొత్తపల్లి– పల్లె వెలుగు అధికారులు, ప్రజా ప్రతినిధులు సమిష్టి కృషితో గ్రామాల అభివృద్ధి సాధ్యమవుతుందని, అభివృద్ధి పనులకు ఏ అధికారిగాని, ప్రజాప్రతినిధులు గాని అడ్డుపడకూదని ఎమ్మెల్యే గిత్త జయసూర్య అన్నారు. బుధవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలోని సమావేశ భవనం నందు ఎంపీడీఓ మేరి అధ్యక్షతన పీజేఆర్ఎస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా వ్యవసాయ శాఖ ఏడీఏ ఆధ్వర్యంలో కందులు, మినులు, శనగలకు కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేశారు. అదేవిధంగా గ్రామ పంచాయతీకి మంజూరు అయిన స్వఛభారత్ ట్రాక్టర్ను సర్పంచు లక్ష్మీదేవితో కలిసి ప్రారంభించారు. అనంతరం నిర్వహించిన పీజేఆర్ఎస్లో సుమారు 25 ఆర్జీలను స్వీకరించారు. ఇందలో 55 ఇంటి స్థలాల కోసం, ఇంటి నిర్మాణాల కోసం 30, పింఛన్లకోసం 10 మంది లబ్దిదారలు అర్జీలు పెట్టుకున్నారన్నారు.

అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ అధికారులు, ప్రజాప్రతినిదులు, నాయకుల సమన్వయంతో పనిచేసి గ్రామాలను అభివృద్ధిచేయాలన్నారు. అదేవిదంగా రైతుల పొలాలకు ఎస్ఆర్జీఎస్ పథకం ద్వారా రస్తాలు ఏర్పాటు చేస్తామని, ఏరైతు ఇందుకు ఆడ్డుంకులు సృష్టించకూడదన్నారు. ఎన్ఆర్ఈజీఎస్ లో జరిగిన అవినీతిని బయటికి తీస్తామన్నారు. పనులు కల్పించకుండా విధులను నిర్లక్ష్యం చేసే ఫీల్డ్ అసిస్టెంట్లను తొలగిస్తామని హెచ్చరించారు. చెరువులు, కుంటలు పూడిక తీత, మరమ్మత్తులు చేయించి నీటినిల్వలు పెంచుతామన్నారు. శివపురం, సంగమేశ్వరం ఎత్తిపోతల పథకాలను సక్రమంగా నిర్వహించి రైతుల పొలాలకు సాగునీరు అందిస్తామన్నారు.

వేసవిలో త్రాగునీటి సమస్య తలెత్తకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు." అగ్రికల్చర్ ద్వారా ప్రభుత్వం అందించే సబ్సిడీ పథకాలను రైతులకు సక్రమంగా అందించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో జెడ్పిటీసీ సోమల సుధాకర్ రెడ్డి తహసీల్దార్ ఉమారాణి, ఐసీడీఎస్ ఏసీడీపీఓ మంగపల్లీ, ఏ ఓ మహేష్, ఏపీఎం పుల్లయ్య, పశువైద్యాధికారి భువనేశ్వరి. వైద్యాధికారులు మహమ్మద్ బేగ్, జబీర్, విజయేంద్ర, సర్పంచులు రంద్రశేఖర్ యాదవ్, మశమ్మ, నక్కా విజయ్కుమార్, సంధాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు, నాయకులు నారపరెడ్డి, లింగస్వామి గౌడ్. నారాయణ, లింగన్న, బుచ్చిరెడ్డి, శివారెడ్డి, రఫీ, జడ్డు వెంకటరెడ్డి, మల్లారెడ్డి, ప్రజలు పాల్గొన్నారు..







# నంద్యాల పార్లమెంట్ లో కాంగ్రెస్ పార్టీ ని బలోపేతం చేయడమే లక్ష్యం

## -నంద్యాల పార్లమెంటు లో నూతన కాంగ్రెస్ కమిటీ నియామకం
## -ముస్లింలకు రాజ్యాంగం ఇచ్చిన స్వేఛను హరించడానికే వక్ఫ్ సవరణ బిల్లు
## -ముస్లింల మనోభావాలు దెబ్బతీయడమే మోడీ అజెండా
## -జంగిటి లక్ష్మి నరసింహ యాదవ్, నంద్యాల జిల్లా డిసిసి అధ్యక్షులు ఏఐసీసీ మెంబెర్

నంద్యాల ప్రతినిధి. ఏప్రిల్ 02 .పల్లె వెలుగు ):నంద్యాల జిల్లాలో ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ని బలోపేతం చేయడానికి బూత్ స్థాయి నుంచి నాయకులను నియమించుకొని క్షేత్రస్థాయి నుంచి పార్టీ బలోపేతం చేయడానికి, మరియు రాబోయే ఎన్నికల్లో రాహుల్ గాంధీ గారిని ప్రధాని చేసుకోవడానికి, రాష్ట్రములో షర్మిలమ్మ ను ముఖ్య మంత్రి చేసుకోవడానికి ప్రతి ఒక్క నాయకుడు కృషి చేయాలనీ నంద్యాల జిల్లా డిసిసి అధ్యక్షులు శ్రీ జంగిటి లక్ష్మి నరసింహ యాదవ్ గారి సలహా సూచనల మేరకు నంద్యాల జిల్లా కాంగ్రెస్ కమిటీ ని పీసీసీ అధ్యక్షురాలు శ్రీమతి వై ఎస్ షర్మిలరెడ్డి గారు ప్రకటించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ లో



కష్టపడే ప్రతి ఒక్కరినీ గుర్తించి ప్రాధాన్యత కలిపిస్తాం. పోరాటాల ద్వారానే నాయకత్వం బలోపేతం అవుతుందని స్పష్టం చేశారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టడంలో ప్రతి ఒక్కరూ కీలక పాత్ర పోషించాలని. రాజకీయాల్లో ఉన్న వారెవరైనా ప్రజల సంక్షేమమే ప్రథమ లక్ష్యంగా పని చేయాలని సూచించారు. ముస్లింలకు రాజ్యాంగం ఇచ్చిన స్వేఛను హరించడానికే వక్ఫ్ సవరణ బిల్లును తీసుక రావడం జరిగినదని,ముస్లింల మనోభావాలు దెబ్బతీయడానికి మోడీ అజెండాగా పెట్టుకున్నారని,మైనారిటీల ప్రయోజనాలను దెబ్బతీసే బిల్లుకు టీడీపీ,జనసేన మద్దతు ఇవ్వడం దారుణమని అదేవిదంగా వక్ఫ్ సవరణ బిల్లుకు మద్దతు ఇవ్వాలని టిడిపి పార్టీ విప్ జారీచేయడంసరైన పద్ధతి కాదని ఈ బిల్లును కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని, కూటమి ప్రభుత్వం ప్రతి విషయంలోనూ అవినీతికి పాల్పడుతున్నారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ని అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యం గా, పని చేయాలనీ కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చారు.

# వర్క్ ఫ్రం హోం' సర్వేకు ప్రజలు సహకరించాలి

## నగరపాలక అదనపు కమిషనర్ ఆర్జీవి కృష్ణ



కర్నూలు .పల్లె వెలుగు ..... ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా పౌరులకు మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చేపట్టిన 'వర్క్ ఫ్రం హోం' సర్వేను నగరంలో జరుగుతుందని నగరపాలక అదనపు కమిషనర్ ఆర్జీవి కృష? వెల్లడించారు. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. నగరంలో 18 నుండి 50 ఏళ్లలోపు 2.73 లక్షల మంది పౌరులను సర్వే చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించిందని, ఇప్పటికి 1.73 లక్షల మందికి సర్వే పూర్తి అవ్వగా, మిగిలిన 1 లక్ష మందికి సర్వే చేపట్టడం జరుగుతుందని పేర్కొన్నారు. ఉద్యోగులు వర్క్ ఫ్రం హోం చేస్తున్నవారి వివరాలతో పాటుగా వారి అభిప్రాయాలను సైతం సచివాలయ సిబ్బంది సేకరించడం జరుగుతుందని, అందుకనుగుణంగా మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని చెప్పారు. కావున నగర ప్రజలు ఈ సర్వేకు సహకరించాలని అదనపు కమిషనర్ కోరారు.

# ఉమామహేశ్వర స్వామిని దర్శించుకున్న మంత్రి బీసీ

బనగానపల్లె ఏప్రిల్ 2.పల్లె వెలుగు రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి బుధవారం ఉదయం యాగంటి చేరుకుని ఉమామహేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు కార్య నిర్వహణ అధికారి ఆయనకు ఘన స్వాగతం పలికారు. అనంతరం మంత్రి స్వామివారికి ప్రత్యేక పూజలు జరిపించారు. ఆలయ ఈవో చంద్రుడు, ఉపసర్పంచ్ చంద్రమౌళీశ్వర్ రెడ్డి ఆయనకు స్వాగతం పలికిన వారిలో ఉన్నారు



# ధాన్యం కొనుగోలులో ఏ విధమైన ఇబ్బందులు లేకుండా వ్యవహరించాలి :

## జిల్లా జాయింట్ కలెక్టర్ టి రాహుల్ కుమార్ రెడ్డి,



పాలకోడేరు: చీఫ్ బ్యూరో ఏప్రిల్ 2, .పల్లె వెలుగు రబీ సీజన్ ధాన్యం కొనుగోలులో ఏ విధమైన ఇబ్బందులు లేకుండా వ్యవహరించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి సిబ్బందిని ఆదేశించారులి బుధవారం రబీ సీజన్ కు సంబంధించి పాలకోడేరు మండలం వ్యవసాయ శాఖ కార్యాలయంలో ధాన్యం కొనుగోలు ఏర్పాట్లపై జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి సంబంధిత శాఖల అధికారులు, సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు నిమిత్తం అన్ని ఏర్పాట్లుతో సంసిద్ధంగా ఉండాలన్నారు. ధాన్యం కొనుగోలులో రెండు విషయాలు పై సిబ్బందికి దిశ నిర్దేశాలను చేసి పలు సూచనలను జారీ చేశారు. మండలంలోని వ్యవసాయ సహాయకులు, ధాన్యం కొనుగోలు సిబ్బందితో పాటు టెక్నికల్ అసిస్టెంట్లు, డేటా ఎంట్రీ ఆపరేటర్లు పూర్తి బాధ్యతతో వ్యవహరించాలని ధాన్యం కొనుగోలు ఏ విధమైన ఇబ్బందులు లేకుండా నిర్వహించాలని ఆదేశించారు. రైస్ మిల్లర్ నుండి సరఫరా చేయబడుచున్న గోనె సంచులను ముందుగా పరిశీలించాలన్నారు. డ్యామేజ్ ఉన్న సంచులను గుర్తించి ఆలస్యం చేయకుండా ఆమిల్లులకు తిరిగి జమ చేయాలని అన్నారు. ఈ విషయంలో పి ఏ సి ఎస్ లు మరియు సీఈఓ లు రైస్ మిల్లర్ల తో మాట్లాడి సమన్వయం చేసుకోవాలన్నారు. పాలకోడేరు మండలానికి కేటాయించిన మూడు లక్షల గోనె సంచులను సంబంధిత రైతు సేవా కేంద్రాలకు తరలించుటకు అన్ని చర్యలను తీసుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ తహసిల్దార్లు, మండల లెవెల్ ఆఫీసర్లను ఆదేశించారు. ఈ సమావేశంలో తహసీల్దార్ ఎన్.బి విజయలక్ష్మి, ఎంఏఓ వి.రమణరావు, మండల లెవెల్ ఆఫీసర్ పణికుమార్, సెక్రటరీలు, సహకార సంఘాలు, రెవిన్యూ మరియు వ్యవసాయ శాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# చౌడేశ్వరి అమ్మవారిని దర్శించుకున్న వైద్య ఆరోగ్య శాఖ మంత్రి



బనగానపల్లె ఏప్రిల్ 2 .పల్లె వెలుగు బనగానపల్లె మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన నందవరం శ్రీ చౌడేశ్వరి దేవి అమ్మవారిని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ బుధవారం దర్శించుకున్నారు. నందవరం చౌడేశ్వరి అమ్మవారి జ్యోతి మహోత్సవాల సందర్భంగా నందవరం విచ్చేసిన మంత్రికి బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలు నుండి ఘన స్వాగతం లభించింది. ఆలయ అర్చకులు కార్యనిర్వాహణాధికారిని మంత్రికి పూర?కుంభంతో స్వాగతం పలికారు అనంతరం ఆయన అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకుముందు ఆయన నందవరం చేరుకోగానే స్థానిక బిజెపి పార్టీ నాయకులు జిల్లా ప్రధాన కార్యదర్శి శివక్రిష? యాదవ్ ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు అసెంబ్లీ కన్వీనర్ బీవీ సుబ్బారెడ్డి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లింగన్న బనగానపల్లె అసెంబ్లీ లోనీ అన్ని మండలా ల అధ్యక్షులు హరి కృష? గౌడ్ యాదగిరి రవికుమార్ లోకేశ్వర్ రెడ్డి చిన్నయ్య యాదవ్ మరియు బిజెపి సీనియర్ నాయకులు బాల వెంకటేశ్వర్లు శరత్చంద్ర కుమార్ చల్లా దామోదర్ రెడ్డి శ్రీరాములు చిన్న మద్దిలేటి శేషన్న యాదవ్ శ్రీనివాసులు, సుబ్బారాయుడు తదితర నాయకులు కార్యకర్తలు .కలిసి పుష్ప గుచ్చాలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర మంత్రి అయిన తర్వాత మొట్టమొదటిసారిగా మా నియోజకవర్గానికి మంత్రి సత్య కుమార్ యాదవ్ రావడం మాకు ఎంతో ఆనందంగా ఉందని వారికి శ్రీ చౌడేశ్వరి మాత అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని అలాగే యాగంటి శ్రీ ఉమామహేశ్వర స్వామి ఆశీస్సులు కూడా ఉండాలని కోరుకున్నారన్నారు.



# శ్రీశైల దర్శనంకు రండి

## పార్లమెంట్ స్పీకర్ ఓంప్రకాష్ బిర్లాకు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ఆహ్వానం

నంద్యాల ప్రతినిధి. ఏప్రిల్ 02 . (.పల్లె వెలుగు ):ఢిల్లీలోని పార్లమెంట్ ఆవరణలో లోక్ సభ స్పీకర్ కార్యాలయంలో బుధవారం స్పీకర్ ఓం ప్రకాష్ బిర్లాను నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి మర్యాద పూర్వకంగా కలిశారు. భూకైలాసంగా పిలువబడుతూ , అస్టాదశ శక్తి పీఠం, జ్యోతిర్లింగ క్షేత్రంగా విరాజిల్లుతున్న శ్రీశైల పుణ్య క్షేత్రంకు కుటుంబ సమేతంగా వచ్చి శ్రీ భ్రమరాంబ, మల్లికార్జున స్వామి వార్లను దర్శించుకోవాలని ఆహ్వానించారు. అనంతరం లోక్ సభ స్పీకర్ ఓం ప్రకాష్ బిర్లాకు శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున స్వామి వార్ల చిత్రపటం, లడ్డు ప్రసాదం ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అందజేశారు.



# రక్షణ రంగంలో పెండింగ్ ప్రాజెక్టులు త్వరగా పూర్తి చేయండి..



**రాష్ట్ర మంత్రి టి.జి భరత్**
**ఢిల్లీలో రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్‌ను కలిసిన టి.జి భరత్**

## ప్రాజెక్టుల పురోగతిపై చర్చించిన మంత్రి

**కర్నూలు పల్లె వెలుగు .....** ఆంధ్రప్రదేశ్‌లో రక్షణ రంగానికి సంబంధించిన ప్రాజెక్టుల పనులు చురుగ్గా కొనసాగించాలని రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్‌ను.. రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ కోరారు. ఢిల్లీలో కేంద్రమంత్రిని కలిసి ఏపీకి సంబంధించిన ప్రాజెక్టులపై ఆయన చర్చించారు. పెండింగ్ ప్రాజెక్టులు వేగవంతం చేయాలని కోరినట్లు మంత్రి తెలిపారు. రక్షణ రంగానికి సంబంధించిన ప్రాజెక్టుల ఏర్పాటు విషయంలో ఉన్న సమస్యలను పరిష్కరించాలని కేంద్ర మంత్రిని కోరినట్లు తెలిపారు. పెండింగ్ ప్రాజెక్టులపై కేంద్ర మంత్రి రాజ్ నాథ్ సింగ్ సానుకూలంగా స్పందించినట్లు టి.జి భరత్ చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌ను అన్ని రంగాల్లో అభివ ృద్ధిలో ముందుకు తీసుకెళ్లేందుకు సీఎం చంద్రబాబు నాయుడు ఎంతో క ృషి చేస్తున్నారని ఇరువురి మధ్య చర్చ వచ్చిందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబుతో ఎన్నో ఏళ్ల నుండి ఉన్న అనుబంధాన్ని కేంద్ర మంత్రి గుర్తుచేశారని



చెప్పారు. ఇక ఏపీకి సంబంధించిన ప్రాజెక్టులపై పురోగతిని పర్యవేక్షించేందుకు ప్రత్యేకంగా చర్యలు తీసుకుంటానని రాజ్ నాథ్ సింగ్ హామీ ఇచ్చినట్లు మంత్రి టి.జి భరత్ తెలిపారు. ప్రతి 15 రోజులకు ఒకసారి అధికారులతో సమీక్షిస్తానని రాజ్ నాథ్ సింగ్ చెప్పారన్నారు. ఏపీలో ఏ రంగంలోనైనా పెట్టుబడులు పెట్టేందుకు అవకాశాలు ఉన్నాయని టి.జి భరత్ అన్నారు. పెట్టుబడిదారులతో నిత్యం సమీక్షిస్తూ ప్రాజెక్టులకు సంబంధించిన అనుమతులు మంజూరు చేయడంతో పాటు సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నామన్నారు.

# కర్నూలు - విజయవాడ మధ్య విమాన సర్వీసులు ప్రారంభించండి

**పౌర విమానయాన శాఖ మంత్రి**
**కింజరాపు రామ్మోహన్ నాయుడును**
**కోరిన రాష్ట్ర మంత్రి టి.జి భరత్**
**ఢిల్లీలో కేంద్ర మంత్రిని కలిసిన టిజి భరత్**

**కర్నూలు పల్లె వెలుగు ..** కర్నూలు నుండి విజయవాడకు విమాన సర్వీసులు ప్రారంభించాలని పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడును కోరినట్లు రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ తెలిపారు. ఢిల్లీలో కేంద్ర మంత్రిని కలిసి కర్నూలు - విజయవాడ విమాన సౌకర్యంపై చర్చించినట్లు పేర్కొన్నారు. ఈ విషయంపై సంబంధిత అధికారులతో సంప్రదింపులు జరుపుతున్నానని కేంద్ర మంత్రి తెలిపినట్లు టి.జి భరత్ చెప్పారు. త్వరలోనే దీనికి సంబంధించి అడుగులు పడే అవకాశం ఉందని చెప్పారన్నారు. కర్నూలు - విజయవాడ విమాన సౌకర్యం కల్పించేందుకు కేంద్ర మంత్రి ఎంతో క ృషి చేస్తున్నారన్నారు. ఓర్వకల్లు ఇండస్ట్రియల్ హబ్‌లో పరిశ్రమలను ఏర్పాటు చేసేందుకు తమ ప్రభుత్వం క ృషి చేస్తోందన్నారు. ఇక్కడ అన్ని రకాల పరిశ్రమలు పెట్టేందుకు అనుకూలమైన పరిస్థితులు ఉన్నాయని ఆయన తెలిపారు. విమాన సర్వీసు కూడా అందుబాటులోకి వస్తే



పారిశ్రామికవేత్తల రాకపోకలకు సౌకర్యంగా ఉంటుందన్నారు.

# ప్రార్థన మందిరాలలో ఉచిత త్రాగునీటికి బిసి రాజారెడ్డి ఔదార్యం



**రూ 65 లక్షలు వెచ్చించి**
**పట్టణంలోని అన్ని ప్రార్థన**
**మందిరాల్లో మినరల్ వాటర్ ప్లాంట్స్**

**బనగానపల్లె ఏప్రిల్ 2 పల్లె వెలుగు** బనగానపల్లె పట్టణంలోని మసీదులు ఆలయాలు చర్చిలలో తాగునీటికి ఎవరు ఇబ్బందులు పడకుండా ఉచిత కూలింగ్ మినరల్ వాటర్ ప్లాంట్స్ ఏర్పాటు చేయనున్నట్లు పట్టణ మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ నా తల్లిదండ్రులు కీ.శే. బిసి గుర్రెడ్డి , బిసి లక్ష్మమ్మ దంపతుల జ్ఞాపకార్థం పట్టణంలోని అన్ని మతాల ప్రార్థన మందిరాల్లో కూలింగ్ మినరల్ వాటర్ ప్లాంట్స్ ఏర్పాటుకు నిర?యం తీసుకున్నట్లు తెలిపారు ఇందుకుగాను బనగానపల్లె పట్టణంలోని మసీదులు, ఆలయాలు, చర్చిలకు రూ.60 లక్షల నుంచి రూ.65 లక్షల రూపాయలు వెచ్చించనున్నట్లు తెలిపారు. నా తల్లిదండ్రుల జ్ఞాపకార్థం పట్టణంలోని ఆయా ప్రార్థనా మందిరాలకు వచ్చే భక్తుల దాహార్తి తీర్చడం కోసం ఉచిత కూలింగ్ మినరల్ వాటర్ ప్లాంట్స్ ఏర్పాటుకు నిర?యం తీసుకున్నట్లు తెలిపారు. బనగానపల్లె పట్టణంలో 48 పెద్ద, మధ్య , చిన్న ప్రార్థన మందిరాలు ఉన్నాయని, ఆయా ప్రార్థన మందిరాలకు సంబంధించి కొంతమంది పెద్దలు తనను సంప్రదించి తాగునీటికి ఇబ్బంది ఉందని మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని కోరడం జరిగిందన్నారు. ఈ మేరకు ఉచితంగా కూలింగ్ మినరల్ వాటర్ ప్లాంట్స్ ఏర్పాటు నిర?యం తీసుకున్నట్లు తెలిపారు. బనగానపల్లె పట్టణంలోని ఆయా మసీదులు, ఆలయాలు, చర్చిలలో రూ.60 లక్షల నుంచి రూ.65 లక్షల రూపాయల విలువ చేసే మినరల్ వాటర్ ప్లాంట్స్ వితరణకు శ్రీకారం చుట్టామన్నారు. ఆయా ప్రార్థనా మందిరాలకు సంబంధించిన పెద్దలు తనను సంప్రదిస్తే వాటిని పరిశీలించి అవసరమైన వారందరికీ వరుస క్రమంలో కూలింగ్ మినరల్ వాటర్ ప్లాంట్స్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. బనగానపల్లె పట్టణంలోని అన్ని ప్రధాన మసీదులు, దేవాలయాలకు, చర్చిలకు మాత్రమే ఈ సదుపాయం కల్పిస్తున్నట్లు తెలిపారు. 1500 లీటర్ల కెపాసిటీ తో గల ప్రీమియం క్వాలిటీ వాటర్ ప్లాంట్ తో పాటు 80 లీటర్ల కెపాసిటీ గల బ్లూ స్టార్ కంపెనీకి చెందిన కూలింగ్ వాటర్ మిషన్ ఏర్పాటు చేస్తామన్నారు. చిన్న ప్రార్థన మందిరాలకు 500 లీటర్ల కెపాసిటీ గల మినరల్ వాటర్ ప్లాంట్ మాత్రమే ఏర్పాటు చేస్తామని తెలిపారు మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటుకు రేకుల షెడ్డు గాని , ఆర్ సి సి స్లాబ్ రూమ్ గాని ప్రార్థనా మందిరాల వారే ఏర్పాటు చేసుకోవాలన్నారు. మినరల్ వాటర్ ప్లాంట్ వరకు నీటి సౌకర్యం వారే



కల్పించుకోవాలన్నారు. షెడ్డు లోపల వైరింగ్, పైపుల ఫిట్టింగ్ తాము చేసి ఇస్తామన్నారు. ప్లాంట్ పై పూర్తి సర్వహక్కులు ప్రార్థన మందిరాల వారికే కలిగి ఉంటాయన్నారు. ప్లాంట్ నిర్వహణ ఇతరత్రా బాధ్యతలు వారే చూసుకోవాల్సి ఉంటుందన్నారు. కార్యక్రమంలో బిసి కాలనీ మాసుమ్ భాషా ఖాద్రీ మసీదు పేష్ మామ్ ఇస్మాయిల్ మియా , మదర్ థెరిస్సా చర్చి ఫాదర్ బాబురాజ్ , ఆంజనేయ స్వామి దేవస్థానం పూజారి పి.ఆనంద ప్రసాద్ శర్మ పాల్గొన్నారు.

# యువత మత్తుమందుకు అలవాటు పడకూడదు బ్రహ్మానంద చారి



బనగానపల్లె మండలం పలుకూరు గ్రామంలో జే కే ఆర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు జె ఎస్ ఎస్ బ్రహ్మానంద చారి ఆధ్వర్యంలో వాకింగ్ మిత్ర బ ృందంతో మద్యపానం ధూమపానం డ్రగ్స్ నిర్మూలనపై అవగాహన సదస్సు కరపత్ర ఆవిష్కరణ పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది ముందుగా కరపత్రాన్ని ఆవిష్కరించి అనంతరం సదస్సును ఉద్దేశించి బ్రహ్మానంద చారి మాట్లాడుతూ మనం డబ్బులు ఇచ్చి వ్యాధులు కొని తెచ్చుకుండేటివి మద్యపానం ధూమపానం డ్రగ్స్ మరియు పొగాకు ఉత్పత్తులు సమాజంలో అన్ని వర్గాల ప్రజలు క ృషి చేయాలని ప్రతి సిగిరెట్ గుండెకు ఒక బుల్లెట్ అని ప్రతి మద్యం బాటిల్ క్యాన్సర్ కు సూచికని మధ్యకాలంలో చిన్నపిల్లలు కూడా డ్రగ్స్ అలవాటు పడ్డాం చాలా బాధాకరమని ప్రతి సంవత్సరం దేశ వ్యాప్తంగా 50 లక్షల మంది వీటి వలన చనిపోవడం బాధాకరమని ప్రతి విద్యావంతుడు తన కుటుంబానికే కాకుండా పదిమందికి వీటి వల్ల కలిగే నష్టాలు తెలియజేయాలని వివరించారు.

# బాధితులకు సీఎం సహాయనిధి చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ



**ఆళ్లగడ్డ ప్రతినిధి ఏప్రిల్ 2 పల్లె వెలుగు** ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ బుధవారం బాధిత కుటుంబాలకు సీఎం సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ చేతుల మీదుగా ఆళ్లగడ్డ నియోజకవర్గంలోని 22 మందికి రూ.22.58 లక్షల విలువ గల చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ, సీఎం చంద్రబాబునాయుడుకు క ృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

# మామిడి చెట్టుకు ఉరివేసుకొని మహిళ మృతి



**చిత్తూరు జిల్లా బ్యూరో, ( పల్లె వెలుగు ఏప్రిల్ 2 :** మామిడి చెట్టుకు ఉరి వేసుకుని ఓ మహిళ మ ృతి చెందిన ఘటన వి. కోట మండలంలో బుధవారం చోటుచేసుకుంది.

పచారమాకులపల్లి వద్ద పొలాల్లో మహిళను గమనించిన స్థానికులు వి.కోట పోలీసులకు సమాచారం అందించారు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. మరింత సమాచారం తెలియాల్సి ఉంది.

# అహోబిలేశుని దర్శించుకున్న ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ దంపతులు



**ఆళ్లగడ్డ ప్రతినిధిఏప్రిల్ 2 పల్లె వెలుగు** ప్రముఖ వైష?వ క్షేత్రమైన అహోబిలం శ్రీ లక్ష్మీ నరసింహ స్వామిని ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ దంపతులు బుధవారం దర్శించుకుని పూజలు చేశారు. ఆలయానికి ఆమె చేరుకోగానే అర్చక బ ృందం ఆలయం మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం స్వయంభు నరసింహ స్వామి చెంచులక్ష్మి అమ్మవార్లను దర్శించుకున్నారు. అనంతరం అహోబిలంలోని వెలసిన మల్యాలమ్మను దర్శించుకుని పూజలు చేశారు. చెంచు మహిళలకు చీరలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు, భూమా అభిమానులు పాల్గొన్నారు

# రైలు ప్రయాణికులకు శుభవార్త డీసీఎం శ్రీకాంత్ రెడ్డి



**గుంతకల్ అనంతపూర్ జిల్లా ఏప్రిల్ 2 పల్లె వెలుగు** రైలు ప్రయాణికులకు గుంతకల్ రైల్వే డివిజన్ డీసీఎం శ్రీకాంత్ రెడ్డి శుభవార్త చెప్పారు. అమ ృత్ నిధులలతో అత్యాధునిక సౌకర్యాలు కల్పిస్తామని, తెలియజేశారు. ఏ ఈ ఎన్ విల్సన్ బాబు తో కలిసి పరిశీలించిన ఆయన ఈ డివిజన్లో 17 స్టేషన్లో నిర్మాణ పనులు తాగుతున్నాయని చెప్పారు. రైల్వే స్టేషన్ లో ఆధునికరణ కోసం రెండు దశలలో 446 కోట్లు ఖర్చు చేస్తామని, స్టేషన్లో ఆరుచోట్ల ఎస్కెలెటర్ ఏర్పాటు చేస్తామన్నారు. దివ్యాంగుల కోసం ప్రత్యేక సౌకర్యాలు కల్పిస్తామన్నారు.

# ఉపాధి హామీ పథకం ఏపీవోగా గౌరీ బాయ్.



**రుద్రవరం ప్రతినిధి ఏప్రిల్ 02పల్లె వెలుగు** రుద్రవరం మండల మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం మండల ఏపీఓగా గౌరీ భాయ్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఏపీవోగా విధులు నిర్వహిస్తున్న ప్రతాప్ బనగానపల్లె మండలానికి బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో జూపాడు బంగ్లా మండలం నుంచి ఏపీఓ గౌరీ బాయ్ రుద్రవరం మండలానికి ఉపాధి హామీ పథకం ఉన్నత అధికారులు బదిలీ చేయడంతో ఆమె బాధ్యతలు స్వీకరించారు. అలాగే సిరివెళ్ల మండలం నుంచి బదిలీపై రుద్రవరం మండలానికి నియమించడంతో కంప్యూటర్ ఆపరేటర్ ఎస్.కె హసీనా బాధ్యతలు స్వీకరించారు. టెక్నికల్ అసిస్టెంట్లు ఘన మద్దిలేటి, శ్రీకాంత్ రెడ్డి, నరసింహులు, నరసింహారెడ్డి వీరు బదిలీపై రుద్రవరం మండలానికి నియమించడంతో వారు బాధ్యతలు చేపట్టారు.

# నూతనంగా ఓపెనింగ్ చేసిన శ్రీ విశ్వేశ్వర పెయింటింగ్ హార్డ్వేర్




**నంద్యాల జిల్లా ఆళ్లగడ్డ సిరివెళ్ల:-** (నంది పత్రిక) సిరివెళ్ల మండల పరిధిలోని సిరివెళ్ల మెట్ట వద్ద కోటపాడు కు వెళ్లే దారిలో కాంప్లెక్స్ లో గల మొదటి షాప్ నూతనంగా ఓపెనింగ్ చేసిన శ్రీ విశ్వేశ్వర పెయింటింగ్ హార్డ్వేర్ షాపును ఈశ్వర్ ఆధ్వర్యంలో బుధవారం నాడు ఉదయం 11 గంటలకు ప్రారంభించిన నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా సిరివెళ్ల మండలంలోని ప్రజలు ఇతర మండలాల నుంచి వచ్చే ప్రజానికం శ్రీ విశ్వేశ్వర పెయింటింగ్ హార్డ్వేర్ షాపు పై ఆదరణ చూపించాలని ఈశ్వర్ తెలిపారు. అన్ని రకాల పెయింట్ లో ఇక్కడ లభించును. ఈ కార్యక్రమంలో ఈశ్వర్ తో పాటు పెయింటింగ్ మేస్త్రిర్లు కస్టమర్లు తదితరులు పాల్గొన్నారు.

# దానాల కెల్లా అన్నదానం గొప్పది ఎమ్మెల్యే భూమా దంపతులు



**ఆళ్లగడ్డ ప్రతినిధి ఏప్రిల్ 2 పల్లె వెలుగు** ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ పుట్టినరోజు సందర్భంగా ఆళ్లగడ్డ పట్టణంలోని సంత మార్కెట్ సమీపంలోని పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద గుండా మణి, శివయ్య మేనల్లుడు చక్రవర్తి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమంలో ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ భార్గవ్ రామ్ దంపతులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమంలో పాల్గొని అన్నం వడ్డించిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ భార్గవ్ రామ్ దంపతులు వారు మాట్లాడుతూ. దానాలలో కెల్లా అన్నదానం గొప్పదని తన పుట్టినరోజు సందర్భంగా చక్రవర్తి అన్నదానం చేయడం మనసూర్తిగా అభినందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలోఆర్యవైశ్య సంఘం మాజీ అధ్యక్షులు గుండామణి, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు దేవి శెట్టి హరీష్ బాబు. టీఎస్ సత్యం పాలూరు ఆలువాలచరణ్, రవి,పలుకూరు, సురేష్, మెడికల్ చక్రి,గుండా రవి, వ్యాపారవేత్తవరప్రసాద్, పాల్గొన్నారు.

# కుప్పంలో ఆర్టీసీ ఉద్యోగులు నిరసన



**చిత్తూరు జిల్లా బ్యూరో, ( పల్లె వెలుగు ఏప్రిల్ 2 :** కుప్పం పట్టణంలోని ఆర్టీసీ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎర్ర బ్యాడ్జీలతో కుప్పం డిపో ఎదుట బుధవారం నిరసన వ్యక్తం చేశారు. ఆర్టీసీ అధికారులు తమకు పరిష్కారం చూపలేదన్నారు. అందుకే రెండు రోజులపాటు ఎర్ర బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేయనున్నట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు వేలు ఓ ప్రకటనలో తెలిపారు.

# కుప్పంలో అభివృద్ధి పనులు



**చిత్తూరు జిల్లా బ్యూరో, (పల్లె వెలుగు ఏప్రిల్ 2 :** కుప్పం నియోజకవర్గంలో అనేక అభివ ృద్ధి పనులు చేపడుతున్నామని పిడి వికాస్ మర్మత్ బుధవారం విలేకరుల సమావేశంలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ... కుప్పం మున్సిపాలిటీని మోడ్రన్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు రూపొందించామన్నారు. కుప్పం ప్రభుత్వ ఆసుపత్రిలో రెండు రోజులపాటు నిర్వహించిన సదరం క్యాంపుల్లో రికార్డు స్థాయిలో కుప్పం నియోజకవర్గంలోని 5,175 మంది వికలాంగులకు వైద్య పరీక్షలు చేపట్టామని తెలిపారు.

# విద్యార్థులను తీర్చిదిద్దే వ్యక్తి ఉపాధ్యాయుడే

**పల్లె వెలుగు ఏప్రిల్ 02** డోన్ పట్టణం పాతపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకట సుబ్బారెడ్డి అధ్యక్షతన సోషియల్ స్కూల్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న తూర్పు సంజీవరెడ్డి వారి పదవీ విరమణ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన యూటీఎఫ్ రాష్ట్ర పూర్వ గౌరవాధ్యక్షులు నరసింహుడు, నెహ్రూ నగర్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు సురేష్ బాబు, పూర్వ ప్రధానోపాధ్యాయులు రామచంద్రుడు, రామక్రిషా?రెడ్డి, య మాట్లాడుతూ, సంజీవరెడ్డి 28 సంవత్సరాలుగా ఉపాధ్యాయ వ ృత్తిలో ఉండి,మంచి సౌమ్యునిగా, మ ృధు స్వభావిగా, ఎక్కడ పనిచేసినా, ఆనందంగా పనిచేశారు. 1997 లో %జా+ు% గా ఉద్యోగం లో చేరి, దొర పల్లె, మల్లెంపల్లె, ఓబులాపురం, గుమ్మకొండ గ్రామాల్లో పని చేశారు. 2019లో స్కూల్ అసిస్టెంట్ సోషియల్ పదోన్నతి పొంది, డోన్ పాతపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గత 6 సంవత్సరాలుగా పనిచేస్తూ 31.3.2025 న పదవీ విరమణ చేశారు.ఆ తరువాత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు కలిసి సంజీవరెడ్డి దంపతులకు సన్మానం చేశారు. బంగారు ఉంగరం ఇచ్చి, శాలువా కప్పి పూలమాల సమర్పించి సన్మానించారు. వారితో పాటు గతంలో పనిచేసిన ఉపాధ్యాయులు,డోన్ మండలం ఎస్టీయు, యూటీఎఫ్ ఉపాధ్యాయ సంఘాలు, బంధుమిత్రులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సుబ్బారెడ్డి, వెంకట రమణ, బాబు,వెంకట లక్ష్మీ, శ్రీనివాసులు, జయసుబ్బరాయుడు, సుబ్బారాయుడు, సుభాన్ శివన్న, శ్రీనివాసులు, దేవేంద్రప్ప,రాధ, అల్లిపిర, రఘునాథ్, సురేష్, ఎస్తేరమ్మ,లక్ష్మీకాంతరెడ్డి, మద్దిలేటి, విజయకుమార్ , ఆదినారాయణ,శ్రీనివాసులు, రమేష్ , భాను ప్రకాష్ రెడ్డి, భారతి,లక్ష్మీ ప్రభావతి, హుస్సేన్ భాను, ముని రాజు, ప్రసాద్,శర్మ,తదితరులు పాల్గొన్నారు.




# కానిస్టేబుల్ అభ్యర్థులకు మెయిన్స్ పరీక్షలు తేదీ ప్రకటించకపోతే చలో విజయవాడ ప్రకటిస్తాం. వైఎఫ్ఐ

**కడప పల్లె వెలుగు ప్రతినిధి ఏప్రిల్ 2** రాష్ట్ర ప్రభుత్వం కానిస్టేబుల్ అభ్యర్థులకు మెయిన్స్ పరీక్షలు నిర్వహించకుండా నిర్లక్ష్యం వహిస్తున్నదని పరీక్షల తేదీ ప్రకటించకుంటే నిరుద్యోగుల పక్షాన %ఙఖీ×% ఆధ్వర్యంలో ఛలో విజయవాడకి పిలుపునిస్తామని %ఙఖీ×% జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మోడీ ముడియం.చిన్ని, వీరనాల శివకుమార్ లు తెలిపారు.కానిస్టేబుల్ అభ్యర్థులకు మెయిన్స్ పరీక్షల తేదీ ప్రకటించాలని కోరుతూ కడప లో నిరుద్యోగుల తో కలిసి మహావీర్ సర్కిల్ నుండి ర్యాలీగా వెళ్లి కలెక్టరేట్ వద్ద నిరసన కార్యక్రమం చేపట్టి అనంతరం జయింట్ కలెక్టర్ గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ కానిస్టేబుల్ అభ్యర్థుల పట్ల కూటమి ప్రభుత్వం నిరక్ష్యంగా వ్యవహరిస్తుందని అభ్యర్థులకు అరచేయిలో వైకుంఠం చూపిస్తుందని అన్నారు.గత ప్రభుత్వం హయంలో 2022 లో ఇచ్చిన నోటిఫికేషన్ గడిచిన మూడు సంవత్సరాలు అవుతున్నా ఇంతవరకు కానిస్టేబుల్ పరీక్షలు నిర్వహించి పోస్టులు భర్తీ చేయలేదని అన్నారు.ప్రతిపక్షంలో వుండగా యువగలంలో నారా లోకేష్ గారు అధికారం లోకి ఆరు నెలలలో కోర్టు కేసులు క్లియర్ చేసి పోస్టులు భర్తీ చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి తొమ్మిది నెలలు అవుతున్న ఇంతవరకు అతీగతీ లేదన్నారు.మాది మంచి ప్రభుత్వమని కార్యక్రమాలు చేసుకోవడం కాదని నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇచ్చినప్పుడే మంచి ప్రభుత్వం అవుతుందని లేకుంటే ముంచే ప్రభుత్వం అవుతుందని అన్నారు.తమ స్వలాభం కోసం సొంత ప్రయోజనాల కోసం కోట్లు ఖర్చుపెట్టి సుప్రీంకోర్టులో లాయర్ ఖర్చు పెట్టుకుని కేసులు వాయిదా తీసుకుంటారు కానీ నిరుద్యోగులకు సుప్రీంకోర్టులో కేసులు మాత్రం లాయర్ ని పెట్టి కేసు పరిష్కారం చూపే చర్యలు మాత్రం చేపట్టరు. ఇది ఎక్కడి న్యాయం అన్నారు. తక్షణమే సుప్రీంకోర్టులో ఉన్న కేసులు పరిష్కరించి పాత పద్ధతిలో రిజర్వేషన్ నిర్వహించి కానిస్టేబుల్ అభ్యర్థులకు మెయిన్స్ పరీక్షల తేదీని ప్రకటించాలని లేకుంటే ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేసి చలో విజయవాడ సైతం పిలుపునిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు రెబ్బ నరసింహులు నగర కార్యదర్శి విజయ్ నగర సహాయ కార్యదర్శి శ్రీకాంత్ ఉపాధ్యక్షులు వంశీ, విద్యుత్ రామక ృష?, నిరుద్యోగ అభ్యర్థులు ఉదయ్ కుమార్ నాగార్జున అంజి ,శేఖర్ ,సాయి సాయిరాం తదితరులు పాల్గొన్నారు.




# పేద ప్రజలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం: అంబటి మహేందర్ రెడ్డి.

**కేసముద్రం, ఏప్రిల్ 02 పల్లె వెలుగు :** కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని అమీనాపురంలో బుధవారం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని కేసముద్రం సింగిల్ విండో వైస్ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందరరేగా మహేందర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందరరేగా ప్రకటించిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ పేద ప్రజలకు అండగా నిలబడుతుందని చెప్పడంలో అతిశయోక్తి లేదన్నారు. రాష్ట్రంలో రైతులు పండించిన సన్నధాన్యానికి మద్దతు ధరతో పాటు రూ.500 బోనస్ ఇచ్చి ఖరీదు చేసిన వరి ధాన్యాన్ని తిరిగి రాష్ట్ర ప్రభుత్వం బియ్యంగా అందిస్తుందన్నారు. పేద ప్రజల కుటుంబాలలో పండుగ వాతావరణం ఎల్లప్పుడూ ఉండాలనే ఉద్దేశ్యంతో పేదల కడుపు నిండా భోజనం చేయాలనే సదుద్దేశంతోనే ఈ బ ృహత్తర కార్యక్రమాన్ని ప్రవేశ పెట్టినట్లు తెలిపారు. అమీనాపురం గ్రామంలో గత నాలుగు ఐదు సంవత్సరముల నుండి డీలర్ వ్యవస్థ చిన్నాభిన్నమై అమీనాపురం ప్రజలందరూ పక్క గ్రామాలలో బియ్యం తీసుకొస్తూ అనేక ఇబ్బందులకు గురి అయిన విషయాన్ని స్థానిక శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్ ద ృష్టికి తీసుకువెళ్లగా ఆ సమస్యను పరిష్కరించి గ్రామంలోనే బియ్యం అందరూ తీసుకునే విధంగా చర్యలు తీసుకుంటానని ఎమ్మెల్యే హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సామ సుధాకర్ రెడ్డి, జన్ను కట్టయ్య, కళ్ళెం శ్రీనివాస్ రెడ్డి, పోకల శ్రీనివాస్, ఇనుముల కరా?కర్, ఆరుద్రపు కుమారస్వామి, యార సాగర్, లకావత్ బాలు, ఏలియా, శ్రీనివాస్, నాగేంద్రబాబు, ప్రవీణ్, అశోక్, శ్రీను, అప్పయ్య, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## వీధి కుక్కల దాడిలో అన్నం పుణ్యమెరుగని బాలుడికి తీవ్ర గాయాలు

**ఉరవకొండ అనంతపురం జిల్లా ఏప్రిల్ 2 నంది తెలుగు దినపత్రిక**

**ఎక్కడ చూసినా వీధి కుక్కల దాడి చివరకు చిన్నపిల్లల్ని కూడా వదల్లేదు.**

వజ్రకరూరు మండలం కొనకొండ్ల లోని గడ్డం వీధిలో నివాసం ఉండే సుకన్న, సుజాత దంపతుల మూడు సంవత్సరాల కుమారుడు 'పోతప్ప' పై ఇంటి ముందు ఆడుకుంటున్నా సమయంలో నాలుగైదు వీధి కుక్కలు ఒక్కసారిగా దాడి చే సి కరిచాయి. ఈ దాడిలో తల, వీపు, పొట్ట,కాళ్లకు తీవ్ర తీవ్ర గాయాలయయ్యాయి. దీంతో వెంటనే బాబును గుంతకల్ ఆసుపత్రికి తరలించారు. అనంతరం మెరుగైన సేవ కోసం అనంతపురం కు తరలించారు.



## రుద్రవరంలో ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ జన్మదిన వేడుకలు

**రుద్రవరం ప్రతినిధి ఏప్రిల్ 02 పల్లె వెలుగు** రుద్రవరం మండల కేంద్రంలో గల అమ్మవారి శాల సెంటర్ లో బుధవారం ఆళ్లగడ్డ శాసన సభ్యురాలు శ్రీమతి భూమా అఖిలప్రియ జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందరరేగా టీడీపీ నాయకులు మరియు అభిమానులు అందరు కలిసి కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించుకొని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పోలా గురుమూర్తి, మండల సెక్రెటరీ అల్లడి చంద్ర శేఖర్, నంద్యాల జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి కొమ్మలపాటి రాజారావు, కొండ మాయపల్లె ఉపసర్పంచ్ బండారు బాలరాజు, బీరవోలు లక్ష్మీకాంత్, ఏరువ క ృష?మూర్తి, చోళ వేటి వెంకటశెట్టి, కానాల వెంకటసుబ్బయ్య, వార్డు మెంబర్ దస్తగిరి, కొండబోయిన వెంకటరమణ, కన్నెబోయిన రామయ్య, కార్యకర్తలుతదితరులు పాల్గొన్నారు




## పేద ప్రజల ఆహార భద్రతకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పెద్దపీట.

**మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు.**



**కేసముద్రం, ఏప్రిల్ 02 పల్లె వెలుగు ):** కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రేషన్ కార్డు లబ్ధిదారులకు ఉచితంగా సన్న బియ్యం పథకాన్ని బుధవారం ధన్నసరి సింగిల్ విండో బ్యాంక్ వైస్ చైర్మన్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. అంనతరం నాగేశ్వర్ రావు మాట్లాడుతూ భారతదేశంలో ఇటువంటి కార్యక్రమాన్ని ప్రవేశ పెట్టిన మొదటి రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం అన్నారు. ఉగాది పండుగ రోజు హుజూర్ నగర్ వేదికగా సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిలు ప్రతిషా'త్మక కార్యక్రమాన్ని ప్రారంబించారన్నారు. శ్రీమంతులే కాదు పేదలు కూడా సన్న బియ్యం తినాలన్నది ప్రజా ప్రభుత్వం ఆకాంక్ష, లక్ష్యమన్నారు. పేదలకు ఆహార భద్రత కల్పించడానికి కాంగ్రెస్ ఎల్లప్పుడు క ృషి చేస్తుందన్నారు. బియ్యం పంపిణీలో ఎలాంటి అవకతవకలు జరగకుండా ప్రతి లబ్ధిదారునికి చేరాలని కోరుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ముఖ్య మంతి సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే మురళి నాయక్, ఎంపీ బలరాం నాయక్ లకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రీజినల్ ట్రాన్స్ పోర్ట్ అథారిటీ మెంబర్ రావుల మురళి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎండీ అయూబ్ ఖాన్, యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు అల్లం గణేష్, బానోత్ బాలు, తరాల సుధాకర్, రషీద్ ఖాన్, ఎండీ నవాజ్ అహ్మద్, వెలిశాల కమల్, ఎలేందర్, తోట సుధాకర్, గొట్టం రమేష్, బానోత్ నరేష్, పిల్లి రమేష్, తోట అఖిల్, పోలేపాక శంకర్, హరి క ృష?, ఎండీ సమీర్ తదితరులు పాల్గొన్నారు.

## ఫార్మర్ రిజిస్ట్రేషన్ 100 శాతం పూర్తి చేయాలి జిల్లా వ్యవసాయ అధికారి మురళీకృష్ణ



**మహానంది, ఏప్రిల్ 02 పల్లె వెలుగు** ఫార్మర్ రిజిస్ట్రేషన్ 100 శాతం పూర్తి చేయాలని జిల్లా వ్యవసాయ అధికారి మురళీక ృష? పేర్కొన్నారు.బుధవారం మహానంది మండల కేంద్రం తిమ్మాపురం గ్రామ సచివాలయంలో మండలంలోని 11 రైతు సేవా కేంద్రాల గ్రామ వ్యవసాయ మరియు ఉద్యాన సహాయకులకు ఫార్మర్ రిజిస్ట్రేషన్ పై సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ..రెండు రోజుల్లో ఫార్మర్ రిజిస్ట్రేషన్ 100 శాతం పూర్తి చేయాలన్నారు.రైతులు ఫార్మర్ రిజిస్ట్రేషన్ విధిగా సంబంధిత రైతు సేవ కేంద్రాల్లో చేపించుకోవాలన్నారు.ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేపించుకొని ఎడల వ్యవసాయ శాఖ ద్వారా వచ్చే సంక్షేమ పథకాలు అందవని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి నాగేశ్వర రెడ్డి ,ఏఈఓ వెంకటేశ్వర్లు,వివిధ గ్రామాల రైతు సేవా కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరి కి నాణ్యమైన వైద్యం అందించడమే కూటమి ప్రభుత్వ అంతిమ లక్ష్యం : ఎమ్మెల్యే సురేంద్రబాబు

**కళ్యాణదుర్గం ఏప్రిల్ 2 పల్లె వెలుగు** ప్రజలందరికీ నాణ్యమైన వైద్యం అందించడమే కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని, కళ్యాణ్ దుర్గం ఎమ్మెల్యే సురేంద్రబాబు తెలియజేశారు. బుధవారం కంబదూరు మండలం నూతిమడుగు గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య భవనకి నిర్మాణానికి ఎమ్మెల్యే భూమి పూజ చేశారు. ఆస్పత్రి నిర్మాణానికి మాజీ మంత్రి పి.వి చౌదరి మనవడు పీ వీ ఆదిశేషు తన సొంత భూమి1.22 ఎకరాలు దానం ఇచ్చారు. ఆస్పత్రి నిర్మాణానికి ?1.94కోట్లు నిధులు ఎమ్మెల్యే మంజూరు చేశారు.



## దువ్వూరు గ్రామ పరిధిలో ఆస్తిపంచి ఇవ్వలేదని మనమల్లు తాత పై దాడి చేయడంతో బాల వెంకటన్న 86 మృతి..

**దువ్వూరు పల్లె వెలుగు ప్రతినిధి ఏప్రిల్ 2** తనకున్న ఆరు ఇల్లులు మూడున్నర ఎకరాల పొలాన్ని తన పేరున ఉంచుకున్న బాల వెంకటన్న.. తన నివాసం ఉంటున్న ఇంటి వద్ద కులాయి నీళ్లు పట్టుకున్న విషయంలో చోటు చేసుకున్న ఘర్షణ..వివాహం జరిగే ఎన్ని సంవత్సరాలైనా ఆస్తి ఎందుకు పంచవలేదంటూ మనమల్లు తాత మధ్య వాగ్వివాదం.. బాల వెంకటన్నను పిడుగులు గుద్దడంతో మ ృతి .. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు

## యాదవులు అభివృద్ధి చెందాలంటే టిడిపి తోనే సాధ్యం




**జూపాడుబంగ్లా మార్చి 2 పల్లె వెలుగు** రాష్ట్రంలోని యాదవులు అభివ ృద్ధి చెందాలంటే టిడిపితోనే సాధ్యమని రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ కడియం వెంకటేశ్వర్లు యాదవ్ అన్నారు. బుధవారం నాడు విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఉదయం 9 గంటల సమయంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరపు అచ్చం నాయుడు ఆధ్వర్యంలో ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది. యాదవులు గోవులను, గొర్రెలను పెంపకాల ద్వారా జీవన కొనసాగిస్తున్న తరుణంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు యాదవుల అభివ ృద్ధి చెందాలంటే యాదవుల కోసం ఒక కార్పొరేషన్ ఏర్పాటు చేసి వారికి ఒక చైర్మన్ 15 మంది డైరెక్టర్లతో కార్పొరేషన్ను ఏర్పాటు చేశారు. గత 43 సంవత్సరాల నుండి పార్టీ కోసం కష్టపడి పనిచేసిన నాకు గుర్తింపుగా తెలుగుదేశం పార్టీ నన్ను యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ గా నియమించడం గర్వించదగ్గ విషయం అన్నారు. యాదవ కార్పొరేషన్ ద్వారా యాదవులకు సూక్ష్మ రుణాలు స్థూల రుణాలు ఇచ్చి పేదల యాదవు లను అభివ ృద్ధి బాటలో నడిపించే విధంగా క ృషి చేస్తానని ఆయన కొనియాడారు. గుంజపల్లె నాగేంద్ర గౌడు, నీటి సంఘం చైర్మన్ కాగుల శంకర్ యాదవ్, చిన్న దస్తగిరి సంపత్ కుమార్ యాదవ్, వడ్డే శంకర్, వడ్డే నవీన్, తదితరులు పాల్గొన్నారు.




## ఉచిత సన్న బియ్యం పంపిణీలో పాల్గొన్న నరసింహ

**వెల్దండ,ఏప్రిల్,03( పల్లె వెలుగు** రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల ఆహార భద్రత కు పెద్దపీట వేస్తుందని కాంగ్రెస్ నాయకులు నరసింహ అన్నారు.బుధవారం మండల పరిధి లోని బైరాపురం గ్రామం లో రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం కార్య క్రమా న్ని నరసింహ ప్రారంభిం చారు.ఈ సందరరేగా ఆయన మాట్లాడారు..రాష్ట్ర ప్రభుత్వం ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి పేద ప్రజల కోసం అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నారని అన్నారు. ఇందులో భాగంగా పేద ప్రజలకు సన్న బియ్యం అందించాలనే మంచి ఉద్దేశంతో ఈ కార్యక్రమా న్ని అమలు చేస్తున్నార ని అన్నారు..ఈ కార్య క్రమంలో నల్ల ఎల్లమ్మ,రాముల్ల,గోల్సం సోమమ్మ,త లారిజంగాయ,రమేష్,జంగయ్య,సోమమ,లలిత,రాములమ్మ,శేఖర్,క ృషా?,అండల్లు,ఇందిరమ్మ కమిటీ సభ్యులు కలమ్మ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ చేసిన ఎంఎల్ఏ.





## తెలంగాణ ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి అంకితభావంతో పని చేస్తుంది. ఎమ్మెల్యే డా.మురళీ నాయక్.

**కేసముద్రం, ఏప్రిల్ 02 పల్లె వెలుగు** తెలంగాణ ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి అంకితభావంతో పనిచేస్తుందని మహబూబాబాద్ ఎంఎల్ఏ డా.మురళీ నాయక్ అన్నారు. బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కేసముద్రం, నెల్లికుదురు, ఇనుగుర్తి, గూడూరు మండలాలు, మహబూబాబాద్ పట్టణంలోని 205 మంది లబ్ధిదారులకు మంజూరైన రూ.56 లక్షల 6 వేల సీఎం సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు, వైద్య చికిత్సల కోసం లేదా అత్యవసర సమయంలో ఆర్థిక సహాయం అవసరమైన సందరాల్లో సీఎం సహాయనిధి ద్వారా అందిస్తున్న సాయాన్ని విశేషంగా కొనియాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో, ప్రతి పేద కుటుంబానికి అండగా నిలబడే విధంగా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని తెలిపారు. సీఎం సహాయనిధి పథకం కేవలం ఆర్థిక సాయం మాత్రమే కాకుండా, సంక్షోభ సమయాల్లో ప్రజలకు ఆశాకిరణంగా ఉంటుందన్నారు. ఈ నిధి ద్వారా అనేక కుటుంబాలకు జీవనోపాధి కోసం మద్దతు లభిస్తోందని, దాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రజల అవసరాలను గుర్తించి తక్షణ సహాయం అందించే విధానం, రాష్ట్రంలోనే ప్రత్యేకమైనదని అభిప్రాయపడ్డారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల ఉద్దేశ్యం, సామాన్య ప్రజలకు ఆర్థిక భారం తగ్గించి, వారి జీవన ప్రమాణాలను మెరుగుపరిచేలా చేయడమేనన్నారు. ఉచిత సన్న బియ్యం పథకం ద్వారా ప్రతి కుటుంబం నాణ్యమైన బియ్యాన్ని ఉచితంగా పొందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుందని, బియ్యం పంపిణీలో ఎలాంటి అవకతవకలు జరగకుండా అధికారులను కఠినంగా పర్యవేక్షించేలా ఆదేశించారు. రైతులు పండించిన ప్రతి చివరి గింజా ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది. సన్నవడ్లు పండిస్తే 500 బోనస్ ఇస్తామని రైతులను ప్రోత్సహిస్తున్నాం. సన్నవడ్లకు బోనస్, అత్యధికంగా రైతు రుణమాఫీ మహబూబాబాద్ జిల్లాలోనే జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా, పట్టణ మండల నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, మాజీ కౌన్సిలర్లు, డైరెక్టర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.






## మహనుభావుల యొక్క జయంతీ లను ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలి:-ప్రజా సంఘాలు

**పాములపాడు ఏప్రిల్ 2 పల్లె వెలుగు:-** పాములపాడు లోని, సేవా భారతి (వై ఆర్ డి ఎస్) కార్యాలయం దగ్గర ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఈనెల-5వ తేదీ జరిగే బాబు జగ్జీవన్ రావ్ జయంతిని, ఈనెల- 11వ తేదీ జరిగే మహాత్మ జ్యోతిరావు పూలే జయంతిని, ఈనెల- 14వ తేదీ జరిగే భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిలను ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సోదరులందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని మాల మహానాడు రాయలసీమ అధ్యక్షుడు కలబండి.అంకన్న, ప్రజాసంఘాల నాయకులు జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ లింగాల.నాగరాజు, నాయి బ్రాహ్మణ సంఘం మండల అధ్యక్షుడు ఎం.వెంకట రమేష్, రజక సంఘం మండల అధ్యక్షుడు వి.రామక ృష?డు, సిపిఎం పార్టీ నాయకులు డి.స్వామన్న, ఏం.రాజు, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు తిరుపతయ్య, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల కార్యదర్శి మురహరి. రాజన్న, వైసిపి మండల నాయకులు పి. అంబయ్య, శెట్టి.శివలింగం, మాల మహానాడు మండలాధ్యక్షుడు మేకల.జాన్ బాబు, వివిధ సంఘాల నాయకులు కిట్టు, తదితర నాయకులు పిలుపునిచ్చారు. ఈ సందరరేగా మాల మహానాడు రాయలసీమ అధ్యక్షుడు కే.అంకన్న, డిస్టిక్ ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మార్కెటింగ్ కమిటీ మెంబర్ ఎల్.నాగరాజు, సిపిఎం పార్టీ నాయకులు డి.స్వామన్న, తదితర నాయకులు మాట్లాడుతూ ఈ ఏప్రిల్ నెల గొప్ప గొప్ప మహనుభావులు పుట్టిన నెల అని అన్నారు. ఏప్రిల్ 5వ తేదీ బాబు జగ్జీవన్ రావ్ జయంతి అని, బాబు జగ్జీవన్ రావ్ స్వాతంత్ర ఉద్యమంలో కీలక పాత్ర పోషించాలని, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన మహనుభావుడు అన్నారు. ఏప్రిల్ 11వ తేదీ మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి అని,మహాత్మా జ్యోతిరావు పూలే అంటరానితనం, కుల వ్యవస్థ నిర్మూలల కోసం పోరాడిన గొప్ప సంఘసంస్కర్తని, ప్రతి ఇంట్లో మహిళలు చదువుకుంటే ఆ కుటుంబము వెలుగు బాటలో నడుస్తుందని, భావించి మహిళల చదువు కోసం విద్యా సంస్థలను స్థాపించి క ృషిచేసిన గొప్ప విద్యావేత్త అన్నారు. అదేవిధంగా ఏప్రిల్ 14వ తేదీ భారతరత్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి అని, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కుల వ్యవస్థకు, అంటరానితనానికి గురి అయి, గొప్ప గొప్ప చదువులు చదివి, వీటిని నిర్మూలన కోసం క ృషి చేస్తూ, వీటిని రూపుమాపడానికి ప్రతి పౌరుడు కి ప్రాథమిక హక్కులను, భారత రాజ్యాంగాన్ని, ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీల కోసం రిజర్వేషన్లను రచించిన గొప్ప మేధావి అని అన్నారు. కనుక ఆ గొప్ప మహనుభావుల జయంతి లను విజయవంతం చేయడానికి రాజకీయాలు అతీతంగా, కుల మతాలకతీతంగా బహుజనులు అందరూ ఈనెల 5వ తేదీ, 11వ తేదీ, 14వ తేదీ లలో ఉదయం 10 గంటలకు పాములపాడులో జరిగే కార్యక్రమాలలో పాల్గొని, మహనుభావుల ఆశయ సాధన కోసం, క ృషి చేయాలన్నారు.



# నేషనల్ హైవే రహదారిని పనులను అడ్డగించొద్దు.





## 340సి జాతీయ రహదారి నిర్మాణ పనులను పూర్తి చేస్తాం, జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా

**పాములపాడు, ఏప్రిల్ 02, (పల్లె వెలుగు)-:** నంద్యాల పాములపాడు మండలం ఎన్‌హెచ్ఏఐ చేపడుతున్న 340-సి జాతీయ రహదారుల నిర్మాణంలో తలెత్తిన భూ సేకరణ, ఇతర సమస్యలను వెంటనే పరిష్కరించి పెండింగ్ లో ఉన్న రహదారి నిర్మాణ పనులు పూర్తి చేస్తామని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అన్నారు. బుధవారం పాములపాడు మండలం రుద్రవరం, జూటూరు గ్రామాల మీదుగా వెళ్లే 340సి జాతీయ రహదారుల పనులలో తలెత్తిన అడ్డంకులపై జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా, జాయింట్ కలెక్టర్ సి. విషు? చరణ్ లతో కలిసి రహదారి నిర్మాణ పనులు పూర్తయ్యేందుకు అడ్డంకిగా ఉన్న స్ట్రక్చర్లను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయి పరిశీలన నిర్వహించి సంబంధిత అధికారులతో వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందరరేగా కలిసిన మీడియా విలేకరులతో జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ కర్నూలు నుండి ఆత్మకూరు 340-సి జాతీయ రహదారి నిర్మాణ పనులు వచ్చిన అడ్డంకులను తొలగించి రహదారి నిర్మాణ పనులను వెంటనే పూర్తి చేస్తామన్నారు. పాములపాడు మండలం చెలిమెల్ల గ్రామ సమీపంలో రహదారి నిర్మాణ పనులకు అడ్డంకిగా ఉన్న 600 మీటర్ల పరిధిలో వున్న నిర్మాణాలు, ఇతర భూ సేకరణ సమస్యలను వెంటనే పరిష్కరించి రహదారి నిర్మాణ పనులు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు. జాతీయ రహదారుల పనులు పూర్తయితే ప్రధానంగా ప్రయాణికులకు, ఎగుమతి దిగుమతులకు సంబంధించి మార్కెటింగ్ రవాణా ఏర్పడి జిల్లా అభివ ృద్ధికి దోహదం పడుతుందన్నారు. రెండవ విడతలో ప్రారంభమయ్యే ఆత్మకూరు నుండి దోర్నాల వరకు చేపట్టే రహదారి పనులకు స్టేక్ హోల్డర్లతో సమావేశం నిర్వహించి సంబంధిత డిపిఆర్ లను కేంద్ర ప్రభుత్వానికి సమర్పించడం జరిగిందన్నారు. ప్రతిపాదనలు మంజూరు అయ్యేలోగా మొదటి విడత జాతీయ రహదారి నిర్మాణ పనులు పూర్తి కావాలన్నారు. రహదారి నిర్మాణ పనులకు వేగవంతంగా పూర్తి అయ్యేందుకు భూ యజమానులు సహకరించారని కలెక్టర్ ఈ సందరరేగా తెలిపారు.

## కొత్తపల్లెలో పలు ప్రభుత్వ భవనాలను ప్రారంభించిన వైద్య ఆరోగ్య శాఖ మంత్రివర్యులు సత్యకుమార్ , ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి

**ప్రొద్దుటూరు పల్లె వెలుగు ప్రతినిధి ఏప్రిల్ 2** ప్రొద్దుటూరు మండల పరిధిలోని కొత్తపల్లె పంచాయితీ నందు ప్రభుత్వ సచివాలయం,రైతు భరోసా, హెల్త్ క్లినిక్ ని ప్రారంభించిన మంత్రివర్యులు సత్యకుమార్ గారు, %మీరా%



నంద్యాల వరదరాజులరెడ్డి కార్యక్రమంలో జమ్మలమడుగు %మీరా% చదిపిరాళ్ళ ఆదినారాయణారెడ్డి ,జిల్లా కలెక్టరు చెరుకూరి శ్రీధర్ కొత్తపల్లె సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి



నియోజకవర్గ కూటమి నాయకులు ఆయా శాఖల అధికారులు కార్యకర్తలు పాల్గొన్నారు

## రెవెన్యూ అంశాలపై ప్రత్యేక దృష్టి సారించండి

### -జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా



**నంద్యాల, ఏప్రిల్, 02 :-** ఫ్రీ హోల్డ్ భూములు, రీ సర్వే, 22ఏ, జాతీయ రహదారుల భూ సేకరణ తదితర రెవెన్యూకు సంబంధించిన అంశాలపై ప్రత్యేక ద ృష్టి సారించి నాణ్యతతో పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి రెవెన్యూ అధికారులను ఆదేశించారు. బుధవారం జూమ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జాయింట్ కలెక్టర్ సి. విష?చరణ్ తో కలిసి ఆర్డీఓలు, మండల తాసిల్దారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ జి రాజకుమారి మాట్లాడుతూ ఫ్రీ హోల్డ్ భూములు, రీ సర్వే, 22ఏ, జాతీయ రహదారుల భూ సేకరణ తదితర రెవెన్యూకు సంబంధించిన అంశాలపై ప్రత్యేక ద ృష్టి సారించి నాణ్యతతో పరిష్కరించాలన్నారు. ఫ్రీ హోల్డ్ భూములకు సంబంధించి కొత్తగా వస్తున్న అసైన్మెంట్ పై ఉత్తమ విఆర్ఓలు, సర్వేయర్లు, సంబంధిత సిబ్బందితో జిల్లా, మండల స్థాయిలో వర్క్ షాప్స్ నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని ఆర్డీఓలను ఆదేశించారు. ఇంటిగ్రేటెడ్ రెన్యువబుల్ ప్రాజెక్ట్స్ లకు సంబంధించి పెండింగ్ ఉన్న సమస్యలను పరిష్కరించాలన్నారు. అదే విధంగా నేషనల్ హైవే, రైల్వేకు సంబంధించి పెండింగ్ లో భూ సేకరణ అంశాలను త్వరితగతిన పరిష్కరించాలన్నారు. రానున్న రోజుల్లో లింక్ రికార్డులు కంప్యూటరీకరణ చేసే అవకాశం ఉందని అందుకు జిల్లా, మండల స్థాయిలోని అన్ని రికార్డు రూమ్లలో సిసి కెమెరాలు ఉండేలా చూడాలన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్న నేపథ్యంలో ప్రధాన కూడళ్లలో చలువ పందిళ్లు, త్రాగు నీరు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలోని అన్ని ప్రాంతాల్లో త్రాగునీటికి ఇబ్బందికి లేకుండా చూడాలన్నారు. జిల్లాలో నిర్వహించే ఉత్తర ప్రత్యుత్తరాలన్నీ కూడా ఈ-ఆఫీసులోనే జరిగేలా చూడాలన్నారు. పర్యాటక రంగాన్ని అభివ ృద్ధికి చేసేందుకు ఇరిగేషన్, ఆర్ అండ్ బీ అధికారులను అనుసంధానం చేసుకొని చర్యలు తీసుకోవాలన్నారు. అదే విధంగా కుసుమ్, కంప్రెస్డ్ బయో గ్యాస్ ప్లాంట్ కు సంబంధించి పెండింగ్ లో ఉన్న స్థల సేకరణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ మండల తహశీల్దార్లను ఆదేశించారు. వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న పౌర సేవలను ప్రజలు పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో డిఆర్ఓ రాము నాయక్, ఎఓ రవి కుమార్, కలెక్టరేట్ సెక్షన్ సూపరింటెండెంట్ లు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ ప్రతాపరుద్ర ఆంజనేయ స్వామి దేవస్థానం చేరిన ధ్వజస్తంభం



**రుద్రవరం ప్రతినిధి ఏప్రిల్ 02 పల్లె వెలుగు** రుద్రవరం మండల కేంద్రంలోని పడమటి వీధిలో గల శ్రీ ప్రతాపరుద్ర ఆంజనేయ స్వామి దేవస్థానంలో ఈ నెల 7 వ తేదీ నుండి జరగబోయే ధ్వజ శిఖరకళశ ప్రతిష్టకు సర్వం సిద్ధం చేశారు. ఇందులో భాగంగా బుధవారం నాడు రాతి ధ్వజ స్తంభాన్ని గ్రామ పొలిమేరలలో నుండి పడమటి వీధిలో గల దేవస్థానం వరకు మేళతాళాలతో తీసుకుని వెళ్లారు. ఈ కార్యక్రమంలో శ్రీ ప్రతాపరుద్ర ఆంజనేయ స్వామి భక్త బ ృందం మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## హెచ్ ఎం పై ఎమ్మెల్యేకు ఫిర్యాదు.

**శిరివెళ్ల : పల్లె వెలుగు** సిరివెళ్ల మండల పరిధిలోని ఎర్రగుంట్ల గ్రామంలో గల ఎస్సీ కాలనీలో ఉన్నటువంటి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పై ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియకు ఫిర్యాదు చేసినట్లు మాజీ ఎంపీటీసీ సలాది ఓబులేసు పేర్కొన్నారు. ప్రధానోపాధ్యాయుడు విద్యా బోధన కన్నా రాజకీయ బోధన విద్యార్థులకు వివరిస్తున్నాడని ఫిర్యాదులో పేర్కొన్నారు. సమయాభావం పాటించకుండా విద్యార్థులను తీర్చిదిద్దాల్సిన హెచ్ఎం గత ప్రభుత్వం నేటి ప్రభుత్వాల సంక్షేమ పథకాల గురించి వివరిస్తూ కూటమిపై వ్యతిరేకంగా ప్రచారం చేస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఎం.ఈ.ఓ వివరణ మండల పరిధిలోని ఎర్రగుంట్ల గ్రామంలో గల ఎస్సీ కాలనీ ప్రధానోపాధ్యాయుడిపై ఎమ్మెల్యేకు ఫిర్యాదు అందిన విషయం వాస్తవమేనని సమాచారం జిల్లా విద్యాశాఖ అధికారికి చేరిందని త్వరలో విచారణ జరుగుతుందని ఈ సందరరేగా ఎం.ఈ.ఓ శంకర్ ప్రసాద్ వివరణ ఇచ్చారు.



# ఆరోగ్య శాఖ మంత్రివర్యులు సానుకూలంగా స్పందిస్తూ ప్రభుత్వ ఆసుపత్రిలో పరిశుభ్రమైన తాగునీటి సరఫరా అనుమతి మంజూరు

ప్రొద్దుటూరు పల్లె వెలుగు ప్రతినిధి ఏప్రిల్ 2 ప్రొద్దుటూరు ప్రభుత్వ ఆసుపత్రిలో పరిశుద్ధమైన తాగునీటి వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు కోసం మన ప్రజాసేవ సమితి ఆధ్వర్యంలో అందుబాటులోకి తేవడానికి మన ప్రజా సేవా సమితి అధికారిక అనుమతి ఇవ్వాలని కోరారు. ఈ మేరకు సమితి ప్రతినిధులు ఆంధ్రప్రదేశ్ ఆరోగ్య శాఖ మంత్రివర్యులు సత్య కుమార్ యాదవ్‌ను కలిసి తమ అభ్యర్థనను వినిపించారు. ఈ అనుమతిని పొందడానికి సంస్కృతి సేవ సంస్థ అధ్యక్షులు వంటేరు శ్రీనివాసులు రెడ్డి, జిల్లా ఆసుపత్రి అభివృద్ధి సభ్యులు డాక్టర్ వరుణ్ కుమార్ రెడ్డి హామీ ఇచ్చారు. అలాగే, మన ప్రజా సేవా సమితి గౌరవాధ్యక్షులు గజ్జల వెంకటేశ్వర రెడ్డి ఈ కార్యక్రమానికి పూర్తి సహకారం అందించారు. ఈ సందర్భంగా ఆరోగ్య శాఖ మంత్రివర్యులు సానుకూలంగా స్పందిస్తూ, "ప్రభుత్వ ఆసుపత్రుల్లో పరిశుభ్రమైన తాగునీటి సరఫరికి అనుమతి మంజూరు చేయిస్తాను. అంతేకాక, వాటర్ ప్లాంట్ ప్రారంభోత్సవానికి కూడా హాజరవుతాను" అని హామీ ఇచ్చారు. మన ప్రజా సేవా సమితి అధ్యక్షుడు ఎం.డి. అయూబ్ ఖాన్ మాట్లాడుతూ, "ప్రభుత్వ ఆసుపత్రుల్లో రోగులకు శుభ్రమైన తాగునీరు అందించాల్సిన అవసరం ఎంతో ఉంది. అందుకే, ఈ వాటర్ ప్లాంట్ కోసం అనుమతి కోరాం. త్వరలోనే దీనిని కార్యరూపంలోకి తీసుకురావడానికి చర్యలు తీసుకుంటాం" అని తెలిపారు. ప్రభుత్వం తరపున అనుమతి లభించిన అనంతరం, ఈ వాటర్ ప్లాంట్‌ను తక్షణమే అమలు చేసి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు ప్రయోజనం కలిగేలా చర్యలు



తీసుకుంటామని మన ప్రజా సేవ సమితి అధ్యక్షులు మరియు కార్యవర్గ సభ్యులు కోరారు.

# సీసీ కెమెరాలు ఏర్పాటు ఆవశ్యకతపై ప్రజలకు అవగాహన.ఎస్ఐ



**వడ్డెమాన్ లో సిఎస్ఐ చర్చలో కెమెరాల పరిశీలన**
**ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలి.**
**-: బ్రాహ్మణ కొట్కూరు ఎస్సై పి.తిరుపాల్**

నందికొట్కూరు ఏప్రిల్ 2 పల్లె వెలుగు దొంగతనాల నియంత్రణకు గ్రామాలలోని ప్రార్థన మందిరాల వద్ద సంఘం పెద్దలు సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని బ్రాహ్మణ కొట్కూరు ఎస్ ఐ .తిరుపాలు అన్నారు.జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు బుధవారం మండలం లోని వడ్డెమాను గ్రామంలోని సీఎస్ఐ చర్చి మరియు బ్రాహ్మణ కొట్కూర్ గ్రామంలో ని మసీదులోని సీసీ కెమెరాలను పరిశీలించారు. అనంతరం గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో అయన మాట్లాడుతూ పట్టణంలో రాత్రుళ్లు దొంగతనాలు జరుగుతున్నాయని, ప్రార్థన మందిరాలు చర్చి, మసీద్, హిందూ దేవాలయాలలో, ఇతర వ్యాపార సంస్థల వద్ద షాపు లోపల, బయట రోడ్డు కనిపించే విధంగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. దీని వల్ల అగంతకులు రెక్కీ నిర్వహిస్తే గుర్తించి దొంగలను త్వరగా గుర్తించవచ్చునన్నారు. అలాగే లైసెన్సు లేని, మైనార్టీ తీరని వారికి బైక్‌లు, మోటారుసైకిళ్లు ఇవ్వరాదన్నారు.

ఏదైనా రోడ్డు ప్రమాదం జరిగితే తల్లిదండ్రులపై చర్యలు తప్పవన్నారు. వాహనదారులు తప్పనిసరిగా వాహనానికి సంబంధించిన అన్ని పత్రాలు దగ్గరుంచుకోవాలన్నారు. మద్యం తాగి, సెల్‌ఫోన్ మాట్లాడుతూ వాహనం నడపడం వల్ల ప్రమాదాలు అధికంగా జరుగుతున్నాయన్నారు. ప్రతిఒక్కరూ తప్పనిసరిగా లైసెన్సు పొందాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు హెల్మెట్, సీటు బెల్టు ధరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిఎస్ఐ సంఘ పెద్దలు, సంఘస్తులు తదితరులు పాల్గొన్నారు.

# వై ,ధరణి రెడ్డి పుట్టినరోజు శుభాకాంక్షలు

నందవరంపల్లె వెలుగు ఏప్రిల్ 2 వై, ధరణి రెడ్డి పుట్టినరోజు శుభాకాంక్షలు నందవరం మండలంలో కనకవీడు గ్రామంలో యూత్ ఆధ్వర్యంలో కేక్ కటింగ్ చేసి ఆయనపై అభిమానాన్ని చాటుకున్నారు కనకవీడు అభిమానులు ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షుడు విజయ్, దేవదాస్, రాజు, ఆటో యూనియన్ అధ్యక్షుడు మార్కు, పాల్ రాజు, ప్రవీణ్, సునీల్ ,మహిమ రాజు, కళ్యాణ్ , కిషోర్ ,జేమ్స్, చిన్నారులు నెర్సన్ పాల్, స్టీఫెన్ పాల్ , జెస్సికా రక్షిత గోల్డ్ ,రుణ్ ఆశీర్వాదం, తనికా



ఏబు గణ ,లక్కీ, కిరణ్, ఏ అజయ్, ప్రశాంత్ కుమార్ ,అభిమానులు తదితరులు పాల్గొన్నారు



# బాల సంజీవిని నూతన విధానాన్ని సవరణ చేయాలి.

## -ఏపీ అంగన్వాడీ వర్కర్స్ యూనియన్

## జిల్లా అధ్యక్షురాలు జి షేభారాణి.



బేతంచెర్ల ఏప్రిల్ 2( పల్లె వెలుగు ) ఐసిడిఎస్ ఆధ్వర్యంలో సేవలందిస్తున్న అంగన్వాడి కేంద్రాలకు బాల సంజీవిని నూతన విధానాన్ని 2.0 తక్షణమే సవరణ చేయాలని, ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ( సీఐటీయు )జిల్లా అధ్యక్షులు జి సేబారాణి డిమాండ్ చేశారు. బుధవారం నాడు సాయంత్రం మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీ కేంద్రాలకు, ఏప్రిల్ ఒకటో తేదీ నుండి, బాల సంజీవిని నూతన విధానాన్ని అమలు చేయడం వల్ల, అంగన్వాడి వర్కర్లకు తీవ్రమైన ఇబ్బంది కలుగుతుందని అన్నారు. ప్రతిరోజు ఉదయం టీచర్ హెల్పర్ ఫోటోతో పాటు, ప్రీ స్కూల్ పిల్లల ఫోటోలు, 15 మాడ్యూల్లో పనిచేసే విధానాన్ని ప్రభుత్వం ప్రవేశ పెట్టడం, ప్రభుత్వం అంగన్వాడీలకు ఇచ్చిన మొబైల్స్ సరిగా పనిచేయకపోవడంతో, ప్రభుత్వ ఇచ్చిన విధానాల్ని అమలు చేయడం సాధ్యం కాని పని అని అన్నారు. అంగన్వాడీలు ప్రభుత్వ ఉద్యోగులతో పాటు పని చేస్తున్నప్పటికీ, మూడు సంవత్సరాల నుండి ఆరు సంవత్సరాల లోపు పిల్లలకు, ఆట పాటలతో పాటు, పిపి1, పిపి2 సిలబస్లో బోధిస్తూ, వంటలు వండి వడ్డిస్తూ, గర్భవతులకు బాలింతలకు టేక్ హోమ్ రేషన్ ఇస్తూ, నిరంతరం వారి వారి ఆధార పనులను అప్లోడ్ చేస్తూ సంబంధిత డిపార్ట్మెంట్కు సహాయ సహకారాలు అందిస్తున్న అంగన్వాడీలకు,సరైన వేతనాలు ఇవ్వకపోవడం ఎంతవరకు న్యాయమని అన్నారు. నెల నెల రేషన్ బిల్లులు రాకపోయినప్పటికీ, సొంతంగా ఖర్చులు పెట్టుతూ, అంగనవాడి కేంద్రంలో సేవలందిస్తున్న మాకు పని ఒత్తిడి పెంచడమే కాకుండా ఈ బాల సంజీవిని 2.0 నూతన విధానాన్ని అమలు చేయడం వలన అంగన్వాడీలు తీవ్ర ఒత్తిడికి గురి అయ్యి, అనారోగ్యం బారిన పడే పరిస్థితి ఉందని అన్నారు. ప్రభుత్వం వారు అంగన్వాడి సమస్యలను పరిష్కరించి,నూతన సెల్ ఫోన్లను సరఫరా చేస్తే ప్రభుత్వం వారు ప్రవేశపెట్టిన పనులు సకాలంలో చేయడానికి వీలవుతుందని, ఈ విషయాన్ని ప్రభుత్వం గుర్తించాలని అన్నారు. ఈ విషయాన్ని ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ ఐసిడిఎస్ కమిషనర్ ను కలవగా, బాల సంజీవిని నూతన విధానాన్ని ఇచ్చిన పాత మొబైల్లో పని సజావుగా సాగితే మొదలుపెట్టండి, లేని పక్షంలో వచ్చిన అభ్యంతరాలను పరిశీలించి చరణ్ తీసుకుంటామని చెప్పడంతో కమిషనర్ కూడా ప్రస్తుతానికి బాల సంజీవిని నూతన యాప్ ను ఒప్పుకోవడం జరిగిందన్నారు. కనుక బాల సంజీవిని నూతన విధానాన్ని నమోదు చేయడంలో తాత్కాలికంగా వాయిదా వేయడం జరిగింది. ఈ విషయంపై సంబంధిత సూపర్వైజర్లు ఉన్నత అధికారులు అంగన్వాడీలను ఒత్తిడి చేయడం తగదన్నారు. ఐసిడిఎస్ కమిషనర్ తో ఏపీ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్, సిఐటియు నాయకత్వం చర్చలు సఫలీకృతం అయ్యేంతవరకు ఈ బాల సంజీవిని నూతన విధానాన్ని నమోదు చేయడం సాధ్యం కాదని అందుకు అంగన్వాడి లందరూ గమనించాలని తెలిపారు.

# మహానంది క్షేత్రంలో హైకోర్టు రిజిస్టర్లు పూజలు



మహానంది, ఏప్రిల్ 02 పల్లె వెలుగు:- మహానంది పుణ్యక్షేత్రంలో రిటైర్డ్ రిజిస్టార్ టి.వేణుగోపాల్ రావు ,ఆంధ్రప్రదేశ్ హైకోర్టు రిజిస్టార్లు నరసింహ ఆచారి,హరినాథ్ లు బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు.ముందుగా వీరికి ఆలయ అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు.వారు శ్రీ కామేశ్వరి దేవి సహిత మహానందీశ్వర స్వామి అమ్మవార్లనుదర్శించుకొని అభిషేకం, కుంకుమార్చన పూజలు నిర్వహించుకున్నారు.పూజలు అనంతరం వేదపండితులు వేద ఆశీర్వచనాలు చేసి,తీర్థప్రసాదాలు అందజేశారు.



# ఈనెల 8వ తేదీ మహానంది మండల సర్వసభ్య సమావేశం

మహానంది ఏప్రిల్ 02 పల్లె వెలుగు:- మహానంది మండల సర్వసభ్య సమావేశం ఈనెల 8వ తేదీ మంగళవారం నిర్వహించడం జరుగుతుందని ఎంపీడీవో మహబూబ్ దౌలా పేర్కొన్నారు.ఆయన మాట్లాడుతూ మహానంది మండల కేంద్రం తిమ్మాపురం గ్రామంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ



బుడ్డారెడ్డి యశస్విని అధ్యక్షతన ఈనెల 8వ తేదీ ఉదయం 10.30 గంటలకు మండల సర్వసభ్య సమావేశం నిర్వహించడం జరుగుతుందన్నారు.మండలస్థాయి అధికారులు తమ శాఖలకు సంబంధించిన తాజా ప్రగతి నివేదికలను ఈనెల 4వ తేదీ లోపు ఎంపీడీవో కార్యాలయంలో అందజేయాలన్నారు. మండలంలోని ప్రజా ప్రతినిధులందరూ ఈ మండల సర్వసభ సమావేశంకు తప్పనిసరిగా హాజరుకావాలన్నారు.

# కొణిదల నాగబాబు ఎమ్మెల్సీగా ప్రమాణస్వీకారంపై హర్షం వ్యక్తం చేసిన జనసేన శివకుమార్ యాదవ్



అమరాపురం పల్లె వెలుగు ఏప్రిల్ 02: జనసేన పార్టీ తరపున ఎమ్మెల్సీగా ఎన్నికై బుధవారం ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా మడకశిర నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త టి రంగస్వామి ఆదేశాల మేరకు అమరాపురం మండలం శివరం పంచాయతీ కన్వీనర్ శివకుమార్ యాదవ్ హర్షం వ్యక్తం చేశారు. ఆయన మాట్లాడుతూ అతిత్వరలోనే మిమ్ములను కూటమి ప్రభుత్వంలో ఆంధ్ర రాష్ట్ర మంత్రిగా చూడాలనేది మా మెగా అభిమానుల కోరిక అన్నారు. రాష్ట్రాభివృద్ధిలో భాగం కావాలని, ప్రజాసేవలో తరించాలని మనసారా కోరుకుంటూ,ఆ ఆనందక్షణాల కోసం ఎదురుచూస్తున్నామని తెలియజేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు శతకోటి వందనాలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. అలానే పార్టీ కోసం కష్టపడిన ప్రతి కార్యకర్తను తగిన గుర్తింపు ఇచ్చి తగిన గౌరవం ఇవ్వాలని ఈ సందర్భంగా మరొక్కసారి తెలియజేస్తున్నాం.

# కదిరి మున్సిపల్ చైర్మన్ పై అవిశ్వాస తీర్మానం పెట్టాలి:కిన్నార కళ్యాణ్, రంగారెడ్డి



కదిరి,సత్యసాయి జిల్లా ఏప్రిల్ 2 పల్లె వెలుగు కదిరి మునిసిపల్ వైసీపీ కౌన్సిలర్లు కిన్నార కళ్యాణ్, రంగారెడ్డి, జిల్లా కలెక్టర్ టీ ఎస్ చేతన్ ను కలసి, కదిరి మునిసిపల్ చైర్మన్ పరికి నాజీమున్నిసా మీద అవిశ్వాస తీర్మానం పెట్టాలని 26 మంది కౌన్సిలర్లు చైర్మన్ వైఖరి కి నిరసన గా అవిశ్వాస తీర్మానం పై సంతకలు పెట్టిన వినతి పత్రాన్ని బుధవారం అందజేశారు. పట్టణ ప్రజల అభివృద్ధి కి కృషి చేయకున్నాడా వ్యక్తి గత పనులకు సహకరిస్తున్నారని తెలిపారు.

# రూ.15 లక్షలతో సిసి రోడ్డుకు సర్పంచ్ భూమి పూజ.



ఆళ్లగడ్డ(చాగలమర్రి) ప్రతినిధి ఏప్రిల్ 2 పల్లె వెలుగు మండల కేంద్రమైన మేజర్ గ్రామ పంచాయితీ పరిధిలోని ఎస్టి కాలనీలో రూ.15.00 లక్షల పంచాయితీ నిధులతో డ్రెయిన్, సిసి రోడ్డు నిర్మాణ పనులకు సర్పంచ్. తోలసమ్మ, ఉప సర్పంచ్ షేక్. మహమ్మద్ సోహెల్ లు బుధవారం భూమి పూజ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ పంచాయితీకి 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను కేంద్ర ప్రభుత్వం ద్వారా మంజూరైన 15వ ఆర్థిక సంఘం నిధులతో ఈ పనులను చేపట్టినట్లు ఆమె తెలిపారు. గత రెండు సంవత్సరాలుగా గ్రామ పంచాయితీలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈఓపిఆర్డి, ఇంచార్జి ఈఓ తాహెర్ హుసేన్, మైనారిటీ సెల్ జిల్లా అధ్యక్షుడు షేక్. షబ్బీర్, చాగలమర్రి-4వ ఎపిటిసి సభ్యురాలు అనుషరెడ్డి, 11వ వార్డు సభ్యురాలు సుశీల, వార్డు సభ్యుడు మాబుసున్న. వైఎస్సార్సిపి ' నాయకుడు , సుబ్బరాయుడు,నరసింహ్ముడు, పంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.



# విద్యార్థినిలకు ట్యాబ్ లు అందజేత.

**ఉన్నతాధికారుల ఉత్తర్వులతో వెనక్కి తీసుకున్న**
**ట్యాబ్లు, ప్రభుత్వ ఆదేశాలతో అందజేత**
**అంబేద్కర్ గురుకుల బాలికల పాఠశాల ప్రిన్సిపల్ ఏ.ఆర్.సుస్మిత**



పల్లె వెలుగు ఏప్రిల్ 02 డోన్ విద్యార్థుల నుంచి తీసుకున్న ట్యాబ్ లను, మరలా ఉన్నతాధికారుల ఆదేశాలతో విద్యార్థులకు ట్యాబ్ లు అందజేశామని అంబేద్కర్ గురుకుల బాలికల పాఠశాల ప్రిన్సిపల్ ఏ.ఆర్.సుస్మిత తెలిపారు. బుధవారం పాఠశాల నందు విద్యార్థులకు ట్యాబ్ లను అందజేసే కార్యక్రమంఏర్పాటుచేశారు.అనంతరం ప్రిన్సిపాల్ మాట్లాడుతూ గతంలో విద్యార్థులకు అందజేసిన ట్యాబ్, మరలా ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు విద్యార్థులకు అందజేశామని అన్నారు. చదువు పూర్తయి, ఇంటికి వెళ్లిన విద్యార్థులకు కూడా పాఠశాలకు పిలిచి ట్యాబ్ లు అందజేస్తామని అన్నారు. కావున విద్యార్థులు,విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, పాఠశాల వద్దకు వచ్చి, ట్యాబ్ లను తీసుకెళ్లవచ్చని ప్రిన్సిపాల్ పేర్కొన్నారు.

# ఆళ్లగడ్డలో అట్టహాసంగా ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ జన్మదిన వేడుకలు..

## విద్యార్థిని విద్యార్థులు నడుమ పుట్టినరోజులు వేడుకలు జరుపుకున్న ఎమ్మెల్యే అఖిలప్రియ..

**ఆళ్లగడ్డ ప్రతినిధిఏప్రిల్ 2 పల్లె వెలుగు** ఆళ్లగడ్డ లో బుధవారం ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. డాక్టర్ రామలింగారెడ్డి కళ్యాణమండపంలో నిర్వహించిన జన్మదినోత్సవ వేడుకలలో పట్టణంలోని పలు పాఠశాలలకు చెందిన విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అఖిల ప్రియకు విద్యార్థులు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. విద్యార్థుల నడుమ ఆమె కేక్ కటింగ్ నిర్వహించి పుట్టినరోజు వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ మాట్లాడుతూ

ఆళ్లగడ్డలో తల్లి తండ్రి లేని అనాధ శిశువును దత్తత తీసుకుని విద్యార్థులు నేర్పించి తీర్చి దిద్దుతామని హర్షధ్వానాల నుడుమ ప్రకటించారు. తల్లితండ్రులు లేని బాధ అంటే ఎలా ఉంటుందో తనకు బాగా తెలుసని తెలిపారు. విద్యార్థులు చక్కగా చదువుకొని తల్లితండ్రులకు, ఆళ్లగడ్డకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకొని రావాలని పిలుపునిచ్చారు. యువత రాజకీయాలలోకి కూడా రావాలని సూచించారు. తమ జన్మదినం సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ హుస్సేన్ భాష దొర్నిపాడు సిద్ధి సత్యనారాయణ చింతకుంట్ల శేఖర్ రెడ్డి వైపిపి ప్రధానోపాధ్యాయులు వీర రాఘవయ్య, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ చౌట గంగన్న ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ మల్లేశ్వర్ రెడ్డి,పలు పాఠశాలలకు చెందిన విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్ జర్నలిస్టు స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సత్కారం... ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ జన్మదినోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ జర్నలిస్టుల స్పోర్ట్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మాటీవీ ఓబులం ప్రసాద్, సభ్యులు, అక్షింతల శ్రీనివాసులు ప్యాపిలి . శ్రీధర్, ఎన్ టివి భాష,ఆంధ్రజ్యోతి ఏబీఎన్ శివ ,అరుణ్, బి10 శేఖర్, రవి, ఖాసిం, వెంకట రాముడు,తదితరులు ఎమ్మెల్యే భూమా అఖిలప్రియను బొకే, శాలువాలతో సత్కరించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ హుస్సేన్ భాష సిద్ధి సత్యనారాయణ,చింతకుంట్ల శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.









# సంపదను సృష్టించడం నాయకుడి లక్షణం..!





## రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖామంత్రి సత్యకుమార్ యాదవ్ కానపల్లె గ్రామ సచివాలయ నూతన భవన సముదాయాన్ని ప్రారంభించిన మంత్రి, జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యేలు

**కడప చీఫ్ బ్యూరో , ఏప్రిల్ 2 పల్లె వెలుగు**: సంపదను సృష్టించడం నాయకుడి ప్రధాన లక్ష్యం అని, ఉన్నవూరు, సొంత ప్రాంతాన్ని చక్కబెడితే.. రాష్ట్రాన్ని అభివృద్ధి చేసినట్లే అని.. రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖామంత్రి సత్యకుమార్ యాదవ్ అభివరి?ంచారు. బుధవారం ప్రొద్దుటూరు మండలం కానపల్లె గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయ భవన సముదాయ ప్రారంభోత్సవానికి రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖామంత్రి సత్యకుమార్ యాదవ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కార్యక్రమంలో ముందుగా గ్రామ సచివాలయ భవనానికి జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి ప్రారంభోత్సవం చేయగా, భారత్ నిర్మాణ్ సేవా కేంద్రం, గ్రామీణ ఆరోగ్య కేంద్ర భవనాన్ని రాష్ట్ర ప్రభుత్వ విప్, జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డితో కలిసి మంత్రి సత్య కుమార్ యాదవ్ ప్రారంభించారు. అనంతరం రైతు సేవాకేంద్రాన్ని ప్రొద్దుటూరు ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేశారు. ఈ సచివాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సభలో మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ.. పల్లెసీమల ప్రగతికి గ్రామ సచివాలయాలే ఆయువు పట్టు అని తెలుపుతూ.. సంపదను సృష్టించడం నాయకుడి ప్రధాన లక్ష్యం అన్నారు. అదే నిజాన్ని నమ్మిన దేశ ప్రధాని నరేంద్ర మోడీ.. ప్రపంచంలో 11వ స్థానంలో ఉన్న దేశ ఆర్థిక స్థితిని ప్రస్తుతం 4వ స్థానంలోకి తీసుకురావడం జరిగిందన్నారు. అదే బాటలో నడుస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పి4 విధానం ద్వారా.. రాష్టంలో పేదరిక నిర్మూలన కోసం.. ప్రజలు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, పారిశ్రామికవేత్తల సమన్వయ సహకారంతో ముందుకు సాగుతున్నారన్నారు. రాష్ట్రంలో ప్రజల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించిన రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వ సహకారంతో.. ప్రతి గ్రామ పంచాయతీ పరిధిలో ప్రజల ఇంటి ముంగిటే గ్రామీణ ఆరోగ్య కేంద్రాల ద్వారా అన్ని రకాల విస్తృతమైన వైద్య సేవలు అందుతున్నాయన్నారు. కేంద్ర ఆర్థిక సంఘం సహకారంతో వైద్య రంగంలో రాష్ట్ర ప్రభుత్వం వినూత్నమైన మార్పులను తీసుకొచ్చిందన్నారు. సేవలను మరింత విస్తృతం చేస్తూ.. ప్రజలకు ఆరోగ్య భద్రతను కల్పిస్తోందన్నారు. ప్రొద్దుటూరు నియోజకవర్గాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి పరంగా తన వంతు సహకారాన్ని అందించడంలో ఎప్పుడూ ముందుంటామన్నారు.చడంల రాష్ట్రంలోనే ప్రతిష్టాత్మకమైన, సంపన్నమైన పట్టణంగా ప్రొద్దుటూరు అభివృద్ధి చెందుతోందన్నారు. అలాంటి ప్రొద్దుటూరు నియోజకవర్గంలో ప్రజలకు అన్ని రకాల ప్రభుత్వ సంక్షేమ పథకాలను సంతృప్తికరంగా అందిస్తోందన్నారు. పేదరిక నిర్మూలనలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పి4 విధానం ద్వారా.. ప్రొద్దుటూరు నియోజకవర్గంలో ఇంకనూ పేదలుగా మిగిలి ఉన్న కుటుంబాలను ఆర్థికంగా బలోపేతం చేయడం కోసం ప్రతి ఒక్క ప్రజాప్రతినిధి, అధికారి, ఆర్థిక సంపన్నులు తమవంతు బాధ్యతను తీసుకోవాలన్నారు. సమాజంలోని ఉన్నత స్థాయి వ్యక్తులు ఎంతో కొంత శక్తి సామర్థ్యాలను అవసరమున్న మేరకు ఇతరులకు అనుసంధానం చేసి పీ 4 విధానాన్ని సఫలీకృతం చేయాలన్నారు. విద్య ఆరోగ్య ఆర్థిక జీవనోపాధిలో వృద్ధి సాధించి పేదరికం నిర్మూలించాలని పేర్కొన్నారు. ప్రభుత్వ పథకాల అమలులో ప్రొద్దుటూరు నియోజకవర్గం ముందంజలో నడుస్తోందని చెప్పడానికి గర్విస్తున్నామన్నారు. అలాగే ప్రభుత్వం అమలు చేస్తున్న అన్ని సంక్షేమ పథకాలను నియోజకవర్గంలో అర్హులైన ప్రతిఒక్కరికీ అందేలా గ్రామ సచివాలయ సిబ్బంది క్షేత్ర స్థాయిలో పని చేయాలన్నారు. జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గ్రామ సచివాలయాలు రాష్ట్రాభివృద్ధికి ప్రమాణికాలుగా నిలిచాయన్నారు. ప్రతి గ్రామ పంచాయతీ పరిధిలో గ్రామ సచివాలయం, రైతు సేవా కేంద్రం, గ్రామీణ ఆరోగ్య కేంద్రాల ద్వారా ఒకే ప్రాంగణంలో గ్రామీణ ప్రజలకు అన్ని రకాల సేవలను ప్రభుత్వం అందిస్తోందన్నారు. ప్రొద్దుటూరు నియోజకవర్గంలోనే అత్యంత అధునాతన వసతులతో.. ఒకే ప్రాంగణంలో గ్రామ సచివాలయం, రైతు సేవా కేంద్రం, గ్రామీణ ఆరోగ్య కేంద్రాల భవనాలను ప్రభుత్వ నిధులతో నిర్మించి, ప్రస్తుతం ప్రారంభానికి నోచుకోవడం హర్షించదగ్గ విషయం అన్నారు. ప్రజల వద్దకే పాలనను తీసుకువచ్చే క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం అన్ని గ్రామ పంచాయతీల్లో నిర్వహిస్తున్న గ్రామ సచివాలయ భవనాలు ప్రభుత్వ ప్రజా సేవలకు ప్రమాణికాలుగా సచివాలయ భవనాలు నిలిచాయని చెప్పుకోవడం గర్వించదగ్గ విషయం అన్నారు. స్వరా?ంధ్ర ఏ2047 లో భాగంగా పబ్లిక్, ప్రజలు, దాతలు పార్టనర్‌షిప్ తో అట్టడుగునున్న 20 శాతం పేదలను, అత్యున్నతంగా వున్న 10 శాతం సంపన్నుల ద్వారా అభివృద్ధి చేయడం పి4 కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యమన్నారు. వచ్చే ఐదేళ్లలో రాష్ట్రంలో పేదరికాన్ని పూర్తిగా నిర్మూలించేందుకు ప్రభుత్వం "జీరో పావర్టీ పి4 పాలసీ" అమలుకు కృషి చేస్తోందన్నారు. వెనుకబడిన కుటుంబాలను అభివృద్ధి చేసేందుకు ఈ పి4 పాలసీ ఎంతో ఉపయుక్తం ఆవుతుందన్నారు. ప్రతి ఒక్కరూ సమాజానికి ఎంతో కొంత మేలు చేయాలనే భావనతో, ఏదో విధంగా సహాయ సహకారాలు అందించి పేద కుటుంబాలను అభివృద్ధి వైపు నడిపించాలని కోరారు. అలాగే ప్రొద్దుటూరు నియోజకవర్గ పరిధిలో ఎప్పటినుండో పరిష్కారానికి నోచుకోలేని మడూరు కాలువ సమస్యను పరిష్కరించేందుకు చర్యలు చేయపడతామని, కానపల్లె గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థ సమస్యను కూడా శాస్వితంగా పరిష్కరిస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామ సచివాలయ వ్యవస్థ ద్వారా.. ఉన్న ఊర్లలోనే అన్ని రకాల ప్రభుత్వ సేవలు పొందే అవకాశం కలుగుతోందన్నారు. విద్యాభివృద్ధికోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పనితీరు అభినందనీయం అన్నారు. ఎమ్మెల్యేలు ఆదినారాయణ రెడ్డి, వరదరాజుల రెడ్డిలు మాట్లాడుతూ... సమాజంలోని వివిధ వర్గాలు, మేధావులు, నిపుణులు, ప్రజలు తమ సహకారాలు అందించి ప్రొద్దుటూరు నియోజకవర్గాన్ని పేదరహితం చేయాలని కోరారు. పేదరిక స్థాయిని తగ్గిస్తూ ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడానికి మన పరిధిలో ఉన్న వనరులను సద్వినియోగం చేసుకుంటూ సమాజ శ్రేయస్సుకు దోహదపదాలన్నారు. గ్రామాల్లో అసమానతలు తగ్గించి వనరులను సద్వినియోగం చేసుకొని పేదరికాన్ని నిర్మూలించాలన్నారు. సమాజంలోని ఉన్నత స్థాయి వ్యక్తులు ఎంతో కొంత శక్తి సామర్థ్యాలను అవసరమున్న మేరకు ఇతరులకు అనుసంధానం చేసి.. వారి ప్రాంతాన్ని అన్ని రంగాల్లో వృద్ధిలోకి తీసుకురావాలన్నారు. పేద కుటుంబాల ఆర్థిక స్వావలంబన కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనేక రకాల సంక్షేమ పథకాలను అందించి, వారి ఆర్థిక జీవన పరిస్థితిని మెరుగుపరుస్తున్నాయన్నారు. అన్ని రకాల ప్రభుత్వ సేవలను ప్రజలకు సంతృప్తి స్థాయిలో అందజేయాలని, అర్హతవున్న ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అందేలా విధులు నిర్వహించే బాధ్యత.. సచివాలయ సిబ్బందికి, ఆరోగ్య కేంద్రం, రైతు సేవా కేంద్ర సిబ్బందిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సర్పంచులు సంఘం అధ్యక్షులు, కొత్తపల్లె పంచాయతీ సర్పంచ్ కొండ్రెడ్డి శివచంద్రారెడ్డి, తెదేపా నాయకులు ముక్తీయర్, జమ్మలమడుగు ఆర్డీవో సాయిశ్రీ, ప్రొద్దుటూరు డిఎస్పీ భావన, డిఎంహెచ్ఓ డా. నాగరాజు, స్థానిక తహసీల్దార్ గంగయ్య, స్థానిక ప్రజాప్రతినిధులు వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# సచివాలయం విలేజ్ క్లినిక్ ఆర్.బి.కే లను ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్



**ప్రొద్దుటూరు పల్లె వెలుగు ప్రతినిధి ఏప్రిల్ 2** ప్రొద్దుటూరు మండలం కొత్తపల్లి పంచాయతీ కానాపల్లి గ్రామంలో గ్రామ సచివాలయం విలేజ్ క్లినిక్ ఆర్ బి కేల ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ , ఎమ్మెల్యే నంద్యాల వరదరాజు రెడ్డి , జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి , జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ , మాజీ ఎంపీపీ నంద్యాల రాఘవరెడ్డి , కొత్తపల్లి పంచాయతీ సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి , పొద్దుటూరు మున్సిపాలిటీ ఐదవ వార్డు కౌన్సిలర్ వంగనూరు మురళీధర్ రెడ్డిలు పాల్గొన్నారు....

# గడివేముల మూల పెద్దమ్మ వారి హుండీ లెక్కింపు...



**పల్లె వెలుగు గడివేముల** నంద్యాల జిల్లా పాణ్యం నియోజకవర్గంలోని గడివేముల మండలంలో గెలిచిన శ్రీమూల పెద్దమ్మ దేవస్థానము నందు ఈరోజు రెండు లెక్కింపు కార్యక్రమం చేపట్టడం జరిగింది అమ్మవారి ఉగాది జాతర మహిచ్ఛపము సందర్భముగా ఏర్పాటు చేసిన తాత్కాలిక హుండీల ద్వారా ఈ 194094లు మరియు శాశ్వత హుండీల ద్వారా రూ 453448కు వెరశి మొత్తము రూ 647542/బ ఆదాయము వచ్చినది. బంగారం . 1 గ్రాము 630 మిల్లీ గ్రాములు వెండి 11 గ్రాముల 390 మిల్లీ గ్రాములు హుంజోత ద్వారాణ వచ్చినది. ఈ హుండీల లెక్కింపు కాశ్య (1మముల్ చాఫీ సెప్పివల్ ఆఫీసర్ తిరుమలరెడ్డి ఉపక విరీషనరు కార్యాలయుము కర్నూలు దేవ స్థానము, ఆలయ కమిటీ చైర్మన్ దేశం శమవా రెడ్డి, దేశం నరేంద్ర నాథారెడ్డి టి.డి.పి నాయకు, దేవస్థానము తీర్చకులు దేవస్థానము . సి ఓ ఎస్, రామలింగారెడ్డి, ఎ. నాగప్రసాద్. ఈవో. అభిమన్యు ఈవో గ్రామ పెద్దబ, భక్తులు, శ్రీ తిరుమ బాలాజీ సేవా సమితి నంద్యాల కమిటీ ఆలయ సహకారంతో, సిబ్బంది రామసుబ్బయ్య వీరి అధ్వర్యములో, ఇందులో గ్రామ ప్రజలు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# నగరంలో భవన నిర్మాణ వ్యర్థాలు లేకుండా చర్యలు చేపట్టండి.

### కమిషనర్ ఎన్.మౌర్య



**తిరుపతి చీఫ్ బ్యూరో ఏప్రిల్ 2 పల్లె వెలుగు** నగరంలో ఎక్కడా భవన నిర్మాణ వ్యర్థాలు, చెత్త కుప్పలు లేకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేయించాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. బుధవారం ఉదయం నగరంలోని గ్రీన్ పార్క్ అపార్ట్మెంట్, డి.ఆర్.మహల్ రోడ్డు, హరేరామ హరే కృష? మార్గం, న్యూ బాలాజి కాలనీలోని ట్రాన్స్ఫార్ స్టేషన్, అన్నా క్యాంటీన్ ను అధికారులతో కలసి కమిషనర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలోని పలు చోట్ల భవన నిర్మాణ వ్యర్థాలు ఉంటున్నాయని వాటిని వెంటనే శుభ్రం చేయించాలని టౌన్ ప్లానింగ్ అధికారులను ఆదేశించారు. రాత్రి సమయాల్లో స్వీపింగ్, చెత్త కుప్పల తొలగింపు ప్రతి రోజూ చేయాలని అన్నారు. గ్రీన్ పార్క్ అపార్ట్మెంట్ వద్ద ఏర్పాటు చేసిన చెత్త నిర్వహణ పాయింట్ లాగే అపార్ట్మెంట్ ల వద్ద చేసేలా చూడాలని, ఇస్కాన్ వంటశాల వద్ద తడి చెత్త తో గ్యాస్ ఉత్పత్తి చేస్తున్న విధంగా హొటల్స్ వారు చేసుకునేలా అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. అన్నా క్యాంటీన్ ను శుభ్రంగా ఉంచుకోవాలని, సరైన వేళల్లో ఆహార పదార్థాలు అందించాలని సిబ్బందికి సూచించారు. ఈ సందర్భంగా ఆహార పదార్థాల నాణ్యతను పరిశీలించారు. కమిషనర్ వెంట సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డి.ఈ.లు మహేష్, రమణ, మధుబాబు, ఏసిపి బాలాజి, శానిటరీ సూపర్ వైజర్లు, తదితరులు ఉన్నారు.



# గిన్నిసు బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు నందు " మెప్మా " కు చోటు




**కడప చీఫ్ బ్యూరో ఏప్రిల్ 2 పల్లె వెలుగు**
జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి చేతుల మీదుగా విజయవాడ నుంచి వచ్చిన గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ మరియు వరల్డ్ రికార్డు యూనియన్ వారు వైయస్సార్ కడప జిల్లాకుఅందచేసిన 3 రకాల ప్రపంచ రికార్డులను కలెక్టర్ ఛాంబర్ లో బుధవారం మెప్మా పీడీ కిరణ్ కుమార్, సిబ్బందితో కలిసి అందుకోవడం జరిగింది.

**వివరాలు** స్వయం సహాయక సంఘ సభ్యులు ఉత్పతులతో సూక్ష్మ, చిన్న మరియు మధ్యతరహా సంస్థలు తమ వ్యాపారాలను వ ృద్ధి చేసుకోవడానికి, మార్కెట్ లో వ ృద్ధి చెందడానికి సమగ్ర డిజిటల్ ప్లాట్ ఫారమ్ ను అందించడం తద్వారా "ఆర్థిక వ ృద్ధి మరియు సుస్థిర జీవనోపాధిని ఏర్పరచుకొని, సాధికారత ను సాధించడం" ముఖ్య ఉదేశ్యం.

మెప్మా - పట్టణాలలోని స్వయం సహాయక సంఘ సభ్యుల ఉత్పత్తుల నాణ్యతను పెంచి, వాటికి అవసరమైన స్టాండర్డ్స్ ను ఏర్పాటుచేసి, ప్యాకేజింగ్ మరియు బ్రాండింగ్ వంటి వాటిని ఏర్పాటు చేయుటకు నిపుణులైన

%ూచీణజ (ాజూవఅ చీవ్ఓశీతీ టశీతీ ణఱస్త్రఱ్‌ శ్రీ జశీఎఎవతీఛవ) - ఔఔ.+జుచీ×% ఓపెన్ నెట్వర్క్ సార్ డిజిటల్ కామర్సుంస్థలతో మెప్మా సంస్థ అనుసంధానమై పనిచేస్తున్నది.

**లక్ష్యం:** అంతర్జాతీయ మహిళా దినోత్సవం 2025 సందరరేగా మార్చి 8వ తేదీ నాడు ఒకే రోజు రాష్ట్ర వ్యాప్తంగా లక్ష ఉత్పత్తులకు పైగా అమ్మకం జరపడం ద్వారా కోటి రూపాయలకు పైగా ఆదాయం సంఘ సభ్యులకు వచ్చేలా

చేయుటకు ప్రణాళిక చేయడమైనది. మిషన్ డైరెక్టర్, మెప్మా వారు వైయస్సార్ కడప జిల్లాకు 13,258 ఉత్పత్తుల పైగా అమ్మకం జరపడం ద్వారా సుమారు 5 లక్షలు రూపాయలకు పైగా ఆదాయం సంఘ సభ్యులకు వచ్చేలా చేయుటకు ప్రధాన లక్ష్యంగాఏర్పాటు చేయడమైనది

**ప్రణాళిక:** ఒపెన్ నెట్వర్క్ ఫర్ డిజిటల్ కామర్స్ (%ూచీణజ) జు-జశీఎఎవతీఛవ% ద్వారా %ూ౧+% వారి ఉత్పత్తులను ప్రమోట్ చేయడం. కడప జిల్లా వ్యాప్తంగా సంఘ సభ్యుల నుండి 672 రకాల ఉత్పత్తులను గుర్తించి %ూచీణజ% నందు అప్డేట్ చేయడమైనది. %ూచీణజ% ద్వారా %ఔశీష +వఅఱ% అప్లికేషను లింక్ చేయడం జరిగింది.

నందు 672 రకాల ఉత్పత్తుల గాను 38 రకాల బ్రాండింగ్ గల ఉత్పత్తులకు ఆమోదం పొందడం జరిగింది. ఈ 38 రకాల బ్రాండింగ్ ఉత్పతులకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందరరేగా ప్రీ బుకింగ్ అవకాశం కల్పించడం జరిగింది.

**నివేదిక** ఈ అవకాశాన్ని ఉపయోగించు కొని వైయస్సార్ కడప జిల్లా నందు 5100 మంది ప్రీ బుకింగ్ చేసుకోవడం జరిగినది. ప్రీబుకింగ్ చేసుకున్న 5100 వినియోగదారులకు %మ్ఱతీఛష్ట్ర% 8 అంతర్జాతీయ మహిళా దినోత్సవం నాడు ఏక కాలంలో డెలివరీ చేయడం జరిగింది. 5100 ఉత్పత్తుల పైగా అమ్మకం జరపడం ద్వారా సుమారు 5,33,420 రూపాయలకు పైగా ఆదాయాన్ని సంఘ సభ్యులు: పొంది ఉన్నారు. మన జిల్లా నే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా లక్ష పైన ఆర్డర్స్ పొంది డెలివరీ చేయడం తో గిన్నిసు బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు వారిచే మరియు వరల్డ్ రికార్డు యూనియన్ వారిచే 3 రకాల ప్రపంచ రికార్డ్స్ లను సొంతం చేసుకోవడం జరిగింది. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుచేతుల మీదుగా మెప్మా మిషన్ డైరెక్టర్ ఎన్ తేజ భరత్ గిన్నిసు బుక్ అఫ్ వరల్డ్ రికార్డు ను తీసుకోవడం జరిగింది.

# పాఠశాల పరిసరాల భద్రత ప్రత్యేక నిగ ఉంచాలి



**ఎమ్మిగనూరు పల్లె వెలుగు ఏప్రిల్ 2** వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంచార్జ్ బుట్టా రేణుక ఆదేశాల మేరకు ఎమ్మిగనూరు పట్టణంలోని మాచాని సోమప్ప జిల్లా పరిషత్ ఉన్నత బాలికల పాఠశాల విద్యార్థినులు ఎదుర్కొంటున్న భద్రతా సమస్యలపై వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మిగనూరు పట్టణ కమిటీ మరియు పట్టణ అధ్యక్షులు కామర్తి నాగేశప్ప ఆధ్వర్యంలో మునిసిపల్ కమిషనర్ కి, పట్టణ సీఐ కి వినతిపత్రం అందజేయడం జరిగింది వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంచార్జ్ బుట్టా రేణుక భర్త,బుట్టా ఫౌండేషన్ అధినేత శ్రీ బుట్టా శివ నీలకంఠప్ప ఆధ్వర్యంలో పాఠశాల సందర్శించిన సమయంలో, విద్యార్థినులు తమ సమస్యలను వెల్లడించారు. ముఖ్యంగా, పాఠశాల కాంపౌండ్ వెలుపల ఉన్న బంకులు (డబ్బా అంగళ్లు) విద్యార్థినుల భద్రతకు ముప్పుగా మారాయి. కొంతమంది అల్లరి మూకలు, రౌడీ మూకలు అక్కడ గుంపులుగా చేరి బాలికలను వేధిస్తూ అసభ్యకరమైన వ్యాఖ్యలు చేస్తున్న విషయం వెలుగులోకి వచ్చింది. బాలికలు ఈ వేధింపులను తట్టుకోలేక మానసిక ఒత్తిడికి గురవుతున్నారు. ఈ సమస్యను సంబంధిత అధికారులకు ఇప్పటికే పలు మార్లు తెలియజేసినప్పటికీ ఇప్పటి వరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదు. విద్యార్థినుల భద్రత ద ృష్ట్యా అవసరమైన చర్యలు తీసుకొని బంకులను తొలగించాలని మునిసిపల్ కమిషనర్ ని, పట్టణ సీఐ ని కోరాము. పాఠశాల పరిసరాలలో భద్రతా చర్యలు చేపట్టాలని, ప్రత్యేకంగా పోలీస్ పెట్రోలింగ్ పెంచాలని, అలాగే విద్యార్థినుల కోసం మరింత రక్షణ కల్పించాల్సిన అవసరం ఉందని కోరుతున్నాము. నిత్యం విద్యార్థినులు భయభ్రాంతులకు గురికాకుండా, ఆత్మవిశ్వాసంతో పాఠశాలకు వెళ్లే పరిస్థితులు కల్పించాల్సిన అవసరం ఉంది. విద్యార్థినుల భద్రతకు ఎలాంటి హాని కలగకుండా ఉండేందుకు సమగ్ర భద్రతా చర్యలు తీసుకోవాలని పట్టణ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తోంది. ఈ సమస్యను పరిష్కరించడానికి మునిసిపల్ అధికారులు, పోలీస్ శాఖ తక్షణ చర్యలు తీసుకుంటారని మేము ఆశిస్తున్నాము. విద్యార్థినుల భద్రత మా ప్రథమ ప్రాధాన్యత, వారి పాఠశాల వాతావరణం సురక్షితంగా ఉండేలా అన్ని చర్యలు తీసుకోవాలని పట్టణ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కోరుతోంది. త్వరలోనే సమస్య పరిష్కారం కానుందని మేము విశ్వసిస్తున్నాము. ఈ కార్యక్రమంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర చేనేత విభాగం ప్రధాన కార్యదర్శి మాచాని వెంకటేష్,జిల్లా అధికార ప్రతినిధి కదిరికోట సునీల్ కుమార్,నియోజకవర్గ మైనారిటీ విభాగం అధ్యక్షులు ఖాసీం బేగ్,పాల శ్రీనివాస్ రెడ్డి,విశ్వనాథ్,సోమేశ్,విశ్వనాథ్ రమేష్,కోటకొండ నరసింహులు,చంద్ర శేఖర్,వడ్డే వీరేష్,నాగేష్,ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# మావోల 'శాంతి' చర్చల వైఖరి తో: 'బస్తర్ యుద్ధం'లో తుపాకుల గర్జన ఆగేనా!?



**ములుగు జిల్లా బ్యూరో : (పల్లె వెలుగు) ఏప్రిల్ 2:**
మావోయిస్టుల శాంతి చర్చల పిలుపునకు కేంద్ర, వివిధ రాష్ట్రాల ప్రభుత్వాలు స్పందిస్తాయా? ఛత్తీస్ గఢ్ రాష్ట్రంలో సాగుతున్న 'యుద్ధం'లో రక్తమోడుతున్న ద ృశ్యాల ముగింపును ఆశించవచ్చా? ఇవీ తాజా ప్రశ్నలు. బలమైన రాజ్యంతో యుద్ధం చేస్తున్న మావోయిస్టు పార్టీ శాంతి చర్చలకు సిద్ధమని ప్రకటించింది. సామ్రాజ్యవాదం, దళారీ, పెట్టుబడిదారీ, భూస్వామ్య వ్యవస్థలు, సమసమాజ స్థాపనల సంగతి ఎలా ఉన్నప్పటికీ సాయుధ పోరాటం చేస్తున్న 'అన్నలు' కాసేపు కాల్పుల విరమణకు సంసిద్ధమయ్యారు. ఓ రకంగా ఇది ఆహ్వానించదగిన పరిణామమే. నిజానికి ఏ యుద్ధమైనా అంతిమంగా శాంతి చర్చలవైపు మళ్లాల్సిందే. ప్రపంచంలోని అనేక యుద్ధాలు, పోరాటాలు చెప్పిన 'పాఠం' కూడా ఇదే. అయితే దేశాల మధ్య జరిగే యుద్ధాలు వేరు. స్వదేశంలోనే, సొంత పౌరులతో జరిగే 'తుపాకీ యుద్ధం' వేరు. ఈ రెండింటి మధ్య సారూప్యతలో చాలా వ్యత్యాసముంటుంది. మనదేశంలోనే, మన పక్క రాష్ట్రమైన ఛత్తీస్ గఢ్ లోనే కాదు, దానిని అనుకుని ఉన్న మధ్యప్రదేశ్, ఒడిషా, ఆ పక్కనే గల మహారాష్ట్ర, ఝూర?ండ్ వంటి రాష్ట్రాల్లో తుపాకుల గర్జన ఈనాటిది కాదు. దశాబ్దాలుగా కొనసాగుతున్నదే. వచ్చే ఏడాది మార్చి నెలాఖరుకల్లా నక్సల్ రహిత దేశంగా మారుస్తామని సాక్షాత్తూ కేంద్ర హోం మంత్రి అమిత్ షా పదే పదే చెబుతూనే ఉన్నారు. విప్లవోద్యమ నిర్మూలన సాధ్యమా? కాదా? అనే చర్చ సంగతి ఎలా ఉన్నప్పటికీ, ఇప్పటికైతే ఛత్తీస్ గఢ్ లో మావోయిస్టులపై పాలక పార్టీలదే పైచేయిగా చెప్పక తప్పదు. నక్సల్స్ రహిత దేశం ఆవిరావే దిశగా అడుగులు పడుతున్నాయని భారీ ఎన్కౌంటర్లు జరిగిన వేర్వేరు ఘటనల సందరరేగా కేంద్ర హోం మంత్రి అమిత్ షా పునరుద్ఘాటిస్తూనే ఉన్నారు. దేశంలో తీవ్రవాద ప్రభావిత జిల్లాల సంఖ్య 12 నుంచి ఆరుకు తగ్గించగలిగినట్లు నిన్ననే ఆయన ప్రకటించారు.

**కేంద్ర హోం మంత్రి అమిత్ షా** ఈ పరిస్థితుల్లోనే మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ అధికార ప్రతినిధి అభయ్ పేరుతో ఓ కీలక పత్రికా ప్రకటన వెలువడింది. ఈ ప్రకటన ద్వారా మావోయిస్టు పార్టీ శాంతి చర్చలను కోరుకుంటోంది. కగార్ పేరుతో ఛత్తీస్ గఢ్ లో జరుగుతున్న 'యుద్ధ' ఫలితాలను ప్రస్తావిస్తూనే తక్షణ కాల్పుల విరమణకు తాము సిద్ధంగా ఉన్నట్లు ప్రకటించారు. అయితే కండిషన్స్ అప్లయ్.. తరహాలో ఈ ప్రకటన ఉండడమే గమనించదగిన విషయం. విప్లవోద్యమ ప్రాంతంలో జరుగుతున్న యుద్ధాన్ని అభయ్ 'జీనోసైడ్'గా అభివరి?ంచారు. జీనోసైడ్ అంటే 'నరసంహారం' అని కూడా ఆయన నిర్వచించారు. గడచిన పదిహేను నెలల కాలంలో దేశవ్యాప్తంగా ఇప్పటి వరకు తాము 400కుపైగా నాయకులను, కార్యకర్తలను, గెరిల్లా సైన్యాన్ని కోల్పోయినట్లు వెల్లడించారు. ఇంకా అనేక అంశాలను అభయ్ పేర్కొంటూ ప్రజల ప్రయోజనాల కోసం తాము ఎప్పుడైనా శాంతి చర్చలకు సిద్ధమేనని ప్రకటించారు. శాంతి చర్చల కోసం సానుకూల వాతావరణాన్ని ఏర్పాటు చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ముందు ప్రతిపాదనను ఉంచారు. తాము చేస్తున్న ప్రతిపాదనల ఆధారంగా చర్చల కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకురావాలని కూడా వివిధ వర్గాలను మావోయిస్టు పార్టీ కోరింది. నిజానికి ఛత్తీస్ గఢ్ వంటి రాష్ట్రంలో ప్రస్తుతం నెలకొన్న యుద్ధ పరిస్థితులను ఆకళింపు చేసుకుంటే, శాంతి చర్చలకు, తక్షణ కాల్పుల విరమణకు మావోయిస్టు పార్టీ ఓ అడుగు ముందుకేయడం ఆహ్వానిత పరిణామంగానే భావించవచ్చు. ఇదే దశలో శాంతి చర్చల కోసం కండిషన్స్ అప్లయ్.. టైపులో మావోయిస్టు పార్టీ చేసిన ప్రతిపాదనలపైనా చర్చ జరుగుతోంది. కగార్ పేరుతో ప్రస్తుతం వివిధ రాష్ట్రాల్లో సాగుతున్న ఆపరేషన్ ను నిలిపివేయాలని, సాయుధ బలగాల కొత్త క్యాంపుల ఏర్పాటును ఆపివేయాలని మావోయిస్టు పార్టీ ప్రధానంగా ప్రతిపాదించింది. వీటికి పాలక పార్టీలు సానుకూలంగా స్పందిస్తే తక్షణమే తాము కాల్పుల విరమణ ప్రకటిస్తామని ఆ పార్టీ స్పష్టతనిచ్చింది. ఈ నేపథ్యంలో ప్రస్తుతం షరతులను విధించే స్థితిలో మావోయిస్టు పార్టీ ఉందా? అనే ప్రశ్న విప్లవ కార్యకలాపాల పరిశీలకుల నుంచి వ్యక్తమవుతోంది. విప్లవ కార్యకాపాలపై పట్టుగల కొందరి వాదన ప్రకారం ఛత్తీస్ గఢ్ లో మిలీషియా సభ్యులకు సైతం మావోయిస్టు పార్టీ తుపాకులను ఇచ్చి రాజ్యంపై పోరాటానికి దింపింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో మిలిటెంట్లకు 'తపంచా' వంటి దేశవాళీ ఆయుధాలను మాత్రమే అప్పటి పీపుల్స్ వార్, ఇప్పటి మావోయిస్టు పార్టీ అప్పగించేది. కానీ ఛత్తీస్ గఢ్ వంటి రాష్ట్రంలో నిండా 14 ఏళ్లు నిండని బాలలకు సైతం ఏకే-47 వంటి అధునాతన ఆయుధాలను సమకూర్చినట్లు వార్తలు వచ్చాయి. ఇటు తెలంగాణాను, అటు ఏపీని ఆనుకుని ఉన్న ఛత్తీస్ గఢ్ లోని సుక్మా, దంతెవాడ, బీజాపూర్, కాంకేర్, ఆ పక్కనే గల నారాయణపూర్ వంటి అనేక జిల్లాల్లో మావోయిస్టు పార్టీ పోటీ ప్రభుత్వాన్ని నడిపిన రోజులు ఇప్పుడు లేవనే చెప్పాలి. అనధికార సమాచారం ప్రకారం ప్రతి ఐదు కిలోమీటర్లకు ఓ బేస్ క్యాంపు చొప్పున ఏర్పాటయ్యాయి. శత్రు దుర్భేధ్య ప్రాంతంగా భావించే అబూజ్ మడ్ వంటి ప్రాంతాల్లోనూ భద్రతా బలగాలు చొచ్చుకుపోయి మావోల ఆనుపానులపై గట్టి పట్టు సాధించాయి. అధునాతన ఆయుధాలు, సాంకేతిక పరికరాలతో వరుసగా జరుగుతున్న ఎన్కౌంటర్లలో పదుల సంఖ్యలో నక్సలైట్లు నేలకొరుగుతున్నారు. ఇటువంటి పరిస్థితుల్లో, పరిణామాల్లో ఒకప్పుడు బస్తర్ అడవుల్లో 'జనతన' సర్కార్ ను నిర్వహించిన మావోలు శాంతి చర్చలకు ముందుకు వస్తూనే, తక్షణ కాల్పుల విరమణకు అంగీకరిస్తూనే షరతులు విధించడంపైనే విప్లవోద్యమ



పరిశీలకులు పెదవి విరుస్తున్నారు. మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ తరపున అభయ్ విడుదల చేసిన ప్రకటనను లోతుగా పరిశీలిస్తే ఇదే అంశం బోధపడుతోందని చెబుతున్నారు. నిజానికి మావోలు 'యుద్ధం'తో రాజీపడడం లేదు. తాత్కాలిక యుద్ధ విరామానికి మాత్రమే సంసిద్ధమవుతున్నట్లు కనిపిస్తోందంటున్నారు. అంతేకాదు సాయుధ పోరాటాన్ని వదిలేస్తామని క్షాడా చెప్పడం లేదు. ఏ విప్లవోద్యమ పార్టీ కూడా సాయుధ పోరాటాన్ని త్యజిస్తామని, ఆయుధాలను వదిలేస్తామని చెప్పిన దాఖలాలు లేవనేది వేరే విషయం. రాజ్యం బలీయంగా ఉన్నపుడు, శక్తివంతమైన రాజ్యంతో తలపడే పరిస్థితులు తల్లకిందులైనప్పుడు మావోల శాంతి చర్చల పిలుపులోని 'యుద్ధ' విరామం రాజకీయ నిర?యమే కావచ్చు. కానీ శాంతి చర్చల పేరుతో గతంలో జరిగిన ఘటనలను, ఎదురైన అనుభవాలను పరిగణనలోకి తీసుకుని, వాటి ఫలితాలను ఓ గుణపాఠంగా స్వీకరించడం కూడా విప్లవోద్యమంలో ఓ భాగమనే నిర్వచించక తప్పదు. ఇదే దశలో మావోయిస్టు పార్టీకి చెందిన 'యుద్ధ' నాయకత్వం ఇంకా ఛత్తీస్ గఢ్ లోనే ఉందా? ఉంటే సురక్షిత 'షెల్టర్' జోన్ లోనే ఉందా? అనే ప్రశ్నలు కూడా ఈ సందరరేగా ఉదవేస్తున్నాయి. మొత్తంగా చూసినపుడు, కారణాలు ఏవైనప్పటికీ, తాత్కాలికంగానే కావచ్చు.. తుపాకీ కాల్పుల విరమణకు మావోలు ఓ అడుగు ముందుకేశారు. వారి ప్రతిపాదనలు సహేతుకమా? క్షాదా? అందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అంగీకరిస్తాయా? లేదా? అనేది వేరే ప్రశ్నలు. అయితే ఇదే దశలో ఆయుధాలను వదిలి అడవుల నుంచి బయటకు రావాలని, జనజీవన స్రవంతిలో కలవాలని కూడా ప్రభుత్వాలు షరతు విధించే అవకాశాలనూ పరిశీలకులు తోసిపుచ్చడం లేదు. అయితే అంతిమంగా ఛత్తీస్ గఢ్ లో తమ లక్ష్యాన్ని చేరుకోవడానికి పాలక పార్టీలు సైతం శాంతి చర్చలకు ఓ అడుగు ముందుకే వేయాలని శాంతికాముకులు అభిలషిస్తున్నారు. ఎడతెరిపిలేని యుద్ధంలో ఒక్కోసారి స్థానికులలో వ్యతిరేకతను పెంచే అవకాశాలను కూడా తోసిపుచ్చలేకపోతున్నారు. ఇదే జరిగితే.. బస్తర్ అడవుల నుంచే కాదు మొత్తం దేశంలోనే నక్సల్స్ లేకుండా ఏరిపారేసినప్పటికీ, స్థానిక ప్రజల సహకారం లేకుండా ఎంచుకున్న లక్ష్యాన్ని చేరుకోవడానికి ప్రభుత్వాలకు సైతం పరిస్థితులు అనుకూలించకపోవచ్చనే వాదనలూ వినిపిస్తున్నాయి. ఈ పరిణామాల్లో 'యుద్ధం'లో విరామం ఇరువర్గాలకూ అవసరమే. ఈ యుద్ధ విరమణ అంతిమంగా ప్రజా సంక్షేమానికి, శాంతికి దారి తీస్తే అంతకంటే ఆశించిన 'విప్లవం' ఇక్కడ మరొకటి ఉండకపోవచ్చు.

# హౌసింగ్ పై సమీక్ష సమావేశం



**మహానంది ఏప్రిల్ 02 పల్లె వెలుగు:-** మహానంది మండల కేంద్రం తిమ్మాపురం గ్రామంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల స్పెషల్ ఆఫీసర్ (జిల్లా వ్యవసాయ అధికారి ) అధ్యక్షతన హౌసింగ్ పై సమీక్ష సమావేశం నిర్వహించి పలు సూచన చేశారు. ఈ సమావేశంలో ఎంపీడీవో మహబూబ్ దౌలా,హౌసింగ్ ఇంజనీర్ ,ఇంజనీరింగ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.



# ఉచిత సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం ప్రారంభించిన కాంగ్రెస్ నాయకులు



**వెల్దండ,ఏప్రిల్, 03 పల్లె వెలుగు** రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల ఆహార భద్రత కు పెద్దపీట వేస్తుందని కాంగ్రెస్ నాయకులు అన్నారు. బుధవారం మండల పరిధి లోని చేర్యాకర్ గ్రామం లో రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం కార్య క్రమా న్ని కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్ రామచంద్రయ్య, వెంకట్ రెడ్డి, పురుషోత్తమా చారి, మాజీ వార్డ్ మెంబర్ భీమరాజు ప్రారంభిం చారు. ఈ సందరరేగా వారు మాట్లాడారు..రాష్ట్ర ప్రభుత్వం ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి పేద ప్రజల కోసం అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నారని అన్నారు. ఇందులో భాగంగా పేద ప్రజలకు సన్న బియ్యం అందించాలనే మంచి ఉద్దేశంతో ఈ కార్యక్రమా న్ని అమలు చేస్తున్నార ని అన్నారు

# గిరిజనులతో ఆత్మీయ సమ్మేళనం

## జిల్లా ఎస్పీ డా.శబరిష్.పి ఐపిఎస్




**ములుగు జిల్లా బ్యూరో : పల్లె వెలుగు ) ఏప్రిల్ 2** బుధవారం రోజున తాడ్వాయి మండలం కేంద్రం లోని సమ్మక్క సారక్క కల్యాణ మండపంలో ములుగు జిల్లాలోని అన్ని గుత్తి కోయ గిరిజనులతో జిల్లా పోలీసుల సారథ్యం లో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివ ృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., లతో కలసి ములుగు జిల్లా ఎస్పీ డా. శబరీష్.పి ఐపిఎస్ పాల్గొన్నారు. ఈ సందరరేగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ గిరిజనులు ఎల్లప్పుడూ పరిశుభ్రతను పాటించాలని, చుట్టుపక్కల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తద్వారా అంటు రోగాల బారిన పడకుండా ఆరోగ్యంగా ఉంటారని సూచించారు. చిన్న పిల్లలను బడికి పంపించాలని, సూచించారు. గిరిజనులు సైబర్ నేరాల బారిన పడి మోసపోకుండా జాగ్రత్త వహించాలని సూచించారు. గిరిజనులు గంజాయి వంటి మత్తు మాదకద్రవ్యాల బారిన పడకుండా జాగ్రత్త వహించాలని, భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని జిల్లా ఎస్పీ డా. శబరీష్.పి ఐపిఎస్ గారు సూచించారు. ప్రభుత్వం కల్పించే పథకాలను సద్వినియోగం చేసుకోవాలని, ఉన్నత స్థితికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందరరేగా మంత్రి సీతక్క మాట్లాడుతూ అడవిలోని చెట్ల ను నరకకుండా రక్షించాలని సూచించారు. గుత్తి కోయ గిరిజనులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అంగన్వాడీ సెంటర్లు ఏర్పాటు, కరెంట్ సమస్య, వాటర్ సమస్య, రేషన్ కార్డ్స్ మంజూరు చేయాలని గుత్తి కోయ గిరిజనులు కోరారు.

**ఈ సందరరేగా మంత్రి మాట్లాడుతూ** త్రాగు నీటి సమస్య రాకుండా వాటర్ మీకు ట్యాంకర్ లతో మీ గ్రామాలకు పంపిస్తానని, త్వరలో బోర్లు వేయిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం జిల్లా ఎస్పీ మంత్రి సీతక్క, కలెక్టర్ దివాకర లతో కలిసి గుత్తి కోయ గిరిజన కుటుంబాలకు రేషన్ సన్న బియ్యం పంపిణీ చేశారు



# మహిళలు ఆర్థికంగా ఎదగడానికే వడ్డీ లేని రుణాల మంజూరు.





**పదిమందికి ఉపయోగపడే విధంగా ఎదిగిన స్వయం సహాయక సంఘాలు. మహిళల చేతిలో డబ్బు ఉంటే కుటుంబం గ్రామం బాగుపడుతుంది. వడ్డీ లేని రుణాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలి. రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క.**

ములుగు జిల్లా బ్యూరో : ఏప్రిల్ 2పల్లె వెలుగు) ములుగు జిల్లా మహిళలు ఆర్థికంగా ఎదగడానికి పలు వ్యాపారాలు చేసుకునే విధంగా రాష్ట్ర ప్రభుత్వం వడ్డీ లేని రుణాలను మంజూరు చేస్తున్నదని, నేడు స్వయం సహాయక సంఘాలు 10 మందికి సహాయపడే విధంగా ఎదిగాయని రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. ప్రతి ఇంట్లోని మహిళా చేతిలో పది రూపాయలు ఉంటే ఆ కుటుంబంతో పాటు ఆ గ్రామం బాగుంటుందని అభిప్రాయపడ్డారు. బుధవారం గోవిందరావుపేట మండలం చల్వాయి గ్రామంలో స్వయం సహాయక సంఘాల మహిళలచే నిర్వహించిన సమావేశం అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఇంచార్జీ, డి ఆర్ డి ఓ సంపత్ రావు అధ్యక్షతన జరిగే ముఖ్య అతిథులుగా భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, సెర్ప్ సీ ఈ ఓ దివ్య, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. పాల్గొన్నారు.

ఈ సందరరేగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి సీతక్క మాట్లాడుతూ ఇప్పటివరకు 250 వందల కోట్ల రూపాయల వడ్డీ లేని రుణాలు అందించామని, రాష్ట్రంలో 67 లక్షల మంది డ్వాక్రా గ్రూప్ మహిళలు ఉన్నారని తెలిపారు. గత 30 సంవత్సరాల క్రితం పది రూపాయల పొదుపుతో ఏర్పడిన స్వయం సహాయక బృందాలు నేడు క్రమ శిక్షణతో మెలుగుతూ కోట్లాది రూపాయలను పొదుపు చేసుకొని అవసరాల కోసం వాడుకుంటు, పది మందికి ఉపాధి కల్పన కోసం తీసుకున్న రుణాలకు ప్రభుత్వం వడ్డీ చెల్లిస్తుందని వివరించారు. ఆర్థిక స్వాలంబన కోసమే రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేస్తున్నదని, వడ్డీ లేని రుణాలను అందించడంతో పాటు ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డు మహిళల పేరుపైనే అందించడం జరుగుతుందని తెలిపారు. ఇంట్లో నీ ప్రతి మహిళ చేతిలో పది రూపాయలు ఉంటే ఆ కుటుంబానికి ఎంతగానో దోహద పడతాయని, గ్రామం అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందని అభిప్రాయపడ్డారు. ములుగు జిల్లా పర్యాటక ప్రాంతంగా మారడంతో రామప్ప, లక్నవరం, భోగత జలపాతం, సమ్మక్క సారలమ్మ జాతర, లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం లాంటి ప్రాంతాలలో మహిళలు పలు రకాల వ్యాపారాలు చేసుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం వడ్డీ లేని రుణాలు అందించిందని దీంతో మహిళలు ఆర్థికంగా ఎదుగుతున్నారని హర్షం వ్యక్తం చేశారు.

మహిళలంతా ఒకే జాతి అని, 15 సంవత్సరాలు నిండిన యువతులను సంఘాలలో చేర్పించిన పక్షంలో వారు సైతం ఆర్థికంగా ఎదుగుతారని అభిప్రాయపడ్డారు. రాష్ట్రవ్యాప్తంగా ఏ మహిళ సైతం కన్నీరు పెట్టకుండా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సోదరుడిలా మహిళలకు చేయూత అందిస్తున్నారని, ప్రభుత్వం అందిస్తున్న రుణాలతో మహిళలు అన్ని రంగాలలో ఎదగాలని కోరారు.

**అనంతరం మంత్రి సీతక్క మహిళ సంఘాలకు చెక్కులను అందచేశారు.** ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, అదనపు పి డి, ఎంపిడిఓ, డి పి ఎం, మహిళ సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# సర్దార్ సర్వాయి పాపన్న 315 వ వర్ధంతి సభ

**శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన.... రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క.**



ములుగు జిల్లా బ్యూరో : ఏప్రిల్ 2 (పల్లె వెలుగు ) బుధవారం జిల్లా కేంద్రం లోని సంక్షేమ భవనంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న 315 వ వర్ధంతి కార్యక్రమమునకు రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్ లతో కలసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం మంత్రి సీతక్క శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించినారు. ఈ కార్యక్రమంలో బి సి వెల్ఫేర్ ఆఫీసర్ రవీందర్ రెడ్డి, గౌడ సంఘం సభ్యులు రాజేందర్ గౌడ్, ముజ్జల భిక్షపతి, గౌడ కుల సభ్యులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# అడవిలోని చెట్ల ను నరకాకుండా రక్షించాలి.





**రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క.**

ములుగు జిల్లా బ్యూరో : ఏప్రిల్ 2( పల్లె వెలుగు అడవిలోని చెట్ల ను నరకాకుండా రక్షించాలని రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క సూచించారు. బుదవారం తాడ్వాయి మండలం కేంద్రం లోని సమ్మక్క సారక్క కల్యాణ మండపంలో గుత్తి కోయ గిరిజనులతో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఎస్పీ శబరిష్ లతో కలసి పాల్గొన్నారు. ఈ సందరరేగా మంత్రి సీతక్క గుత్తి కోయ గిరిజనులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసు కున్నారు. అంగన్వాడీ సెంటర్లు ఏర్పాటు, కరెంట్ సమస్య, వాటర్ సమస్య, రేషన్ కార్డ్స్ మంజూరు చేయాలని గుత్తి కోయ గిరిజనులు కోరారు

**ఈ సందరరేగా మంత్రి మాట్లాడుతూ** త్రాగు నీటి సమస్య రాకుండా వాటర్ మీకు ట్యాంకర్ లతో మీ గ్రామాలకు పంపిస్తానని, త్వరలో బోర్లు వేయిస్తానని, అడవులను నరకకుండా కాపాడాలని సూచించారు. అనంతరం మంత్రి సీతక్క గుత్తి కోయ గిరిజన కుటుంబాలకు రేషన్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏ ఎస్ పి శివం ఉపాధ్యాయ,ఎఫ్ డి ఓ, డి ఎస్ పి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ బానోత్ రవిచందర్, మండల ప్రత్యేక అధికారి రాంపతి, మండలాధికారులు, ప్రజా ప్రతినిధులు, జిల్లాలోని 84 గుత్తికొయ గ్రామాల ముఖ్యమైన పెద్దలు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# చల్వాయి గ్రామంలో సన్నబియ్యం పంపిణీ కార్యక్రమం.,.

**రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క.**



ములుగు జిల్లా బ్యూరో ఏప్రిల్ 2 ( పల్లె వెలుగు ) బుదవారం గోవిందరావుపేట మండలంలోని చల్వాయి గ్రామంలో రాష్ట్రంలోని ప్రతి నిరుపేద కుటుంబం కడుపు నిండా సన్న బియ్యంతో భోజనం చేయడం లక్ష్యంగా చేపట్టిన సన్న బియ్యం పథకాన్ని రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్ లతో కలసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డి సి ఎస్ ఓ షా ఫైజల్ హుస్సేని, డి ఎం డి సి ఎస్ ఓ రాంపతి, ప్రజా ప్రతినిధులు, తహసిల్దార్ సృజన్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను డిఎం అండ్ హెచ్ ఓ తనిఖీ





**వ్యాక్సిన కోల్డ్ చైన్ పాయింట్ తనిఖీ దుంపల్లి గూడెం ఉప కేంద్రంలో జరుగుతున్న వ్యాధి నిరోధక టీకా లా కార్యక్రమాన్ని పరిశీలన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాలరావు**

ములుగు జిల్లా బ్యూరో : ఏప్రిల్ 2 పల్లె వెలుగు ) గోవిందరావుపేట్ మండలంలోని గోవిందరావుపేట్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి వ్యాక్సిన కోల్డ్ చైన్ పాయింట్ తనిఖీ చేశారు. వ్యాక్సిన్ నిల్వలను, టెంపరేచర్ రిజిస్టర్ ను ,ఐస్ ఫ్యాక్స్ మరియు వ్యాక్సిన్ యొక్క వి.వి.ఎం ను పరిశీలించి, డ్యూలిస్ట్ ప్రకారము వ్యాక్సిన్ ను ఉప కేంద్రాలకు పంపిణీ చేయాలని ఫార్మసిస్ట్ కు తెలిపారు .తరువాత దుంపల్లి గూడెం ఉప కేంద్రంలో జరుగుతున్న వ్యాధి నిరోధక టీకా లా కార్యక్రమాన్ని పరిశీలించి, సమయానుగుణంగా పిల్లలకు టీకాలు ఇప్పించాలని, డ్యూ లిస్టు ప్రకారము వ్యాక్సిన్ ఇచ్చే పిల్లల తల్లిదండ్రులకు టీకా ప్రాముఖ్యతను , టీకాలు ఇచ్చే కేంద్రం వివరాలను ఒకరోజు ముందస్తుగానే ఆశాలు పిల్లల తల్లిదండ్రులకు తెలుపాలని ఆశా కార్యకర్తలకు తెలిపారు. అటు తరువాత ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్. చంద్రకాంత్ మరియు సిబ్బందితో సమీక్ష సమావేశాన్ని నిర్వహించి, సిబ్బంది సమయపాలన పాటించాలని వైద్యానికి వచ్చే రోగులను ఆప్యాయతతో పలకరించి ,మెరుగైన వైద్య సేవలు అందించాలని, ఎండ తీవ్రతకు ముందస్తుగా మందులను, ఓ. ఆర్. ఎస్ పాకెట్లను సమకూర్చుకోవాలని తెలిపారు. మండల కేంద్రంలో జరుగుతున్న ఉపాధి హామీ ప్రాంతాల వివరాలను తెలుసుకొని, సిబ్బంది ఆ ప్రాంతాలకు వెళ్లి ,ఓఆర్ఎస్ పాకెట్లను పంపిణీ చేసి, ఎండ తీవ్రతకు లోను గాకుండా నీడ ప్రాంతాలను ఏర్పాటు చేయాలని ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్కు సిబ్బంది తెలిపాలని డి ఎం ఎం హెచ్ ఓ డాక్టర్ గోపాలరావు తెలిపారు ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ చంద్రకాంత్ ఆరోగ్య కార్యకర్త లు మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో జాతీయ అసంక్రమిత వ్యాధుల నియంత్రణ కార్యక్రమం మీద కార్యాలయంలో, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు హెల్త్ ప్రొవైడర్స్ మరియు పర్యవేక్షకులకు జూమ్ మీటింగ్ నిర్వహించడం జరిగింది. ఈ మీటింగ్ లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాలరావు జిల్లా ఉపా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ విపిన్ కుమార్ జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ పవన్ కుమార్ డాక్టర్ రణధీర్ డెమో సంపత్ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పూర? సంపత్ రావు,ఎన్సిడి కోఆర్డినేటర్ వెంకటరెడ్డి డిడిఎం ప్రవీణ్ పాల్గొన్నారు. ఈ జూమ్ మీటింగ్లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాలరావు మాట్లాడుతూ, జిల్లాలో ఉపాధి హామీ పథకం కింద పనిచేస్తున్న ప్రాంతాలను ,ఇసుక క్వారీలను, మిర్చి తోటల వివరాలను మొదలు సేకరించి, ఆ ప్రాంతాలలో పనిచేస్తున్న కార్మికులకు, ఆశా కార్యకర్త ద్వారా ఓఆర్ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేయాలని, ఎండ తీవ్రతకు తీసుకోవలసిన జాగ్రత్తల పట్ల అవగాహన కల్పించాలని, అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఎండ తీవ్రతకు చికిత్స ఇచ్చే మందులను, ఓఆర్ఎస్ ప్యాకెట్లను ఐ వి ఫ్లూయిడ్స్ మొదలగు వాటిని నిల్వ ఉంచుకోవాలని, ఉపాధి హామీ ప్రాంతాలను ఓఆర్ఎస్ ప్యాకెట్ల పంపిణీ రిపోర్టు రూపంలో ప్రతిరోజు డిఎంహెచ్వో కార్యాలయానికి పంపాలని, జూమ్ మీటింగ్ ద్వారా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాలరావు తెలిపారు.

## హైకోర్టును ఆశ్రయించిన యూట్యూబర్ హర్షసాయి

యూట్యూబర్ హర్షసాయి తెలంగాణ హైకోర్టును ఆశ్రయించాడు. బెట్టింగ్ యాప్ వ్యవహారంలో పంజాగుట్ట, మియాపూర్ పోలీస్ స్టేషన్లలో తనపై నమోదైన కేసులను కొట్టివేయాలని కోరుతూ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశాడు. తనపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని, ఆధారాలు లేకుండానే కేసులు నమోదు చేస్తున్నారని పిటిషన్లో పేర్కొన్నాడు. ఈ పిటిషన్పై విచారణ జరిపి న్యాయం చేయాలని తెలంగాణ హైకోర్టును అభ్యర్థించాడు.

హర్షసాయి దాఖలు చేసిన పిటిషన్ రేపు తెలంగాణ హైకోర్టులో విచారణకు వచ్చే అవకాశం ఉంది. అతడిపై పంజాగుట్ట, మియాపూర్ పోలీస్ స్టేషన్లలో వేర్వేరుగా బెట్టింగ్ యాప్ కేసులు నమోదయ్యాయి. హర్షసాయి సహా పలువురు యూట్యూబర్లపై ఈ కేసులు నమోదైన విషయం తెలిసిందే.

# మండల కేంద్రంలో సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన....

**రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క.**





ములుగు జిల్లా బ్యూరో ఏప్రిల్ 2 పల్లె వెలుగు) బుదవారం వెంకటాపురం మండలం కేంద్రం లో రాష్ట్రంలోని ప్రతి నిరుపేద కుటుంబం కడుపు నిండా సన్న బియ్యంతో భోజనం చేయడం లక్ష్యంగా చేపట్టిన సన్న బియ్యం పథకాన్ని రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్ లతో కలసి ప్రారం భించారు. అనంతరం కల్యాణలక్ష్మి, షాది ముభారాక్ లబ్ధిదారులకు 36 మందికి చెక్కులను మంత్రి అందచేశారు. ఈ కార్యక్రమంలో డి సి ఎస్ ఓ షా ఫైజల్ హుస్సేని, డి ఎం డి సి ఎస్ ఓ రాంపతి, ప్రజా ప్రతినిధులు, తహసిల్దార్ గిరిబాబు, లబ్ధిదారులు, పాల్గొన్నారు.

# సంక్షేమ ప్రభుత్వం.. సన్న బియ్యం పథకం

**-ఉదయం నుంచి లబ్ధిదారులు బారులు**
**ఇది నిరుపేదల ఆత్మగౌరవ పథకం**
**ప్రారంభించిన మంత్రి సీతక్క**

ములుగు జిల్లా బ్యూరో : ఏప్రిల్ 2 పల్లె వెలుగు ) తాడ్వాయి మండల ప్రతి పేద కుటుంబం సన్నబియ్యం తినాలనే సంకల్పంతో తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం ప్రవేశపెట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని బుధవారం మండల కేంద్రంలో మంత్రి సీతక్క ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, ఎస్పీ శబరిస్ మిగతా అధికారులతో కలిసి ప్రారంభించారు. ఈ సందరరేగా మంత్రి సీతక్క మాట్లాడుతూ.. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో దొడ్డు బియ్యం తినలేక, సన్న బియ్యం కొనలేక, పేద ప్రజలు పలు రకాల ఇబ్బందులు పడ్డారని దీంతో దొడ్డు బియ్యం పక్కదారి పట్టాయని ఆరోపించారు. నాణ్యమైన సన్నబియ్యాన్ని తెల్ల రేషన్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరికి 6 కిలోల చొప్పున అందిస్తున్నామని, రానున్న రోజుల్లో అర్హులందరికీ రేషన్కారులు అందజేసి సన్నబియ్యాన్ని అందించడమే ప్రభుత్వ ధ్యేయమని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారాధ్యంలో ప్రజానికం ఆనందంగా ఉన్నారని హర్షం వ్యక్తం చేశారు. నిరుద్యోగ ఉపాధి కోసం రాజీవ్ యువ వికాస పథకానికి అరులైన వారు ఈనెల 14వ తేదీ వరకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకొని ప్రభుత్వ అందించే సుమారు నాలుగు లక్షల సబ్సిడీ రుణాలను ఆయా యూనిట్ల పేరుట సద్విని చేసుకోవాలని



తెలిపారు. అనంతరం కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ రూ. 26,03,016 విలువచేసే 26 చెక్కులను పంపిణీ చేశారు. కళ్యాణ లక్ష్మి చెక్కులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రజా సంక్షేమమే ప్రజా పాలన, ప్రజా ప్రభుత్వ ధ్యేయమని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, స్థానిక ఎమ్మార్వో సురేష్ బాబు, మండల అభివృద్ధి అధికారి సుమనవాని, జిల్లా గ్రంధాలయ చైర్మన్ బానోతు రవిచందర్, ప్రత్యేక అధికారి రాంపతి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బొల్లు దేవేందర్, తాడ్వాయి మాజీ సర్పంచ్ ఇరుప సునీల్ దొర, బెజ్జూరి శీను, ముజాఫర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# అటవీ సంపదను కాపాడడం.. మన అందరి బాధ్యత





**రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క**
**మండల కేంద్రంలోని సమ్మక-సారక్క కళ్యాణమండపంలో గుత్తి కోయ గిరిజనుల ఆత్మీయ సమ్మేళనంలో వెల్లడి**
**గుత్తి కోయిలకు బియ్యం నిత్యవసర సరుకులు పంపిణీ**
**పలు సమస్యలు మంత్రి దృష్టికి తీసుకెళ్లిన గుత్తి కోయలు**
**గుత్తి కోయ సమస్యలు వెంటనే పరిష్కరిస్తామని మంత్రి హామీ**

ములుగు జిల్లా బ్యూరో ఏప్రిల్ 2 పల్లె వెలుగు ) తాడ్వాయి మేడారం అటవీ సంపదలను కాపాడడం, మన అందరి బాధ్యత అని రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి, నీటి సరఫరా, స్త్రీ- శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని సమ్మక్క సారలమ్మ కళ్యాణ మండపం లో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, ఎస్పీ శబరిస్ లతో కలిసి ఆదివాసి గుత్తి కోయ గిరిజనులతో ఆత్మీయ సమ్మేళనం- ములుగు పోలీస్ ఆధ్వర్యంలో రేషన్ పంపిణీ, నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. ఈ సందరరేగా మంత్రి సీతక్క మాట్లాడారు. వారి సమస్యలను అడిగి తెలుసు కున్నారు. దాదాపు సుమారు ములుగు జిల్లాలోని ఉన్న అన్ని గుత్తి కోయ గూడేంల ప్రజలు అంగన్వాడీ సెంటర్లు ఏర్పాటు, కరెంట్ సమస్య, వాటర్ సమస్య, రేషన్ కార్డ్స్, ఆధార్ కార్డు, కులం సర్టిఫికెట్ మంజూరు చేయాలని గుత్తి కోయ గిరిజనులు మంత్రికి విన్నవించారు. తాడ్వాయి మండలం లింగాల గ్రామపంచాయతీ పరిధిలో గల కొడిశల గ్రామంలో నివసిస్తున్న గుత్తి కోయగూడెం పెద్దమనిషి జోగారావు మాట్లాడుతూ గుడిసెల గ్రామానికి చెందిన ఆదివాసి గిరిజనులు మమ్ములను, మా ఊర్లో ఉండరాదని, ఊరు విడిచి వెళ్లిపోవాలని ఇబ్బంది పెడుతున్నారని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందరరేగా మంత్రి మాట్లాడుతూ త్రాగు నీటి సమస్య రాకుండా వాటర్ మీకు ట్యాంకర్ లతో మీ గ్రామాలకు పంపిస్తానని, త్వరలో బోర్లు వేయిస్తానని, అడవులను నరకకుండా కాపాడాలని సూచించారు. ఏ విధంగా పోలీస్ అధికారులకు చెపుతానని వారు కొడిశల గ్రామ ప్రజలతో మాట్లాడి మీ సమస్య పరిష్కరిస్తానన్నారు. మీరు కూడా అందరితో కలిసిమెలిసి జీవించాలని సూచించారు. అనంతరం మంత్రి సీతక్క గుత్తి కోయ గిరిజన కుటుంబాలకు రేషన్, నిత్యవసర సరులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏ ఎస్ పి శివం ఉపాధ్యాయ,ఎఫ్ డి ఓ, డి ఎస్ పి ఎన్ రవీందర్, పసర సీఐ వంగ శంకర్, పస్రా సిఐ గద్ద రవీందర్, జిల్లాలోని మిగతా సీఐలు, ఎస్సై లు, జిల్లా గ్రంధాలయ చైర్మన్ బానోత్ రవిచందర్, మండల ప్రత్యేక అధికారి రాంపతి, తాసిల్దార్ సురేష్ బాబు, ఎంపీడీవో సుమన వాణి, మండలాధికారులు, ప్రజా ప్రతినిధులు, జిల్లాలోని 84 గుత్తికొయ గ్రామాల ముఖ్యమైన పెద్దలు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.





# మైం హెూం గ్రూప్ పైకి బుల్డోజర్లను పంపే దమ్ము రేవంత్ రెడ్డికి ఉందా?

**భూములను మై హెూం గ్రూప్‌కు అప్పుడే అప్పగించారనడం మిలీనియం జోక్ అన్న కవిత**
**కాంగ్రెస్ నేతలు చేస్తోన్న ఆరోపణలు నిజమైతే బుల్డోజర్లు పంపించాలని సవాల్**
**బీసీ సంఘాల ధర్నాకు రేవంత్ రెడ్డి హాజరై అఖిల పక్ష సమావేశాన్ని పక్కదారి పట్టించారన్న కవిత**



మై హెూమ్ గ్రూప్‌పైకి బుల్డోజర్లు పంపే దమ్ము ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఉందా అని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సవాల్ విసిరారు. మైం హెూమ్ గ్రూప్‌నకు బీఆర్ఎస్ హయాంలో హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయంలో (హెచ్‌సీయూ) భూములు అప్పగించారనే ఆరోపణలను ఆమె మిలీనియం జోక్‌గా అభివరి?ంచారు. కాంగ్రెస్ నేతలు చేస్తోన్న ఆరోపణలు నిజమే అయితే బుల్డోజర్లు పంపించాలని డిమాండ్ చేశారు. మై హెూమ్ గ్రూప్ ఛైర్మన్ బీజేపీతో ఉన్నారని, ఆయన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పక్కన కూర్చుంటారని ఆమె అన్నారు. అలాంటి పెద్ద వ్యక్తి మీదకు హైడ్రా బుల్డోజర్లను పంపించాలని డిమాండ్ చేశారు. పేదల ఇళ్లు, మూగజీవాల పైకి వెళుతున్న బుల్డోజర్లు పెద్దల మీదకు ఎందుకు వెళ్లడం లేదో చెప్పాలని ప్రశ్నించారు. 400 ఎకరాల హెచ్‌సీయూ భూమి ప్రైవేటు వ్యక్తుల చేతుల్లోకి వెళ్లకుండా కాపాడింది గత బీఆర్ఎస్ ప్రభుత్వమే అని ఆమె స్పష్టం చేశారు. ఆ భూముల విషయంలో కేసీఆర్ దిశా నిర్దేశం చేశారని, న్యాయవాదులు కోర్టులో బలంగా వాదనలు వినిపించారని తెలిపారు. అసెంబ్లీ ఆమోదించిన బీసీ బిల్లును కోల్డ్ స్టోరేజీకి పంపించేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం స్క్రీన్ ప్లే రచించిందని కవిత ఆరోపించారు. బీసీ రిజర్వేషన్ల పెంపు కోసం ఢిల్లీకి అఖిల పక్షాన్ని తీసుకువెళతానని అసెంబ్లీ సాక్షిగా చెప్పిన రేవంత్ రెడ్డి, ఈరోజు ఢిల్లీలో బీసీ సంఘాలు నిర్వహించిన ఆందోళనకు హాజరై అఖిల పక్ష సమావేశాన్ని పక్కదారి పట్టించారని విమర్శించారు. అఖిల పక్ష నాయకులు రిజర్వేషన్ల పెంపుపై నిలదీస్తే కేంద్రం ఏదో ఒకటి చేయాలని, కానీ కేంద్రం ఇరుకున పడకుండా ఉండేందుకు రేవంత్ రెడ్డి పక్కదారి పట్టించారని ఆమె దుయ్యబట్టారు. బీసీ సంఘాల ఆందోళనకు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, కాంగ్రెస్ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ ఎందుకు హాజరు కాలేదని ఆమె ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వ దారుణాలపై రాహుల్ గాంధీ పెదవి విప్పడం లేదని మండిపడ్డారు. ఎప్పటికైనా తెలంగాణకు కేసీఆర్ నాయకత్వమే శ్రీరామ రక్ష అని కవిత పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని నడపలేని స్థితిలో ఉన్నారని విమర్శించారు. 400 ఎకరాల భూములను విక్రయించి సర్కారును నడపాలని చూస్తున్నారని ఆరోపించారు. గచ్చిబౌలి ప్రాంతం ఇప్పటికే కాంక్రీట్ జంగిల్‌లా తయారయిందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.

# అమరావతికి నిధులొచ్చాయ్

**రూ.3,535 కోట్లు విడుదల చేసిన ప్రపంచ బ్యాంకు**
**రాష్ట్ర ఖాతాలో జమ అయిన తొలి విడత రుణం**
**త్వరలో ఏడీబీ నుంచీ నిధుల విడుదలకు అవకాశం**
**2018 నుంచి అమరావతిని వెంటాడుతున్న జగన్**
**రాజధానికి అప్పు వద్దంటూ ప్రపంచబ్యాంకుకు లేఖలు**
**అన్నీ పరిశీలించాకే నిధులు విడుదల చేసిన బ్యాంకు**
**రాజధానికి పెద్దసంఖ్యలో తరలివస్తున్న కార్మికులు**
**పని ప్రదేశాల్లో సిబ్బంది కోసం భారీగా షెడ్ల నిర్మాణం**



అమరావతి/ గుంటూరు/ తుళ్లూరు, ఏప్రిల్ 2 రాజధాని అమరావతి నిర్మాణంలో కీలక అడుగు పడింది. ప్రపంచ బ్యాంకు నుంచి తొలి విడత రుణం కింద రూ.3,535 కోట్లు విడుదలయ్యాయి. ఈ నిధులు గురువారం రాష్ట్ర ప్రభుత్వ ఖాతాలో జమయ్యాయి. తాజాగా ప్రపంచ బ్యాంకు నిధులు విడుదల చేయడంతో త్వరలో ఆసియన్ డెవల్‌పమెంట్ బ్యాంకు(ఏడీబీ) నుంచి కూడా మొదటి విడత రుణం విడుదలయ్యే అవకాశాలు ఉన్నాయి. రాజధాని కోసం ప్రపంచ బ్యాంకు రూ.6,700 కోట్లు, ఏడీబీ రూ.6,700 కోట్లు కలిపి మొత్తం రూ.13,600 కోట్లు అప్పుగా ఇస్తున్నాయి. మరో రూ.1,400 కోట్లను కేంద్రం ఏపీకి ప్రత్యేక సాయంగా అందిస్తోంది. ఈ నిధులను రాష్ట్ర రుణ పరిమితిలో (ఎఫ్ఆర్‌బీఎం) లెక్కించకూడదని కేంద్రం నిర?యించింది. హడ్కో నుంచి రూ.11,000 కోట్ల రుణ సమీకరణకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసింది. దానికి సంబంధించి అనుమతి లేఖ కూడా రాష్ట్రానికి వచ్చింది. అలాగే, జర్మనీకి చెందిన ఆర్థిక సంస్థ నుంచి మరో రూ.5,000 కోట్ల రుణాలు తీసుకునేందుకు ప్రయత్నాలు సాగుతున్నాయి.

**రాజధానిపై వైసీపీ కుట్రలతో జాప్యం** అమరావతి నిర్మాణం కోసం ప్రపంచ బ్యాంకు, ఏడీబీ చెరో రూ.6,700 కోట్ల చొప్పున రుణాన్ని గతేడాది డిసెంబరులో ఆమోదించాయి. దీనిలో భాగంగా ఈ ఏడాది జనవరిలోనే ప్రపంచ బ్యాంకు నుంచి మొదటి విడత అప్పు విడుదల కావాల్సి ఉంది. అయితే ఈ ప్రాంతం రాజధానిగా పనికిరాదని, అప్పు ఇవ్వొద్దంటూ కొందరు ఆ బ్యాంకుకు లేఖలు రాశారు. ఈ అభ్యంతరాలను పరిశీలించి నిర?యం తీసుకునేసరికి 2నెలలు ఆలస్యమైంది. 2018లో కూడా వైసీపీ ఇలాంటి కుట్రలే చేసి అమరావతికి అప్పు రాకుండా అడ్డుపుల్లలు వేసింది. కానీ, ఈసారి వారి ప్రయత్నాలన్నీ విఫలమయ్యాయి. వాస్తవానికి 2018లోనే రాజధాని నిర్మాణానికి రుణం మంజూరు చేయడానికి ప్రపంచ బ్యాంకు అంగీకరించింది. కానీ ఆ నిధులు రాకుండా నాటి ప్రతిపక్ష నేత జగన్, విజయసాయిరెడ్డి కుట్రలు పన్నారు. అప్పటి ప్రభుత్వంపై పలు ఆరోపణలు చేస్తూ ప్రపంచ బ్యాంకుకు లేఖలు రాశారు. అమరావతి వరదలకు మునిగిపోతుందని పదేపదే ఈ-మెయిళ్లు పంపారు. రాజధాని గ్రామాలతో సంబంధంలేని రైతులతోనూ ఫిర్యాదులు చేయించారు. ఇన్‌సైడర్ ట్రేడింగ్ జరిగిందంటూ జగన్ రోతపత్రికలో విషపు కథనాలు వండివార్చారు. ఈ పరిణామాలతో ప్రపంచ బ్యాంకు వెనక్కి తగ్గింది. అనంతరం సీఎం అయిన జగన్... అమరావతి నిర్మాణానికి తమకు రుణం అక్కర్లేదని ప్రపంచ బ్యాంకుకు లేఖ రాశారు. 2014-19లో చేసుకున్న కాంట్రాక్టు అగ్రిమెంట్లను క్లోజ్ చేయకపోవడంతో కాంట్రాక్టర్లు తీవ్రంగా నష్టపోయారు. ఎన్టీఆర్ విగ్రహం, ఐకానిక్ బ్రిడ్జి, కరకట్ట రోడ్డు వంటి 19 పనులు పెండింగ్‌లో ఉన్నాయి. వాటి విలువ రూ.16,871 కోట్లు. చంద్రబాబు సీఎం అయ్యాక వీటికి అంచనాలు తయారుచేశారు. 31 సంస్థలకు భూ కేటాయింపులకు ఆమోదం తెలిపారు. పనులకు టెండర్లు కూడా ఖరారు చేశారు.

**ఆపనుల సందడి** రాజధానిలో పనుల సందడి ప్రారంభమైంది. ఏప్రిల్ మూడో వారంలో ప్రధాని చేతుల మీదగా అమరావతి పునర్నిర్మాణ పనులు ప్రారంభం కానున్న నేపథ్యంలో మౌలిక సదుపాయాల పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. పెద్దసంఖ్యలో కార్మికులు వస్తున్నారు. రైతుల ప్లాట్లను అభివృద్ధి చేసే పనులు కూడా సమాంతరంగా సాగనుండడంతో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సంస్థలకు చేతినిండా పని ఉంటోంది. నిర్మాణాలకు ముందస్తు ఏర్పాట్లు, మౌలిక సదుపాయాల కల్పనలో ఆయా సంస్థలు బిజీగా ఉన్నాయి. గతంలో ఆగిపోయిన ప్రభుత్వ భవనాల వద్ద కార్మికుల కోసం భారీస్థాయిలో రేకుల షెడ్లు నిర్మిస్తున్నారు. క్లాస్-4, న్యాయమూర్తులు, మంత్రుల భవనాల నిర్మాణ కాంట్రాక్టు పొందిన బీఎసఆర్ ఇన్‌ఫ్రా సంస్థ.. దాదాపు 200 మంది కార్మికుల కోసం షెడ్డును సిద్ధం చేసింది. హ్యాపీనెస్ట్ కాంట్రాక్టు పొందిన ఎన్‌సీసీ సంస్థ షెడ్లను నిర్మించింది. జడ్జిల భవన సముదాయం వద్ద కూడా పనులు జరుగుతున్నాయి. ప్రధాన కార్యదర్శులు, కార్యదర్శుల భవనాల నిర్మాణ కాంట్రాక్టు పొందిన కేఎంవీ సంస్థ ఆ నిర్మాణాలకు సమీపంలో షెడ్లు నిర్మిస్తోంది. రాజధానిలో ఈ-6 నిర్మాణ కాంట్రాక్టు తాజాగా పొందిన ఆర్‌వీఆర్ కంపెనీ తుళ్లూరు శివారులో గతంలో వేసిన షెడ్లను సకల సౌకర్యాలతో కార్మికుల కోసం సిద్ధం చేస్తోంది. సీఎం చంద్రబాబు వెలగపూడిలో ఇటీవల కొన్న స్థలానికి సంబంధించి బీఎసఆర్ సంస్థ పనులు ప్రారంభించింది. రాయపూడి కృషా?నది నుంచి ఎత్తిపోతల పథకం ద్వారా ఫిల్టర్ ట్యాంకు పైపులైను పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. వీటితో పాటు కంప చెట్ల తొలగింపు, మెరక, చదును చేయడం వంటి పనుల్లో పెద్దసంఖ్యలో కార్మికులు పనిచేస్తున్నారు.

**ఈ నెలలోనే ప్రధాని మోదీ రాక!**

**పర్యటన ఏర్పాట్లపై సీఎస్ సమీక్ష** రాజధాని పనులను పునఃప్రారంభించడంతో పాటు పలు అభివృద్ధి పనులకు శంఖుస్థాపన, ప్రారంభోత్సవాలు చేయడానికి ప్రధాని మోదీ ఈ నెలలో అమరావతికి రానున్నారు. మోదీ పర్యటనకు సంబంధించి ఏర్పాట్లపై సీఎస్ విజయానంద్ బుధవారం అమరావతి సచివాలయంలో అధికారులతో ప్రాథమిక సమీక్ష నిర్వహించారు. ప్రధాని పర్యటన ఖరారు కాగానే పూర్తిస్థాయిలో ఏర్పాట్లపై సమీక్షిస్తామని, ఈలోపు శాఖల పరంగా చేయాల్సిన ఏర్పాట్లపై ఇప్పటినుంచే దృష్టి పెట్టాలని ఆదేశించారు.

**అమరావతిలో సింగపూర్ బృందం**

రాజధాని అమరావతిలో సింగపూర్ కన్సార్షియం బృందం బుధవారం పర్యటించింది. స్టార్టప్ ఏరియా నిర్మాణంలో సింగపూర్ ప్రభుత్వ భాగస్వామ్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం మరోమారు కోరిన నేపథ్యంలో ఈ బృందం రాజధానిలో పర్యటించింది. కోర్ క్యాపిటల్ పరిధిలోని పలు ప్రభుత్వ భవన సముదాయాలు, ఆలిండియా సర్వీస్ ఉద్యోగుల భవన సముదాయంతో పాటు మంత్రులు, ప్రజాప్రతినిధుల భవనాలను పరిశీలించింది. గతంలో రాజధాని అమరావతిలో సింగపూర్ స్టార్టప్ ఏరియాను అభివృద్ధి చేయడానికి ఉద్దండరాయునిపాలెం- తాళ్లాయపాలెం పరిధిలో 1,900 ఎకరాల భూమి సింగపూర్ కన్సార్షియం తీసుకుంది. ఐదేళ్ల తర్వాత పరిస్థితులపై తాజాగా బృందం ఆరా తీసింది. వరద నియంత్రణకు తీసుకున్న చర్యలు, కరకట్ట రోడ్డు పరిస్థితులను పరిశీలించింది. అనంతరం సీఎస్ విజయానంద్, సీఆర్డీఏ ఉన్నతాధికారులతో ప్రతినిధి బృందం సచివాలయంలో భేటీ అయింది. రాజధాని నిర్మాణానికి సంబంధించి గతంలో మాదిరిగానే ఏపీ ప్రభుత్వానికి పూర్తి సహాయ, సహకారాలు అందించాలని సీఎస్ వారికి విజ్ఞప్తి చేశారు. మున్సిపల్‌శాఖ కార్యదర్శి సురేష్ కుమార్ మాట్లాడుతూ... రాజధానిని శరవేగంగా పూర్తి చేసేందుకు ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందన్నారు. అంతకుముందు సీఆర్‌డీఏ కమిషనర్ కన్నబాబు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇస్తూ 217 చదరపు కిలోమీటర్ల విస్తీర?ంలో ప్రజా రాజధానిని నిర్మించేందుకు ప్రభుత్వం శరవేగంగా అడుగులు వేస్తోందని చెప్పారు. సుమారు రూ.లక్ష కోట్ల పనులు పునఃప్రారంభం, శంఖుస్థాపనలు, ప్రారంభోత్సవాలకు ప్రధాని మోదీ ఈ నెలలోనే శ్రీకారం చుట్టనున్నారని వివరించారు.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; Mahesh Babu RNI No: APTEL/2012/46499
Phone No 9849499960,9059696959 Email id: Pallevelugu@gmail.com